అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 13-4-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 41 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50



కమ్యూనిస్టు సైద్ధాంతిక యోధుడు మాకినేని

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య
- హైదరాబాద్‌లో ఎంబీ వర్ధంతి కార్యక్రమం

వివరాలు 5లో..

ఏకపక్షంగా నివేదిక!

- అభ్యంతరాలు నమోదు చేయలేదు
- ఓ వ్యక్తికి అనుకూలంగా సాక్ష్యాలు
- రెజ్లింగ్ సమాఖ్య విచారణ కమిటీ సభ్యుడు



వివరాలు 10లో



దేశం మనది..దేశం కోసం పోరాడుదాం

గంగాజమునా తెహజీబ్ సంస్కృతి విశిష్టమైనది : ఇఫ్తార్ విందులో సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గంగా జమునా తెహజీబ్ సంస్కృతి ఎంతో విశిష్టమైనదని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. ఈ దేశం మనందరిదనీ, దేశం కోసం చివరి రక్తపు బొట్టు వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఆవేశంతో కాదు.. ఆలోచనతో దేశాన్ని కాపాడుకుందామన్నారు. ఈ పోరాటంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చివరకు న్యాయమే గెలుస్తుందని నొక్కి చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లిం చిన్నారులకు కేసీఆర్ రంజాన్ కానుకలు అందించారు. వారితో ఇంగ్లీష్‌లో ముచ్చటించారు. ఉన్నతస్థితికి ఎదగాలని దీవించారు. వేదికపై తనతో పాటు ఉన్న పలువురికి ఇఫ్తార్ విందును అందించి రోజాను విరమింపజేశారు. అంతకుముందు సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిదేండ్ల కింద అన్ని రంగాల్లో వెనుకబడ్డ తెలంగాణ నేడు అన్నింటిలోనూ ముందు వరుసలో ఉందని చెప్పారు. రాష్ట్రంలో తాగు, సాగు నీటి, కరెంటు సమస్యల్ని పరిష్కరించుకున్నామన్నారు. తలసరి ఆదాయంలో మన రాష్ట్రమే దేశంలో నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రమేర్పడిన కొత్తలో తలసరి విద్యుత్ వినియోగం 1000-1050 యూనిట్లు ఉంటే నేడది రెండింతలు పెరిగి 2100 యూనిట్లకు పెరిగిందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో మైనార్టీలకు పదేండ్లలో కాంగ్రెస్ ఖర్చు చేసింది కేవలం రూ. 1200 కోట్లు మాత్రమేననీ, ...5లో



మనసుగతి ఇంతే

దేశంలో తీవ్రమైన మానసిక ఆరోగ్య సంక్షోభం

- కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం..-తెలంగాణలోనూ ఖర్చు ఎక్కువే
- ఫలితంగా పెరుగుతున్న పేదరికం: ఐసీఎంఆర్ నివేదికలో వెల్లడి

దేశ ప్రజానీకంలో మానసిక అశాంతి పెరిగిపోతోంది. కుటుంబాల ఆరోగ్య బడ్జెట్‌పై ఇది ప్రతికూల ప్రభావం చూపుతోంది. దేశంలోని 20 శాతం కుటుంబాలలో ఒక్కరైనా మానసిన రుగ్మతతో బాధపడుతున్నారు. పేదరికం వారిని కుంగదీస్తోంది. భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) జరిపిన తాజా అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.



న్యూఢిల్లీ : 2018 జూలై-డిసెంబర్ మధ్యకాలంలో నిర్వహించిన జాతీయ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్)లో 1.18 లక్షల కుటుంబాలకు చెందిన 5.76 లక్షల మందిని ఇంటర్వ్యూ చేశారు. ఈ సర్వే సందర్భంగా 6,679 మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. దేశంలో ఈ తరహా సర్వే నిర్వహించడం ఇదే మొదటిసారి. ఆరోగ్య పరిరక్షణ కోసం కుటుంబాలు చేస్తున్న వ్యయంలో 18.1 శాతం మానసిక అశాంతి పైనే అవుతోంది. అసాధారణ ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తన, సంబంధాలు, మానసిన అనారోగ్యాలు, ఒత్తిడి, మతిభ్రమణం, మేధోసంబంధమైన బలహీనతలు వంటి వాటిని మానసిక ఆరోగ్య అంశాలుగా వర్గీకరించారు. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే.. డామన్ డయ్యూ (23.4 శాతం), హిమాచల్‌ప్రదేశ్ (23.9 శాతం), సిక్కిం (31.9 శాతం) వంటి చిన్న ప్రాంతాలలోనే మానసిక రుగ్మతలపై పెడుతున్న ఖర్చు ఎక్కువగా ఉంటోంది. పెద్ద రాష్ట్రాలకు సంబంధించి మహారాష్ట్ర (21.3 శాతం), తెలంగాణ (22.2 శాతం)లలో ఖర్చు ఎక్కువగా ఉంటోంది. ఈ అధ్యయనం ...5లో

ఆత్మీయ సమ్మేళనంలో అపశృతి

చీమలపాడు బీఆర్ఎస్ సభా స్థలి సమీపంలో మంటలు

- బాణసంచా గుడిసెపై పడటంతో పేలిన గ్యాస్ సిలిండర్
- నలుగురు మృతి.. ఏడుగురికి తీవ్ర గాయాలు
- మంత్రి అజయ్, ఎంపీ నామాకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫోన్



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ కారేపల్లి

'రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు' వారివి. గ్రామంలో బీఆర్ఎస్ సభ పెడుతున్నారంటే మహిళలు కూలికి పోగా.. పురుషులు ఇండ్ల వద్దే ఉన్నారు. సభా అనంతరం కూలికి వెళ్దామని ఆగిపోయారు. ఎంపీ నామ నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములునాయక్ ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో బుధవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ...2లో

కారేపల్లి ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి

వివరాలు 5లో



ధాన్యం కొనొద్దని బీజేపీ చెప్తోంది..

బరాబర్ ప్రతి గింజా కొంటాం

- రైతులను పీడించేది బీజేపీ.. బాగు కోరేది బీఆర్ఎస్
- ఆంధ్రా ప్రజలు తెలంగాణలో ఉంటామంటున్నారు : ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

వివరాలు 3లో..

ప్రతిపక్షాల ఐక్యతే లక్ష్యం

- రాహుల్, నితీశ్, తేజస్వి, ఖర్గే భేటీ



వివరాలు 5లో..

కర్నాటక బీజేపీలో అసమ్మతి సెగలు

- టికెట్ దక్కని నేతల తిరుగుబాటు



5లో..

కేసీఆర్ అంటే...

(K)కాలువలు.. (C)చెరువులు.. (R)రిజర్వాయర్లు..

- వ్యవసాయాన్ని పండుగ చేసిన సీఎం :మంత్రి కేటీఆర్
- మంత్రి నిరంజన్‌రెడ్డి, స్పీకర్ పోచారంతో కలిసి వ్యవసాయ కళాశాల భవనాలు ప్రారంభం



నవతెలంగాణ - తంగళ్ళపల్లి

'కే అంటే కాల్వలు.. సీ అంటే చెరువులు.. ఆర్.. అంటే రిజర్వాయర్లు' అని కేసీఆర్ పేరుకు మంత్రి కేటీఆర్ కొత్త నిర్వచనం చెప్పారు. సమైక్య రాష్ట్రంలో దండగ అన్న వ్యవసాయాన్ని కాళేశ్వరం, సహా అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి స్వరాష్ట్రంలో పండుగగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామ శివారులో బుధవారం వ్యవసాయ కళాశాలను, రైతుల కోసం ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్‌ని మంత్రి నిరంజన్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయ కళాశాల నిర్మించుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికే దశాదిశా చూపుతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక్క ఎకరానికి కూడా నీళ్ల రాలేదని కొందరు మాట్లాడుతున్నారని.. వారు తెలిసి మాట్లాడుతున్నారా.. తెలియక మాట్లాడుతున్నారా అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమానికి హెలికాప్టర్‌లో వస్తున్నప్పుడు వరుసగా ఉన్న కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్, మిడ్ మానేరు నీళ్లతో కళకళలాడుతుంటే ఎంతో సంబురంగా అనిపించిందని చెప్పారు.పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ...5లో

రాష్ట్రాన్ని కుప్ప చేస్తున్న డీ9 గ్యాంగ్

నిజాం కూడా ఇంత విధ్వంసం సృష్టించలేదు

- సీఎం కేసీఆర్ తీరుపై రేవంత్ ఆగ్రహం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రాన్ని డీ9 (దావుద్9) గ్యాంగ్ కుప్ప చేస్తున్నదని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. వారిలో ఎవర్ని వదిలే ...3లో

మన సీఎంలు సంపన్నులే..

- 30 మందిలో 29 మంది కోటీశ్వరులు
- సగటు సంపద రూ.33.96 కోట్లు
- రూ. 510 కోట్లతో టాప్ ప్లేస్‌లో ఏపీ సీఎం జగన్
- రూ. 15 లక్షలతో చివరి స్థానంలో బెంగాల్ ముఖ్యమంత్రి మమత :ఏడీఆర్, ఎన్ఈడబ్ల్యూ నివేదిక



న్యూఢిల్లీ : భారత్‌లోని వివిధ రాష్ట్రాలకు చెందిన 30 మంది ముఖ్యమంత్రుల్లో 29 మంది కోటీశ్వరులే ఉన్నారు. వీరి సగటు సంపద రూ. 33.96 కోట్లుగా ఉన్నది. రూ. 510 కోట్ల విలువైన ఆస్తులతో ఏపీ సీఎం వై.ఎస్ జగన్ మోహన్‌రెడ్డి మొదటి స్థానంలో ఉన్నారు. రూ. 15 లక్షల సంపదతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చివరి స్థానంలో ఉన్నారు. ఎన్నికలలో భాగంగా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమర్పించిన పోల్ అఫిడవిట్‌లను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రీఫార్మ్స్ (ఏడీఆర్) విశ్లేషించి సమాచారాన్ని రూపొందించింది. ఏడీఆర్, ఎలక్షన్ వాచ్ డాగ్ (ఎన్ఈడబ్ల్యూ) సంయుక్తంగా విడుదల చేసిన ...5లో

ఆత్మీయ సమ్మేళనంలో అపశృతి

(మొదటిపేజీ తరువాయి)

హాజరవుతుండటంతో కార్యకర్తలు టపాసులు, బాణసంచా కాల్చారు. ఓ బాణసంచా ఎగిరి సమీపంలోని ఓ గుడిసెపై పడింది. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సభకు వచ్చిన వారు, పోలీసులు కలిసికట్టుగా మంటలు ఆర్పే పనిలో పడ్డారు. మంటలు అదుపులోకి రావడంతో సభ ప్రారంభిద్దామని ఎంపీ, ఎమ్మెల్యే, ఇతర నాయకులు వేదికపైకి చేరారు. ఇంతలోనే భారీ విస్ఫోటనం. ఓవైపు ఎండ, మరోవైపు గుడిసెలో ఉన్న గ్యాస్ సిలిండర్ మంటలతో పేలింది. దాని అడుగుభాగం పూర్తిగా దెబ్బతింది. తునాతునకలైన బండ రేకులతో, సిలిండర్ వంద మీటర్ల మేర తారాజువ్వలా దూసుకెళ్లింది. సమీపంలో ఉన్నవారికి రేకుముక్కలు తగలటంతో శరీరవయాలు తెగిపోయాయి. కొందరి పాదలు మొదలు నడుం వరకు, కాళ్లు ఎక్కడికక్కడ ముక్కలయ్యాయి.

నలుగురు మృతి.. ఒకరి పరిస్థితి విషమం

ఈ ఘటనలో చీమలపాడుకు చెందిన అజ్మీర మంగు (42), స్టేషన్ చీమలపాడుకు చెందిన బాణోత్ రమేష్(37)కు తీవ్రంగా గాయాలయ్యాయి. వీరితో పాటు మరో ఆరుగురికి కాళ్లు తీవ్రంగా దెబ్బతినడంతో హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యలో అజ్మీర మంగు మృతిచెందగా.. బాణోత్ రమేష్ ఆస్పత్రికి చేరిన కొద్దిసేపటికి మృతి చెందారు. మహారాష్ట్రకు చెందిన వలస కూలి సందీప్(35) రెండు కాళ్లు తెగిపోయాయి. ఎడుమకాలు పూర్తిగా తెగిపోగా.. మరో కాలు ఛిద్రం అయింది. కాలులో నరాలు కట్ కాలేదని, కోలుకునే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. మరో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో బుధవారం రాత్రి హైదరాబాద్ తరలించారు. వీరిలో గేటు కారేపల్లికి చెందిన ధర్మసోత్ లక్ష్మణ్, తడికలపూడికి వాసి తేజావత్ భాస్కర్ (35) పరిస్థితి మరింత విషమంగా ఉందని, కాళ్లలో నరాలు పూర్తిగా కట్ కావడంతో రక్తస్రావం ఏమాత్రం ఆగడంలేదని, అందుకే హైదరాబాద్ తరలించినట్టు వైద్యులు తెలిపారు. కాగా, మార్గమధ్యలో లక్ష్మణ్ (55) మృతి చెందాడు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే నున్నా నాగేశ్వరరావు, నాయకులు.. ఖమ్మం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రులను పరామర్శించారు. స్పృహలో ఉన్నవారికి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి: సీపీఐ(ఎం)

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని అవసరమైతే హైదరాబాద్ తరలించాలని కోరారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఓదార్చారు. ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కాళ్లు తెగిన వారికి రూ.50 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.20 లక్షలు చొప్పున పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



వెంకిట్యాతండాకు చెందిన విలేకరి అంగోత్ కుమార్ ఎడమకాలు తెగింది. సీఐ కారు డ్రైవర్ నవీన్ కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రమాదంలో ముగ్గురు చనిపోయినట్టు సీపీ విష్ణు ఎస్ వారియర్ ధ్రువీకరించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ఆస్పత్రిలోని క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన ఆరుగురికి వైద్యమందిస్తున్నట్టు చెప్పారు.

ఘటనాస్థలిలో రక్తపుటేరులు..

గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనాస్థలిలో రక్తపుటేరులు పారాయి. తెగిపడిన శరీరావయాలతో ఆ ప్రాంతం రక్తపు ముద్దలతో నిండిపోయింది. తీవ్రమైన బాంబు విస్ఫోటనాన్ని తలపించేలా రక్తసిక్తంగా మారింది. వేగంగా దూసుకొచ్చిన గ్యాస్ సిలిండర్ ఇనుప రేకులు కాళ్లు, కడుపుల్లోకి దిగడంతో శరీరావయాలు ఎక్కడికక్కడ తెగిపడ్డాయి. ఓ విలేకరి కాలు పాదం తెగిపోయి ఘటనాస్థలిలో కనిపించింది. యుద్ధభూమిని తలపించేలా ఉన్న ఈ భయానక వాతావరణాన్ని ప్రత్యక్షంగా చూసిన ప్రతి ఒక్కరూ తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలియడంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగ్రాతులను ఖమ్మం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తీసుకెళుండటంతో తమ కుటుంబ సభ్యుల కోసం ఆర్తనాదాలు చేశారు. వారి వెంటే జిల్లా కేంద్ర ఆస్పత్రికి చేరిన కుటుంబసభ్యులు, బంధువుల రోదనలతో ఆస్పత్రి వాతావరణం హృదయవిదారకంగా మారింది. భాస్కర్ భార్య కన్నీరుమున్నీరై విలపిస్తూ తనకు నాలుగేండ్ల కుమారుడని, నా భర్త చనిపోతే నేను కూడా ఇక్కడే చచ్చిపోతానని కన్నీరుమున్నీరై విలపిస్తుండటంతో అక్కడున్న వారు చలించిపోయారు.

కాన్వాయ్‌లోనే జిల్లా కేంద్ర ఆస్పత్రికి...

ఊహించని ఘటన చోటుచేసుకోవడంతో సభా వేదిక పైనున్న ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములునాయక్, ఇతర నాయకులు సభా స్థలికి అతి సమీపంలో సిలిండర్ పేలిన చోటికి వచ్చారు. కొంతసేపు భయాందోళనకు లోనైనా.. వెంటనే పోలీసు, కార్యకర్తల సహాయంతో క్షతగాత్రులను తమ కాన్వాయ్‌లోనే జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యసేవలు వెంటనే అందేలా డాక్టర్లను అప్రమత్తం చేశారు.

మంత్రి కేటీఆర్ ఫోన్...మృతులకు 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా

మేరకు పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీ నామ, ఎమ్మెల్యే రాములునాయక్, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంలో చోటు చేసుకున్న ఈ ఘటన పట్ల తమ అధినేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేసినట్టు తెలిపారు. మృతుల కుటుంబాలకు పార్టీ తరపున రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షత గాత్రులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు ప్రకటించారు. అలాగే నామ ముత్తయ్య ట్రస్టు తరపున మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల పరిహారాన్ని ఎంపీ నామ ప్రకటించారు. విలేకరుల సమావేశం ముగిసిన అనంతరం వైరా ఎమ్మెల్యే రాములునాయక్ మృ తుల కుటుంబాలకు రూ.2లక్షలు, క్షతగ్రాతు లకు రూ.లక్ష చొప్పున ఆర్థికసహాయం ప్రకటించారు. మూడు రోజులు సంతాపదినాలు ప్రకటించారు.

తెలంగాణ ప్రభుత్వము
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
జోగులాంబ గద్వాల జిల్లా
ఫారం-VII
రూఢీ ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)

జిల్లా కలెక్టర్ జోగులాంబ గద్వాల ప్రొసీడింగ్స్ నెం.ఙ/667/2022, తేది:21-03-2023
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ సేకరణ) జె.యల్.ఐ.పి లేఖ నెం.ఎ1/128/13, తేది: - - 2023
జిల్లా రాజపత్రం నెం.20/2023 తేది.

ఈ దిగువ నిర్దిష్టపరిచిన జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండలము, చాగదొణ గ్రామము విస్తీర్ణము ఎ.2.53. సెం.లు ప్రజాప్రయోజనం నిమిత్తం అనగా జవహరు (నెట్టెంపాడు) లిఫ్ట్ ఇరిగేషన్ పథకము యొక్క డి6/4ఎల్ ప్యాకేజి నెం. 107 నిర్మాణ నిమిత్తము, అవసరమైయున్నదని భావించనైనది.

కావున జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండలము, చాగదొణ గ్రామము విస్తీర్ణము ఎ.2.53 సెం.లు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

క్ర. స.	సర్వే నం	భూమి విధం (పట్టా/ ప్రభుత్వ ఇనాం మొ.)	భూమి రకం (మెట్ట/ తరి మొ.)	భూ సేకరణ చేయు విస్తీర్ణం ఎ.సెం.లు	పేరు / చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు	చెట్ల రకం/ సంఖ్య కట్టడం రకం/ విస్తీర్ణము ఏదైనాలో
1	2	3	4	5	6	7
1	501	లావుణి పట్టా	మెట్ట	2.27	1) పెద్ద సర్వప్ప తండ్రి లేట్ హరిజన చిన్న తిమ్మప్ప మరియు ఇతరులు అనుభవదారులు : 1) కర్రెమ్మ భర్త తిమ్మయ్య 2) మల్లమ్మ 3) తిమ్మయ్య తండ్రి బి. తిమ్మయ్య 4) నాగమ్మ భర్త కరెన్న 5) మునెప్ప 6) రుబెన్	-
1	501	లావుణి పట్టా	మెట్ట	2.27	7) కర్రెమ్మ తండ్రి తిమ్మయ్య 8) సామేల్ తండ్రి తిమ్మయ్య 9) తిమ్మయ్య తండ్రి బి. తిమ్మయ్య 10) పెద్ద పకీరమ్మ భర్త పడిపెన్న 11) తిమ్మప్ప తండ్రి మేకలయ్య 12) అబ్రహాం తండ్రి బుడ్డన్న 13) ఆదం తండ్రి తిమ్మయ్య 14) బజారి తండ్రి తిమ్మయ్య 15) తిమ్మప్ప తండ్రి తిమ్మయ్య 16) ఈదన్న తండ్రి చిన్న గుడ్డన్న	
2	502	పట్టా	మెట్ట	0.21	1) రాళ్ళబాయి సరోజమ్మ భర్త తిమ్మప్ప 2) రాళ్ళబాయి తాయమ్మ భర్త గోవిందు 3) కుర్వ జములమ్మ భర్త తిక్కన్న 4) బుచ్చమ్మ భర్త కుర్వ ఎల్లప్ప 5) రాళ్ళబావి తిమ్మప్ప తండ్రి బాజరి 6 కుర్వ యల్లప్ప తండ్రి మూకన్న 7) ఈశేని తండ్రి యల్లప్ప 8) శ్రీమతి మునెమ్మ భర్త రంగన్న అనుభవదారులు : 1) కొత్తింటి యల్లప్ప 2) కుర్వ జములమ్మ భర్త తిక్కన్న 3) మునెమ్మ భర్త రంగన్న 4) యల్లప్ప తండ్రి మునెన్న 5) హనుమేశ్ తండ్రి మద్దన్న 6) హంసేని తండ్రి యల్లప్ప	-
3	511	లావుణి పట్టా	మెట్ట	0.05	1) హెచ్.దేవరాజు తండ్రి దేవప్ప మరియు ఇతరులు అనుభవదారులు : 1) ఏసన్న తండ్రి చిన్న పకీరన్న 2) శివన్న	
				2.53		

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయడమైనది.
ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసం మరియు పునరుపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టరు, జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/-	సం/-	సం/-
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గద్వాల	అదనపు కలెక్టర్, జోగులాంబగద్వాల జిల్లా	కలెక్టరు జోగులాంబగద్వాల జిల్లా

DIPR Ro.No.34/LA-PP/Advt/Pub/2023-24

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ.-ప్రొక్యూర్‌మెంట్ టెండరు
ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఆర్& బి) స్టేట్ రోడ్స్, సిఆర్ఎన్: నిట్ నం. ఇ-నిట్ నం.57/ఇఎన్‌సి (ఆర్& బి)/ఎస్ఆర్& సిఆర్ఎన్/ డిసిఇ(ఆర్)/ [illegible]/2022-23 తేది: 11.04.2023

1. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో నాన్-ప్లాన్ క్రింద 1 పని మరియు జనగాం జిల్లాలో నాన్-ప్లాన్ క్రింద 2 పనులు, మహబూబాబాద్ జిల్లాలో నాన్-ప్లాన్ క్రింద 2 పనుల కొరకు టెండర్లు కోరబడుచున్నవి. 2. టెండరుదారులు టెండరు షెడ్యూల్సును డౌన్‌లోడ్ చేసుకొనుటకు మరియు తదుపరి వివరాల కొరకు https://tender.telangana.gov.in ను దర్శించుకోవచ్చును. చివరి తేది: 24.04.2023న సా॥ 5.00గం.ల వరకు.

ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఆర్& బి) తరఫున ఎస్ఆర్, సిఆర్ఎన్& ఎంఐ, టిఎస్ఆర్‌డిసి

DIPR R.O.No.59-DP/CL/ADVT/1/2023-24

తెలంగాణ ప్రభుత్వం
ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ కమిషనర్ వారి కార్యాలయం
డిఎం& హెచ్ఎస్ క్యాంపస్, డిఎంఇ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్

ఇ.-టెండరు ప్రకటన

సం. 78/[illegible]/2023 తేది: 12.04.2023
తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రాం కొరకు ఐఈసి మెటీరియల్, రిజిస్టర్స్& రిపోర్టింగ్ ఫార్మేట్స్ ప్రింటింగ్ మరియు రాష్ట్ర లెప్రసీ స్టోర్స్, హైదరాబాద్ వారికి సరఫరాచేయుట కొరకు టెండర్లు కోరబడుచున్నవి. బిడ్స్ డౌన్‌లోడింగ్ ప్రారంభతేది: 13.04.2023న సా.05.00గం.లు మరియు బిడ్స్ ముగింపు: 18.04.2023, ఉ.11.00గం.లు వివరాల కొరకు tender. telangana. gov.inను మరియు సంప్రదించుట కొరకు మొబైల్ నం.9848161541ను సంప్రదించవచ్చును.

సం/-
ఆరోగ్యం& కుటుంబ సంక్షేమ కమీషనర్

DIPR R.O.No.66-DP/CL/ADVT/1/2023-24

తెలంగాణ ప్రభుత్వము
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
జోగులాంబ గద్వాల జిల్లా
ఫారం-VII
రూఢీ ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)

జిల్లా కలెక్టర్ జోగులాంబ గద్వాల ప్రొసీడింగ్స్ నెం.ఙ/646/2022, తేది:21-03-2023
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ సేకరణ) జె.యల్.ఐ.పి లేఖ నెం.ఎ1/118/13, తేది: 2023
జిల్లా రాజపత్రం నెం.15/2023 తేది.

ఈ దిగువ నిర్దిష్టపరిచిన జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలము, ఎక్లాస్‌పూర్ గ్రామము విస్తీర్ణము ఎ.0.22.5 సెం.లు ప్రజాప్రయోజనం నిమిత్తం అనగా జవహరు (నెట్టెంపాడు) లిఫ్ట్ ఇరిగేషన్ పథకము యొక్క డి6/3ఎల్ ఆఫ్ చిన్న కాలువ ప్యాకేజి నెం. 107 నిర్మాణ నిమిత్తము, అవసరమైయున్నదని భావించనైనది.

కావున జోగులాంబగద్వాల జిల్లా, అయిజ మండలము, ఎక్లాస్‌పూర్ గ్రామము విస్తీర్ణము ఎ.0.22.5 సెం.లు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

క్ర. స.	సర్వే నం	భూమి విధం (పట్టా/ ప్రభుత్వ ఇనాం మొ.)	భూమి రకం (మెట్ట/ తరి మొ.)	భూ సేకరణ చేయు విస్తీర్ణం ఎ.సెం.లు	పేరు / చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు	చెట్ల రకం/ సంఖ్య కట్టడం రకం/ విస్తీర్ణము ఏదైనాలో
1	2	3	4	5	6	7
1	109	పట్టా	మెట్ట	0.22.5	1) కుర్వ పెద్ద బుడ్డమ్మ భర్త ఉత్తనూరయ్య 2) కుర్వ ఈరన్న తండ్రి ఈశ్వరన్న 3) కుర్వ ఉత్తనూరన్న తండ్రి చిన్న రామన్న 4) కె. హనుమంతు తండ్రి కుర్వ చిన్న రామన్న 5) కుర్వ అంజనేయులు తండ్రి చిన్న రామన్న 6) కె. నాగరాజు తండ్రి కుర్వ చిన్న రామన్న 7) కుర్వ ఈరన్న తండ్రి గుర్రన్న 8) ఈరన్న తండ్రి కర్రెన్న 9) పెద్ద వీరేశ తండ్రి కర్రెన్న 10) కుర్వ శారదమ్మ భర్త లక్ష్మన్న 11) అమాస భర్త సొట్టన్న 12) చిన్న అంజనేయులు తండ్రి సొట్టన్న 13) హన్మన్న తండ్రి సొట్టన్న 14) కుర్వ పెద్ద ఈశ్వరన్న తండ్రి రామన్న 15) కె. రామకృష్ణ తండ్రి కె. పెద్ద రామన్న 16) కె. చిన్న ఈశ్వరన్న తండ్రి కె. పెద్ద రామన్న అనుభవదారులు : 1) ఉత్తనూరు	
				0.22.5		

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయడమైనది.
ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసం మరియు పునరుపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టరు, జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/-	సం/-	సం/-
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గద్వాల	అదనపు కలెక్టర్, జోగులాంబగద్వాల జిల్లా	కలెక్టరు జోగులాంబగద్వాల జిల్లా

DIPR Ro.No.31/LA-PP/Advt/Pub/2023-24

తెలంగాణ ప్రభుత్వం
మున్సిపల్ కౌన్సిల్ తాండూర్ వారి కార్యాలయం వికారాబాద్ జిల్లా

నం. ఎఫ్1/399/2023 తేది: 11.04.2023

ఆసక్తి వ్యక్తపరుచుట

మున్సిపల్ కౌన్సిల్ తాండూరు వారు తెలంగాణ మున్సిపల్ యాక్ట్-2019 యొక్క సెక్షన్ 52 ప్రకారం ఏప్రిల్-2023 నుండి ఫిబ్రవరి-2024 కాలవ్యవధి కొరకు తాండూర్ మున్సిపాలిటీ వద్ద డీప్లీ బేసిస్ పై చికెన్/మటన్& ఫిష్ వేస్ట్‌లను సేకరించు, రవాణాచేయు మరియు సైంటిఫిక్ డిస్పోజల్ ఏజెన్సీల నియామకం కొరకు సంబంధిత మరియు అనుభవదారి కంపెనీలు/ సంస్థలు/ఏజెన్సీల నుండి ఆసక్తి వ్యక్తపరుచుట, సీల్డు కొటేషన్లను ఆహ్వానిస్తున్నారు. "ది కమిషనర్, తాండూర్ మున్సిపాలిటీ" పేరున తీసిన రూ.10,000/-ల నాన్-రిఫండబుల్ డిడి జతపరచుట ద్వారా 17.04.2023న లేదా ముందుగా సా॥ 4:00గం.ల వరకు ఈ కార్యాలయంలో దాఖలుచేయవచ్చును, అర్హత నియమావళి దిగువ విధంగా ఉన్నవి:

అర్హతా నియమావళి: 1. బిడ్డరుదారు కంపెనీ ప్రొఫైల్ యొక్క క్రెడెన్షియల్స్, అనుభవం మరియు ఏదేని ఇతర సంబంధిత పత్రాలను దాఖలుచేయవలెను. 2. పై కాలవ్యవధి కొరకు కనీస కోటేషను మొత్తాలు రూ.25,000/-లకు తక్కువ ఉండరాదు. 3. తెలంగాణ యొక్క ఏదేని మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ చేత జారీచేయబడిన కనీస (3) సం॥ల రవాణా అనుభవం కలిగియున్న సర్టిఫికెట్. 4. స్వంతంగా లేదా లీజు తో కనీసం (2)సం.ల రవాణా వాహనాలు కలిగియుండవలెను. 5. లేటెస్ట్ బాయిలర్ సర్టిఫికెట్-2023. 6. స్వంత/ లీజు ఫీడింగ్ సెంటర్ లొకేషన్ వివరాలు 7. లిటిగేషన్ చరిత్ర ఉండరాదు లేదా పిఎస్ నుండి లీగల్ కేస్ సర్టిఫికెట్ ఉండరాదు.

తదుపరి వివరాల కొరకు కార్యాయల పనివేళల్లో సంప్రదించ వచ్చును: మున్సిపల్ కమిషనర్ (9849905909) మున్సిపల్ ఇంజనీర్ (9390320920).

కమిషనర్
తాండూర్ మున్సిపాలిటీ

DIPR. R.O.No.251-PP/CL/ADVT/1/2023-24

తెలంగాణ ప్రభుత్వం
శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానము
గూడెం గ్రామము, దండేపల్లి మండలము, మంచిర్యాల జిల్లా.

బహిరంగ వేలము ప్రకటన-3

ఆర్‌సి. నెం. ఎస్ఎస్ఎస్‌డి/45/2023. తేది: 12.04.2023

ఇందుమూలముగా యావన్మందికి మరియు వ్యాపారస్తులకు తెలియజేయునది ఏమనగా! మంచిర్యాల జిల్లా, దండేపల్లి మం॥, గూడెం గ్రామము యందలి శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానము వద్ద ఈ క్రింద తెలిపిన వేలము తేది: 25.04.2023 రోజున ఉ॥. గం॥ 11:00 లకు దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు మరియు హాజరు సభ్యుల సమక్షములో దేవాలయ కార్యనిర్వహణాధికారిచే దేవస్థాన కార్యాలయమునందు బహిరంగవేలము నిర్వహించబడును.

క్రసం.	బహిరంగ వేలము వివరములు	ధరావత్తు సొమ్ము	కాల పరిమితి
1.	టెంకాయలు అమ్ముకొను హక్కు	రూ॥ 1,00,000/-	తేది.15.06.2023 నుండి తేది.14.06.2024 వరకు
2.	కొబ్బరి ముక్కలు ప్రోగుచేసుకొను హక్కు	రూ॥ 50,000/-	
3.	కిరాణం మరియు ఆట బొమ్మలు అమ్ముకొను హక్కు	రూ॥ 50,000/-	
4.	వంట చెరకు, పూలు, పండ్లు అమ్ముకొను హక్కు	రూ॥ 30,000/-	

కావున ఆసక్తి గల వారు ధరావత్తు చెల్లించి ఆధార్ కార్డు ఇచ్చి బహిరంగ వేలము పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము. ఇట్టి వేలము పాట షరతులు వేలము పాటకు ముందు చదివి వినిపించబడును. ఇతర వివరములకు కార్యాలయము నందు సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి

DIPR. R.O.No.265-PP/CL/ADVT/1/2023-24

తెలంగాణ ప్రభుత్వం
కార్యనిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయం, టిఎస్ఇడబ్ల్యుఐడిసి, డివిజన్ మెదక్, సంగారెడ్డి వద్ద

ఇ.-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

[illegible] తేది: 11.04.2023

[illegible]

DIPR R.O.No.239-PP/CL/ADVT/1/2023-24

OFFER OPENING PUBLIC ANNOUNCEMENT UNDER REGULATION 18(7) OF SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED, FOR THE ATTENTION OF THE SHAREHOLDERS OF

NATURITE AGRO PRODUCTS LIMITED

(CIN: L01119TG1990PLC011554)
Registered Office: Sy. No. 711-713, Lalgadi, Malakpet (V), Shamirpet, Telangana-500 078
Contact No.:+91 9885011612 I Email ID:naturiteinvestors@gmail.com I Website: www.naturiteagroproducts.com

This advertisement is issued by Mark Corporate Advisors Private Limited ("**Manager to the Offer**") for and on behalf of Mr. Siva Dharma Teja Yadlapalli ("**Acquirer**") pursuant to Regulation 18(7) of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011, as amended ["**SEBI (SAST) Regulations, 2011**"], in respect of the Open Offer to acquire upto 13,77,000 equity shares of ₹ 10 each of Naturite Agro Products Limited ("**NAPL**"/"**Target Company**") at a price of ₹ 21 per equity share, representing 26% of the Voting Share Capital of the Target Company. The Detailed Public Statement ("**DPS**") with respect to the Offer was published on Friday, February 10, 2023 in the following newspapers:

Sr. No.	Newspapers	Language	Editions
1)	Business Standard	English	All Editions
2)	Business Standard	Hindi	All Editions
3)	Navshakti	Marathi	Mumbai Edition
4)	Nava Telangana	Telugu	Rangareddy Edition

1) The Open Offer is being made by Mr. Siva Dharma Teja Yadlapalli ("**Acquirer**") to the Public Shareholders of Naturite Agro Products Limited ("**NAPL**"/"**Target Company**") to acquire up to 13,77,000 equity shares of face value of ₹ 10 each at a price of ₹ 21 per equity share ("**Offer Price**"), payable in cash. There has not been any revision in the Offer Price.
2) The Committee of Independent Directors ("**IDC**") of the Target Company has issued recommendation (relevant extract) on the Offer, which was published on Tuesday, April 11, 2023 in the above-mentioned newspapers and the same are as under:

Recommendation on the Open offer, as to whether the offer is fair and reasonable	IDC is of the view that Open Offer is fair and reasonable.
Summary of reasons for recommendation	IDC has taken into consideration the following for making the recommendation: IDC has reviewed (a) The Public Announcement ("**PA**") dated Friday, February 03, 2023 in connection with the Offer issued on behalf of the Acquirer; (b) The Detailed Public Statement ("**DPS**") dated Friday, February 10, 2023; and (c) The Letter of Offer ("**LoF**") dated Wednesday, March 29, 2023. Based on the review of PA, DPS and LoF, the IDC is of the opinion that the Offer Price of ₹ 21 per equity share for public shareholders offered by the Acquirer (more than the highest price amongst the selective criteria mentioned under Justification of Offer Price) is in line with the regulation prescribed by SEBI under the Regulations and prima facie appears to be justified. However, the Public Shareholders should independently evaluate the Offer and take informed decision in the matter.

3) There was no Competitive Bid.
4) The dispatch of Letter of Offer to the Public Shareholders as on the Identified Date i.e., Tuesday, March 28, 2023 is in accordance with Regulation 18(2) of SEBI (SAST) Regulations, 2011 and has been completed (either through electronic mode or physical mode) on Wednesday, April 06, 2023. The Identified Date was relevant only for the purpose of determining the Public Shareholders to whom the LoF was to be sent. It is clarified that all the Public Shareholders (even if they acquire equity shares and become shareholders of the Target Company after the Identified Date) are eligible to participate in the Open Offer.
5) A copy of the LoF is also available on the website of SEBI at www.sebi.gov.in and BSE at www.bseindia.com. A summary of the procedure for tendering of equity shares in the Open Offer is as below:
   a) **In the case of Equity Shares held in physical form:** Public Shareholders holding Equity Shares in physical form may participate in the Open Offer through the relevant Selling Broker by providing name, address, distinctive numbers, folio numbers, number of Equity Shares held, number of Equity Shares tendered and other relevant documents as mentioned in paragraph 8.12 of the LOF along with duly filled and signed Form SH-4.
   b) **In case of Equity Shares held in dematerialized form:** Public Shareholders who desire to tender their Equity Shares under the Open Offer would have to approach their respective stock brokers ("**Selling Broker**") registered with BSE within the normal trading hours of the secondary market, during the Tendering Period in accordance with the procedure as mentioned in point no. 8.11 of the LoF.
   c) **In case of non-receipt/non-availability of the form of acceptance/ withdrawal, the application can be made on plain paper along with the following details:**
      - In case of physical shares: Name, address, distinctive numbers, folio nos. number of shares tendered/withdrawn.
      - In case of dematerialized shares: Name, address, number of shares tendered/withdrawn, DP name, DP ID, Beneficiary account no. and a photocopy of delivery instruction in "off market" mode or counterfoil of the delivery instruction in "off market" mode, duly acknowledged by the DP in favour of the Depository Escrow Account.
6) The Open Offer will be implemented by the Acquirer through Stock Exchange Mechanism made available by the Stock Exchanges in the form of separate window ("**Acquisition Window**") as provided under the SEBI (SAST) Regulations, 2011 and SEBI circular CIR/CFD/POLICYCELL/1/2015 dated April 13, 2015 issued by SEBI as amended via SEBI circular CFD/DCR2/CIR/P/2016/131 dated December 09, 2016 and SEBI circular SEBI/HO/CFD/DCRIII/CIR/P/2021/615 dated August 13, 2021, as amended, including any guidelines and circulars issued in relation to the same by the Stock Exchange, clearing corporations and SEBI ("**Acquisition Window Circulars**").
   In terms of SEBI circular SEBI/HO/CFD/DCR-III/CIR/P/2021/615 dated August 13, 2021, a lien shall be marked against the Equity Shares tendered in the Offer. Upon finalization of the entitlement, only accepted quantity of Equity Shares will be debited from the demat account of the concerned Public Shareholder.
7) All Documents/information referred under the "Documents for Inspection" will be made available electronically as well as physically for inspection by the Public Shareholder(s) of the Target Company.
8) The Final Observation Letter no. SEBI/HO/CFD/CFD/RAC/DCR-1/P/OW/2023/12163/1 dated March 24, 2023 and the comments received from SEBI in terms of Regulation 16(4) of the SEBI (SAST) Regulations, 2011 have been duly incorporated in the Letter of Offer and also in this advertisement to the extent applicable.
9) The paragraphs under "Risks Relating to the Underlying Transaction and Offer" have been suitably modified in the LoF.
10) As on the date of the LoF, the Manager to the Open Offer, confirms that there are no directions subsisting or proceedings pending against it under SEBI Act, 1992 and regulations made thereunder or by any other Regulator. Further, there are no penalties levied by SEBI/RBI on the Manager to the Offer and also there are no penalties paid by the Manager to the Offer.
11) As on the date of the LoF, there are no directions subsisting or proceedings pending against the Acquirer under SEBI Act, 1992 and regulations made thereunder or by any other Regulator.
12) As on the date of the LoF, there are no penalties levied by SEBI/RBI on the Acquirer. Further, there are no penalties paid by the Acquirer.
13) The Promoter/Promoter Group of the Target Company has not been categorized or declared as: (i) a 'wilful defaulter' issued by any bank, financial institution, or consortium thereof in accordance with guidelines on wilful defaulters issued by Reserve Bank of India in terms of Regulation 2(1)(ze) of SEBI (SAST) Regulations, 2011; and (ii) a fugitive economic offender under Section 12 of Fugitive Economic Offenders Act, 2018 (17 of 2018) in terms of Regulation 2(1)(ja) of SEBI (SAST) Regulations, 2011.
14) As on the date of the LoF, there are no penalties levied by SEBI/RBI on the Promoter/Promoter Group of the Target Company. Further, there are no penalties paid by the Promoter/Promoter Group of the Target Company.
15) As on the date of the LoF, there are no directions subsisting or proceedings pending against the Promoter/Promoter Group of the Target Company under SEBI Act, 1992 and regulations made thereunder or by any other Regulator.
16) As on the date of the LoF, neither the Target Company nor any of its Directors and Key Managerial Personnels ("KMPs") have been categorized or declared as: (i) a 'wilful defaulter' issued by any bank, financial institution, or consortium thereof in accordance with guidelines on wilful defaulters issued by Reserve Bank of India in terms of Regulation 2(1)(ze) of SEBI (SAST) Regulations, 2011; and (ii) a fugitive economic offender under Section 12 of Fugitive Economic Offenders Act, 2018 (17 of 2018) in terms of Regulation 2(1)(ja) of SEBI (SAST) Regulations, 2011.
17) As on the date of the LoF, there are no penalties levied by SEBI/RBI either on the Target Company or any of its Directors. Further, there are no penalties paid either by the Target Company or its Directors.
18) As on the date of the LoF, there are no directions subsisting or proceedings pending against the Target Company or any of its Directors under SEBI Act, 1992 and regulations made thereunder or by any other Regulator.
19) There are no depository receipts issued by the Target Company in foreign Countries.
20) There are no instances of non-compliances/delayed compliances under Chapter V of SEBI (SAST) Regulations, 2011 by the Promoter/Promoter Group of the Target Company.
21) There are no reports filed under Regulation 10(7) of SEBI (SAST) Regulations, 2011 by the Promoter/Promoter Group of the Target Company during the current financial year as well as in a period of eight financial years preceding the current financial year.
22) A new point as point no. 9 has been incorporated in the LoF, which pertains to Note on Taxation / Compliance with Tax Requirements.
23) As on date of the LoF, to the best of the knowledge of the Acquirer, there are no Statutory Approvals required to acquire Equity Shares that are validly tendered pursuant to this Open Offer. However, in case of any other statutory or regulatory approvals being required and/or becoming applicable at a later date before the closing of the Tendering Period, this Open Offer shall be subject to the receipt of such approvals.
24) **Schedule of Activities:**
   The Schedule of Activities have been revised and the necessary changes have been incorporated in the LoF. The Revised Schedule of Activities is in compliance with the applicable provisions of SEBI (SAST) Regulations, 2011 and the same is as under:

Sr. No.	Nature of Activity	Original Schedule	Revised Schedule
		Day & Date	Day & Date
1)	Date of the Public Announcement	Friday, February 03, 2023	Friday, February 03, 2023
2)	Date of publishing the Detailed Public Statement	Friday, February 10, 2023	Friday, February 10, 2023
3)	Last date for filing of Draft Letter of Offer with SEBI	Friday, February 17, 2023	Friday, February 17, 2023
4)	Last date of a competing offer	Friday, March 03, 2023	Friday, March 03, 2023
5)	Latest date by which SEBI's observations will be received	Monday, March 13, 2023	Friday, March 24, 2023
6)	Identified Date	Wednesday, March 15, 2023	Tuesday, March 28, 2023
7)	Last date by which the LoF will be dispatched to the Shareholders (*Except the Acquirer and the Selling Shareholders*) as on identified date	Thursday, March 23, 2023	Thursday, April 06, 2023
8)	Last date by which the recommendation of the committee of Independent Directors of the Target Company will be given and published	Monday, March 27, 2023	Tuesday, April 11, 2023
9)	Last Date for revising the Offer Price/number of shares	Tuesday, March 28, 2023	Wednesday, April 12, 2023
10)	Date of Public Announcement for Opening the Offer	Wednesday, March 29, 2023	Thursday, April 13, 2023
11)	Date of Commencement of the Tendering Period ("**Offer Opening Date**")	Friday, March 31, 2023	Monday, April 17, 2023
12)	Date of Closing of the Tendering Period ("**Offer Closing Date**")	Tuesday, April 18, 2023	Friday, April 28, 2023
13)	Last date for communicating Rejection/acceptance and payment of consideration for accepted equity shares or equity share certificate/return of unaccepted share certificates/credit of unaccepted shares to Demat Account	Wednesday, May 03, 2023	Tuesday, May 16, 2023

** Identified Date is only for the purpose of determining the names of the Eligible Shareholders as on such date to whom the LoF will be sent. It is clarified that all the public shareholders (registered or unregistered) of Equity Shares of the Target Company except the Acquirer/Promoters Sellers of the Target Company, are eligible to participate in this Offer any time during the tendering period of the Offer.*

Capitalized terms used in this advertisement, but not defined herein, shall have the same meanings assigned to such terms in the PA, DPS and the Letter of Offer. This advertisement will be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

Issued by the Manager to the Offer:

MARK

Mark Corporate Advisors Private Limited
CIN: U67190MH2008PTC181996
404/1, The Summit Business Bay, Sant Janabai Road (Service Lane), Off W. E. Highway, Vile Parle (East),Mumbai- 400 057
Tel. No.: +91 22 2612 3208 **Contact Person:** Mr. Manish Gaur
E-Mail ID: openoffer@markcorporateadvisors.com
SEBI Registration No.: INM000012128

For and on behalf of the Acquirer:
Sd/-
Siva Dharma Teja Yadlapalli
("**Acquirer**")

Date : April 13, 2023
Place : Bhadrachalam, Telangana

PRESSMAN

రాష్ట్రాన్ని కుప్ప చేస్తున్న డీ9 గ్యాంగ్

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తకే లేదని హెచ్చరించారు. నిజాం కూడా ఇంత విధ్వంసం సృష్టించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం కేసీఆర్ చేస్తున్న విధ్వంసాన్ని మీడియా సాక్షిగా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నది కేసీఆర్ కుటుంబం కోసమేనా? అని ప్రశ్నించారు.ఆ కుటుంబ స్వార్థానికి హైదరాబాద్ నగరాన్ని బలి చేస్తారా? అంటూ నిలదీశారు. తాను రాజకీయ విమర్శలు చేయడం లేదనీ, హైదరాబాద్ మహానగర భవిష్యత్ కోసమేనని చెప్పారు. నగరంలోని 100 కోట్ల విలువైన 2704 గజాల భూమిని రూ. 17 కోట్లకే కేసీఆర్ తీసుకున్నారని ఆరోపించారు. అదే భూమికి రూ. 40 కోట్లు ఇస్తే, తనకు ఇవ్వగలరా?అని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలే బెదిరించి ఆ భూములు తమ పేరిట రాయించుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ భూదోపిడీ కోసం నిఘంటువులో కొత్త పదాన్ని సృష్టించాలని చెప్పారు. గతంలో గ్రేటర్ పరిధిలో కొన్ని నిబంధనలు ఉండేవనీ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతున్నారని చెప్పారు. గత 60 ఏండ్లలో ఎప్పుడూ జరగని విధంగా జీహెచ్ఎంసీ పరిధిలో బీఆర్ఎస్ హయాంలో విధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.



జూబ్లీహిల్స్ నైసర్గిక స్వరూపం నేపథ్యంలో అక్కడ కొన్ని ప్రత్యేక నిబంధనలున్నాయని తెలిపారు. కేఎస్ అండ్ సీఎస్ డెవలపర్స్ నిజాం నవాబుల నుంచి హెరిటేజ్ భవనాన్ని కొనుగోలు చేసిందన్నారు. మొత్తం 7,416 గజాల భూమికి రోడ్డు వెడల్పులో పోను 6,900 గజాలు మిగిలిందని తెలిపారు. ఇందులో 1,200 గజాల గ్రీన్ బెల్ట్‌కు ఉందనీ, మిగిలిన 5,800 గజాలకు 60వేల చదరపు అడుగులకు మాత్రమే అనుమతి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కానీ నమస్తే తెలంగాణ దామోదర్ రావుకు 2,704 గజాల భూమిని ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిందన్నారు. ఇందుకోసం ఆ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతి ఇచ్చిందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ఇండ్ల నిర్మాణానికి, వ్యాపార సంస్థలకు ఐదు అంతస్తులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. కేబీఆర్ పార్క్‌ను ఎకో టూరిజం, ఎకో సెన్సిటివ్ జోన్‌గా పరిగణిస్తారని తెలిపారు. అందుకే ఆ పార్క్ పరిసరాల్లో కమర్షియల్ భవనాలు చాలా తక్కువగా ఉంటాయన్నారు.

మహేశ్వర్‌రెడ్డికి టీపీసీసీ షోకాజ్ నోటీసు

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నారంటూ ఏఐసీసీ కార్య క్రమాల అమలు కమిటీ చైర్మెన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి పార్టీ షోకాజ్ నోటీస్ ఇచ్చింది. గంటలోపు తన వివరణ ఇవ్వాలంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆదేశించింది.

ఐదు అంతస్థుల కంటే ఎక్కువ అనుమతి ఇవ్వవద్దనే నిబంధనలు న్నాయని పేర్కొన్నారు. కానీ భూమి రాసిచ్చిన తర్వాత సంస్థకు నాలుగు అంతస్తులు భూమి లోపల, 16 అంతస్తులను భూమిపై కట్టు కునేలా అను మతులు ఇచ్చారని విమర్శిం చారు. నమస్తే తెలంగాణకు కేసీఆర్ యజమాని, అందుకే నిబంధనలకు విరుద్ధంగా 4,78,825 చదరపు అడుగులమేర నిర్మాణాలను చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని వివరించారు. మూడువేల గజాల్లోనే ఇలాంటి అనుమతులు ఇస్తే...కేబీఆర్ పార్కు జంక్షన్‌లో ట్రాఫిక్ పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. పర్యావరణ పరంగా పార్కు పరిస్థితి ఏమిటి? ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు ఎకరాల్లో ఉన్న బసవతారకం ఆస్పత్రికి కూడా మూడు అంతస్థులకు మించి అనుమతులు ఇవ్వలేదని రేవంత్ ఈ సందర్భంగా చెప్పారు. ఆనాడు ప్రభుత్వంలో ఉన్నా అప్పటి పాలకులు విధ్వంసం సృష్టించలేదని వివరించారు.

చీమలపాడు అగ్ని ప్రమాదంపై దిగ్భ్రాంతి

ఖమ్మం జిల్లా చీమలపాడు అగ్ని ప్రమాదం సంఘటనపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ స్వార్థ రాజకీయాలకు ముగ్గురు పేదలు అగ్నికి ఆహుతి అయ్యారని తెలిపారు. గాయపడిన వారికి అత్యున్నత వైద్యసేవలు అందించాలని కోరారు. వారి కుటుంబాలను బీఆర్ఎస్ అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు ప్రజల పాలిట శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి బీఆర్ఎస్‌ను డిమాండ్ చేశారు. గాయపడిన వారికి రూ.25 లక్షలు ఇవ్వడంతో పాటు ఉచిత వైద్యం అందించాలని కోరారు. ఈ ఘటనకు కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హమాలీలకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలి

- కూలిరేట్ల చెల్లింపు అవకతవకలపై చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ సివిల్ సప్లయ్ హమాలీలకు అమలు చేస్తున్న పీఎఫ్ సౌకర్యాన్ని గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ హమాలీలకు కూడా అమలు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు, సివిల్ సప్లయ్, జీసీసీ హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి. సుధాకర్ డిమాండ్ చేశారు. హమాలీలకు పెరిగిన కూలి రేట్లతో పాటు బోనస్ స్వీట్ బాక్స్, స్టిచ్చింగ్‌చార్జి, స్వీపర్లకు పెరిగిన వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లో గిరిజన సహకార సంస్థల కార్పొరేషన్ శాఖ కమిషనర్ కిస్టినా జెడ్ చొంగ్తూ, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ కమిషనర్ అనిల్ కుమార్‌లకు తెలంగాణ సివిల్ సప్లయ్, జీసీసీ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్లు స్పందిస్తూ తక్షణమే హమాలీలకు రావాల్సిన బకాయిలను ఇప్పిస్తామనీ, జీసీసీ హమాలీలకు పీఎఫ్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం వంగూరు రాములు, సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రమేర్పడ్డాక నాలుగు సార్లు సివిల్ సప్లయ్, జీసీసీ హమాలీల ఎగుమతి-దిగుమతి ఒప్పందాలు జరిగాయన్నారు. ఆ సమయంలో హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తామనీ, హెల్త్ ఇన్సూరెన్స్ అమలుకు ప్లాన్ చేస్తామని ఇచ్చిన జీవోలు నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది రేట్ల ఒప్పందం జరిగి జీవో జారీ చేసినప్పటికీ చెల్లింపులో మాత్రం అధికారులు జాప్యం చేస్తున్నారని వాపోయారు. వెంటనే అమలు చేయాలనీ, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు రావాల్సిన డబ్బులను చెల్లించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులివ్వాలనీ, జీసీసీ హమాలీలకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

ఉద్యోగ విరమణ వయస్సును తగ్గించడం సరికాదు

- విద్యామంత్రికి కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సును తగ్గించడం సరైంది కాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం (టీఎస్‌జీసీసీఎల్ఏ-475) తెలిపింది. ఇలాంటి చర్యల ద్వారా కాంట్రాక్టు అధ్యాపకుల కుటుంబాలను మనోవేదనకు గురిచేయొద్దని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి కార్యాలయంలో బుధవారం టీఎస్‌జీసీసీఎల్ఏ-475 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సును 61 ఏండ్ల నుంచి 58 ఏండ్లకు తగ్గించడం వల్ల వారు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల రెగ్యులర్ అధ్యాపకుల మాదిరిగానే వారి ఉద్యోగ విరమణ వయస్సును కూడా 61 ఏండ్లకు పెంచాలని కోరారు. అందుకనుగుణంగా ఈ ఏడాది జనవరి 31న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సును 58 నుంచి 61 ఏండ్లకు పెంచారని వివరించారు. దానివల్ల వంద మంది కాంట్రాక్టు అధ్యాపకులకు న్యాయం జరిగిందని తెలిపారు. కానీ మళ్లీ 58 ఏండ్లకు తగ్గించడం వల్ల వంద మంది కాంట్రాక్టు అధ్యాపకుల కుటుంబాలు వీధిన పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల ఒకటో తేదీ నుంచి క్రమబద్ధీకరణ చేస్తామంటూ సాక్షాత్తు అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఒకవైపు క్రమబద్ధీకరణ చేయకపోగా, పెంచిన ఉద్యోగ విరమణ వయస్సును తగ్గించడం పట్ల కాంట్రాక్టు అధ్యాపకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అంశంలో సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని కాంట్రాక్టు అధ్యాపకులకు న్యాయం చేయాలని కోరారు.

ధాన్యం కొనొద్దని బీజేపీ చెప్తోంది..

బరాబర్ ప్రతి గింజనూ కొంటాం

- రైతులను పీడించేది బీజేపీ.. బాగు కోరేది బీఆర్ఎస్
- ఆంధ్రా ప్రజలు తెలంగాణలో ఉంటామంటున్నారు : ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-జోగిపేట

రైతుల పంటలను కొనొద్దని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చెబుతోందని, కానీ రైతులు పండిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం బరాబర్ కొంటుందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రైతులను పీడించేది బీజేపీ అయితే.. రైతుల బాగు కోరేది బీఆర్ఎస్ అని అన్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్-జోగిపేటలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. అందోల్ మండలంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలోనూ పాల్గొని మాట్లాడారు. బోర్ల వద్ద మీటర్లు పెట్టి రైతులను బీజేపీ ప్రభుత్వం పీడిస్తున్నదన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం రైతుల కోసం ఉచితంగా 24 గంటల కరెంటును ఇస్తున్నదని తెలిపారు. తెలంగాణలో 56 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారన్నారు. రైతులు అధైర్యపడొద్దని యాసంగికి సంబంధించి చివరి గింజను కూడా ప్రభుత్వమే కొంటుందని భరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఆంధ్రా ప్రజలు ఇక్కడే ఉంటామంటున్నారని తెలిపారు. అయితే ఏపీ మంత్రులు మాత్రం లేనిపోని కూతలు కూస్తు న్నారన్నారు. ప్రత్యేక హోదా కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఏపీ ప్రజలకు వారు ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం జర్న లిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు మంత్రి అంద జేశారు. అలాగే, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ది దారులతో గృహ ప్రవేశాలు చేయించారు. చివరగా జోగిపేట పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

వడదెబ్బతో వృద్ధుడు మృతి


(ఫైల్)

నవతెలంగాణ - కౌటాల

కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం ముత్తంపేట గ్రామానికి చెందిన దోని రాజులు(70) వడదెబ్బతో బుధవారం మృతి చెందాడు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం పొలానికి వెళ్లిన రాజులు.. మధ్యాహ్నం వరకు అక్కడే ఉన్నాడు. ఈ సమయంలో ఎండ తీవ్రంగా ఉండటంతో వడదెబ్బకు గురై మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చాడు. వచ్చిన కొద్దిసేపటికి ఆయాసంగా ఇబ్బంది అనిపించడంతో భార్య రాజుబాయికి చెప్పాడు. దాంతో కుటుం బీకులు అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. సిర్పూర్(టి) సామాజిక ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు.

కేసీఆర్ జీవబంధుకు ప్రతిపాదనలు

డాక్టర్ దూదిమెట్ల బాల్‌రాజ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వివిధ రకాల ప్రమాదాల్లో మరణించిన గొర్రెలను కోల్పోయిన కాపరులను ఆదుకునేందుకు వీలుగా 'కేసీఆర్ జీవబంధు పథకం' కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకందారుల అభివృద్ధి సమాఖ్య చైర్మెన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో సమావేశమయ్యారు. రెండో విడత గొర్రెల పంపిణీ పథకానికి సంబంధించిన ఏర్పాట్లు, విధి విధానాలు, అమలుపై చర్చించారు.జీవబంధు పథకం కోసం "గొర్రెల మంద వద్దపల్లె నిద్ర-గొర్ల కాపరులతో మాట ముచ్చట"లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి సమగ్రంగా అధ్యయనం చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఏటా 6 వేల గొర్రెలు వివిధ ప్రమాదాల్లో మరణిస్తున్నాయని చెప్పారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా రూ.6,125 కోట్లతో లబ్ధిదారులకు 3.50 లక్షల యూనిట్ల ద్వారా దాదాపు 80 లక్షల గొర్రెలను అందించనున్నట్టు తెలిపారు.

ఆర్థిక సంఘం చైర్మెన్, సభ్యులను నియమించాలి

- గవర్నర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో రెండో ఆర్థిక సంఘానికి చైర్మెన్, నలుగురు సభ్యులను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరింది. ఈ మేరకు గవర్నర్‌కు బుధవారం లేఖ రాసింది. ఈ సందర్భంగా ఫోరం కార్యదర్శి పద్మనాభరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక సంఘం రాష్ట్రం పన్ను ఆదాయంలో పంచాయతీలకు వాటాను నిర్దేశిస్తుందని అన్నారు. ఆర్థిక సంఘం సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ అసెంబ్లీలో పెంచాల్సి ఉందని గుర్తుచేశారు. మొదటి ఆర్థిక సంఘం పదవీకాలం ముగియడంతో పంచాయతీలకు హక్కుగా రావాల్సిన నిధులు రావడంలేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకునే విధంగా గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరారు.

'న్యాక్'కు విశ్వకర్మ అవార్డు



నవతెలంగాణ -హైదరాబాద్

కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (న్యూఢిల్లీ) నిర్మాణ నైపుణ్య అభివృద్ధి అచీవ్‌మెంట్ 14వ అవార్డును 'న్యాక్' గెలుచుకుంది. ఈ అవార్డును జాతీయ నిర్మాణ అకాడమీ డైరెక్టర్లు ఇటీవల న్యూఢిల్లీలో ఐసీఏఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ డైరెక్టర్ జనరల్, డైరెక్టర్లు స్వీకరించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ వీటిని ప్రధానం చేశారు. న్యాక్‌కు "నిర్మాణ నైపుణ్య అభివృద్ధి అచీవ్‌మెంట్" విభాగంలో ప్రతిష్టాత్మక విశ్వకర్మ అవార్డు రావడం పట్ల న్యాక్ వైస్ చైర్మెన్, రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. న్యాక్ గత ఏడాదిలో 21,240 మంది వ్యక్తులకు నిర్మాణ సంబంధిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహించిందని గుర్తు చేశారు. వారిలో చాలా మంది యువతను ప్రయివేటు పరిశ్రమలో విజయవంతంగా ఉపాధి అవకాశాలు కల్పించినందుకు గాను 2023 సంవత్సరానికి భారతదేశంలోనే ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న ఏకైక నైపుణ్యాన్యాభివద్ధి సంస్థ న్యాక్ అని కొనియాడారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును న్యాక్ సంస్థ అందుకోవడం గర్వించదగ్గ విషయం అని మంత్రి అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ పెంచి యువతకు ఉద్యోగ కల్పనకు కషి చేసేందుకుగాను జిల్లాలకు న్యాక్ విస్తరిస్తున్నదని మంత్రి వెల్లడించారు. అవార్డు రావడానికి కషి చేసిన న్యాక్ డైరెక్టర్ జనరల్ కె.బిక్షపతి, డైరెక్టర్లు శాంతిశ్రీ, ఎం.రాజీరెడ్డి, హేమలత, సత్యపాల్‌రెడ్డి తదితరులను మంత్రి అభినందించారు. అవార్డు నేపథ్యంలో డీజీ బిక్షపతి స్పందిస్తూ అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం ద్వారానే భవిష్యత్ సమాజానికి పునాదులు వేయగలమని వ్యాఖ్యానించారు. సమిష్టి కృషి ద్వారా ఈ అవార్డును సాధించగలిగామని చెప్పారు. డైరెక్టర్ శాంతిశ్రీ మాట్లాడుతూ న్యాక్‌కు కార్పొరేట్ సంస్థలు సహకరిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. యువతను శిక్షణను ఇవ్వడంలో న్యాక్ అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తున్నదని గుర్తు చేశారు.

మీటర్ రీడింగ్ బాధ్యత వినియోగదారులదే...

అమల్లోకి సెల్ఫ్ మీటరింగ్

- హన్మకొండలో ప్రయోగాత్మకంగా అమలు
- సక్సెస్ అయితే రాష్ట్ర వ్యాప్తంగా...



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రతినెలా కరెంటు మీటర్ రీడర్ ఇంటికొచ్చి రీడింగ్ తీసి బిల్లు ఇచ్చి వెళ్తారు. ఆ తర్వాత వినియోగదారులు నేరుగానో లేక ఆన్‌లైన్‌లోనే బిల్లు చెల్లిస్తారు. ఇప్పుడు ఈ పద్ధతికి స్వస్తి చెప్పి, మీటర్ రీడింగ్ బాధ్యతను వినియోగదారుడిపైనే పెట్టే ప్రయత్నానికి విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) సిద్ధపడుతున్నాయి. కరోనా సమయంలో తీసుకొచ్చిన సెల్ఫ్ మీటరింగ్ విధానాన్ని సాంకేతికంగా మరింత ఆధునీకరించి ఇప్పుడు నేరుగా అమల్లోకి తేనున్నారు. దీనికోసం హన్మకొండ జిల్లాలో ప్రయోగాత్మకంగా నిర్వహణ చేపట్టాలని నిర్ణయించారు. ఇక్కడ సక్సెస్ అయితే ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎన్పీడీసీఎల్)లో పూర్తిగా, ఆ తర్వాత దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్)లోనూ అమల్లోకి తెచ్చి, దీన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలని యోచిస్తున్నారు. సెల్ఫ్ మీటరింగ్ యాప్‌ను మొబైల్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకొని, ప్రతినెలా దానిద్వారా వినియోగదారుడే మీటర్ రీడింగ్ తీసుకొని, అప్పటికప్పుడే బిల్లు చెల్లించే అవకాశాలు కల్పించారు. దీనికోసం వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు మీటర్ రీడర్లుగా పనిచేసిన వారిని తొలగించబోమనీ, ఇతర పనులకు వారిని ఉపయోగించుకుంటామని డిస్కంల ఉన్నతాధికారులు చెప్తున్నారు. తొలుత 500 యూనిట్లు పైగా వినియోగంలో ఉండే గృహ వినియోగదారులకు దీనిపై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఆ తర్వాత దశలవారీగా ఇతర వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మీటర్ రీడింగ్ తీయడంలో ఆలస్యం జరిగితే కేటగిరీలు, శ్లాబు రేట్లు మారి కరెంటు బిల్లులు అధికంగా వస్తున్న విషయం తెలిసిందే. సెల్ఫ్ మీటర్ రీడింగ్ బాధ్యతను వినియోగదారుడికే కట్టబెడ్తే, 30 ఆపై రోజుల మీటర్ రీడింగ్‌కు అతడినే బాధ్యుడ్ని చేసే అవకాశాలు ఉన్నాయి. ఎక్కడైనా బిల్లింగ్‌లో తప్పులు దొర్లితే, వాటిని కేస్ టు కేస్ పరిష్కారం చేసుకోవచ్చని విద్యుత్ పంపిణీ సంస్థలు భావిస్తున్నాయి.

బిల్లింగ్‌లో కచ్చితత్వం ఉంటుంది



సెల్ఫ్ మీటర్ రీడింగ్ ద్వారా కరెంటు బిల్లుల్లో ఖచ్చితత్వం పెరుగుతుంది. దీన్ని హన్మకొండలో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేస్తున్నాం. అక్కడ సక్సెస్ అయితే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే అవకాశాలున్నాయి. ఈ విధానాన్ని వరంగల్‌లో 2020 మే నెలలో కోవిడ్ టైంలో అమలు చేశాం. మంచి ఫలితాలు వచ్చాయి. దీనికి సంబంధించిన యాప్‌ను మరింత ఆధునీకరించాము. డిస్కం పరిధిలో 36 లక్షల మంది వినియోగదారులకు (84 శాతం) ఆండ్రాయిడ్ బిల్లింగ్ ద్వారా చేస్తున్నాం. తొలుత హైవాల్యూ వినియోగదారులకు సెల్ఫ్ మీటర్ రీడింగ్‌ను ప్రవేశపెడుతున్నాం. స్మార్ట్‌ఫోన్ సహాయంతో మీటర్ రీడింగ్ తీసి, అప్పటికప్పుడే బిల్లులు చెల్లించేయొచ్చు. దీనివల్ల డిస్కంకు మరింత త్వరగా బిల్లులు వసూలు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. ఈ విధానంలో మీటర్ రీడింగ్‌లో తప్పులు దొర్లే అవకాశాలు కూడా తక్కువ.

- టీఎస్ఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ ఏ గోపాలరావు.

లీకేజీ ముద్దాయిలను బీజేపీ సన్మానించడం అప్రజాస్వామికం : ఏఐవైఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో ముద్దాయిలుగా ఉన్న వారిని బీజేపీ శ్రేణులు సన్మానించడం అప్రజాస్వామికమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) విమర్శించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ కె ధర్మేంద్ర బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. లీకేజీ సూత్రధారులకు బీజేపీ అండగా ఉంటుందనే ప్రత్యక్ష సంకేతాన్ని ఇవ్వటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ ప్రధాన ముద్దాయి పోలీసు ఉన్నతాధికారులపై అసత్య ఆరోపణలు చేస్తూ, కేసు నుంచి తప్పించుకోవాలనే కుయుక్తులు చేస్తున్నారని తెలిపారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేసే బీజేపీ కుటిల నీచ రాజకీయాలను విద్యార్థులు, యువత దృష్టికి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. పోలీసు యంత్రాంగం పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేకుంటే హైకోర్టు న్యాయమూర్తితో సత్వర విచారణ చేపట్టి దోషులను జైలుకు పంపాలని కోరారు.

యూనిఫామ్‌పై మోజుతో పేపర్ లీక్

భయంతో రాంగ్ బబ్లింగ్

- డబ్బుల కోసం పేపర్స్ విక్రయాలు
- ప్రధాన నిందితుడు ప్రవీణ్ లింక్‌లపై ఆరా

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో సిట్ దర్యాప్తు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే సిట్ విచారణలో రోజుకో లింకులు బయటకు రావడంతో మరింత ఆసక్తిగా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితులు ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డి, టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, కమిషన్ సభ్యులు లింగారెడ్డితోపాటు పలువురిని అధికారులు విచారించారు. ఉద్యోగాల నియామకాలు, పేపర్ లికేజీ, ప్రవీణ్‌కు సంబంధించిన వివిధ అంశాలపై సిట్ అధికారులు ఆరా తీశారు. టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలోని సెక్రటరీ ఆధీనంలోనే కాన్ఫిడెన్షియల్ విభాగం మొత్తం నడుస్తుంది. ప్రశ్నాపత్రాల తయారీ, వాటిని భద్రపరచడం ఇలా అన్ని కార్యక్రమాలూ సెక్రటరీ ఆధీనంలోనే జరుగుతాయి. లీకేజీ కేసులో ప్రధాన నిందితుడు ప్రవీణ్ అనితా రామచంద్రన్ వద్ద పీఏగా పనిచేసిన విషయం తెలిసిందే. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాసిన ప్రవీణ్‌కు అందులో 103 మార్కులు రావడంతో విచారణ అధికారులు ఆ దిశగా ఆరా తీశారు. ఈ కేసులో 18 మంది నిందితుల్లో ఇప్పటి వరకు 17మందిని అరెస్టు చేసిన అధికారులు పలువురిని విచారించారు. వారిచ్చిన సమాచారంతో దర్యాప్తు అంతా ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, ఎవరెవరికి వెళ్లాయి, ఎంత మేరకు ఆర్థిక లావాదేవీలు జరిగాయి అనే కోణంలో జరిగింది. ప్రవీణ్ నుంచి కీలక సమాచారం సేకరించారు. మరోసారి ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డిని కస్టడీకి తీసుకుని ఈడీతో కలిసి తిరిగి విచారించాలని సిట్ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

వీడు మామూలోడు కాదు...

ప్రవీణ్ తండ్రి ఓ పోలీస్ అధికారి. తన తండ్రికి సమాజంలో వస్తున్న గౌరవాన్ని చిన్నప్పటి నుంచి గమనించేవాడు. దాంతో తాను కూడా పోలీస్ డిపార్టుమెంట్‌లో చేరాలని కోరిక ఉండేది. యూనిఫామ్ వేసుకోవాలన్న కోరిక చిన్నప్పటి నుంచి బలంగా నాటుకు పోయింది. ఇప్పటికీ తన కారుపై పోలీస్ స్టిక్కర్ అతికిం చుకుని తిరుగుతున్నాడు. అమ్మాయిలను పరిచయాలు చేసుకుని చాటింగ్‌లు చేసేవాడు. ఇదిలావుండగా, ఎలాగైనా యూనిఫామ్‌కు అర్హత సాధించాలనే ఆలోచనతో గ్రూప్-1 పరీక్షలు రాయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో రాజశేఖర్‌రెడ్డితో చేతులు కలిపి గ్రూప్-1పేపర్‌ను కంప్యూటర్ నుంచి చాకచక్యంగా తస్కరించాడు. అంతా సజావుగా జరిగిపోయిందను కున్నాడు. కానీ ఏదో తెలియని భయం ప్రవీణ్‌ను వెంటాడింది. ఈ క్రమంలో డబ్బుల కోసం ఆ పేపర్‌ను ఇతరులకు విక్రయించాడు. అంతేకాకుండా గ్రూప్-1 పరీక్షలో మార్కులు అధికంగా వస్తే ఎక్కడ పట్టుపడిపోతానోనని భయంతో కావాలనే బబ్లింగ్ రాంగ్ చేశాడు. పోలీసులకు పట్టుబడకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు.

ఆ వాట్సప్‌లో సభ్యులుగా 8 వేల మంది

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో వేలాది మంది రాంగ్ బబ్లింగ్ చేశారు. వారందరూ కలిసి ఒక వాట్సప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. దాదాపు 8000 మందిని సభ్యులుగా చేర్చారు. ఆ వాట్సప్ గ్రూప్‌లో సభ్యులుగావున్న ప్రవీణ్ ప్రధాన పాత్ర పోషించినట్టు పోలీసులు గుర్తించారు. ఆ గ్రూప్‌లో ప్రవీణ్ ఎవరెవరితో చాట్ చేశాడు, ఆర్థిక లావాదేవీల అంశాలతోపాటు ఇతర అంశాలపై ఆరా తీస్తున్నారు.

15పేపర్లు లీకైతే..ఆరింటినే రద్దు చేస్తారా?

- కేసును నీరుగార్చేందుకు కుట్ర
- 17న ఇందిరాపార్కు వద్ద నిరహారదీక్ష : వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'టీఎస్‌పీఎస్సీలో 15 పేపర్లు లీకైతే 6 పేపర్లను రద్దుచేస్తారా? ఈ కేసులో కీలక నిందితులు ఇద్దరేనా? డ్రగ్స్ కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులాగే టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీక్ కేసునూ సిట్ నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తోంది. ఒక్క పేపర్ లీకైతేనే బయటికి పొక్కే విషయం 15 పేపర్లు లీక్ అయ్యేదాకా బయటకు రాలేదంటే ఇందులో ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేదంటారా?' అని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల అనుమానం వ్యక్తం చేశారు.ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంత జరిగినా బోర్డును ప్రక్షాళన చేయులేదంటే ఇంకా కొలువులు అమ్ముకునే ఉద్దేశం మీకుందా? అని ప్రశ్నించారు. ప్రమేయంలేనప్పుడు సీబీఐ దర్యాప్తునకు ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. నిరుద్యోగుల కోసమే టీ-సేవ్ ఫోరం ఏర్పడిందని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకు పార్టీలకు అతీతంగా అది పోరాడుతుందని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 17న ఇందిరాపార్కు వద్ద జరిగే నిరహార దీక్షకు పెద్దఎత్తున తరలిరావాలని నిరుద్యోగులకు ఆమె పిలుపునిచ్చారు.

సంపాదకీయం


మళ్లీ 'ఉరే'నియం...

ఊరందరిదీ ఒక దారైతే.. ఉలిపికట్టెది మరో దారన్నట్టు కడు విచిత్రంగా, వింతగా ప్రవర్తించటంలో కాషాయ నేతలు దిట్టలు. అసలు విషయాన్ని పక్కదోవ పట్టించటంలో వారు సిద్ధహస్తులు. పాత సమాధులన్నింటినీ తవ్వాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

> కన్నతల్లిలా కాపాడుతున్న అడవి తల్లి నుంచి తమను దూరం చేసేందుకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారంటూ వారు ఆందోళన చెందారు. ఇదే సమయంలో వామపక్షాలు, ప్రజా, సామాజిక సంఘాలు వారికి మద్దతుగా నిలిచాయి. ఇంకోవైపు యురేనియం తవ్వకాలు జరిపితే నల్లమలతోపాటు చుట్టుపక్కల జిల్లాలైన నల్లగొండ, మహబూబ్‌నగర్ ఎడారులవుతాయంటూ పర్యావరణ, అటవీ నిపుణులు హెచ్చరించారు.

ఇచ్చిన పిలుపు తరహాలో ఆ పార్టీకే చెందిన సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఇప్పుడో పాత అంశాన్ని కొంగొత్త తరహాలో పైకి తెచ్చి 'వారేవ్వా...' అనిపించారు. అదే నల్లమలలో యురేనియం తవ్వకాలు. అక్కడ ఆ ఖనిజాన్ని తవ్వటం, తద్వారా ఒక ఫ్యాక్టరీని ఏర్పాటు చేయటం వల్ల వేలాది మంది గిరిజన బిడ్డలకు ఉపాధి కల్పించొచ్చన్నది ఆయన గారి ఉవాచ. దీనికి రాష్ట్ర ప్రభుత్వం మోకాలడ్డుతున్నదంటూ ఆ ఎంపీ గారి ఆవేదన. లోతుల్లోకి పోకుండా కేవలం పైపైన, పలచ పలచగా మాత్రమే దీన్ని చూస్తే మనం తప్పులో కాలేసినట్టే.

వాస్తవానికి గత రెండు, మూడేండ్ల క్రితం నల్లమలలో యురేనియం తవ్వకాల అంశం ప్రస్తావనకొచ్చినప్పుడు అక్కడి ప్రజల్లో, ముఖ్యంగా ఆదివాసీల్లో తీవ్ర అలజడి రేగింది. కన్నతల్లిలా కాపాడుతున్న అడవి తల్లి నుంచి తమను దూరం చేసేందుకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారంటూ వారు ఆందోళన చెందారు. ఇదే సమయంలో వామపక్షాలు, ప్రజా, సామాజిక సంఘాలు వారికి మద్దతుగా నిలిచాయి. ఇంకోవైపు యురేనియం తవ్వకాలు జరిపితే నల్లమలతోపాటు చుట్టుపక్కల జిల్లాలైన నల్లగొండ, మహబూబ్‌నగర్ ఎడారులవుతాయంటూ పర్యావరణ, అటవీ నిపుణులు హెచ్చరించారు.



కృష్ణా జలాలు తీవ్రంగా కలుషితమవుతాయనీ, ఫలితంగా హైదరాబాద్‌కు సరఫరా అయ్యే మంచి నీరు సైతం విషతుల్యమవుతుందంటూ హెచ్చరించారు. మొత్తంగా యురేనియం తవ్వకాలు అడవి బిడ్డలకు ఉరేస్తాయనీ, రాష్ట్రానికి తీవ్ర నష్టం చేకూరుస్తాయనే ప్రమాద సంకేతాలను వారు ఇచ్చారు. అయితే కేంద్రం చేపట్టిన ప్రయోగాత్మక తవ్వకాలపై మొదట మౌనం దాల్చిన రాష్ట్ర ప్రభుత్వం... వాటిని ఖండించకపోవటం గమనార్హం. ఆ తర్వాత అన్ని వైపుల నుంచి విమర్శలు వెల్లువెత్తటంతో అనివార్యంగా 'తవ్వకాలొద్దు...' అంటూ బీఆర్ఎస్ సర్కారు స్పందించింది. మరోవైపు కేంద్రం చర్యలను వ్యతిరేకిస్తూ ఆందోళనలు పెరిగాయి. అవి అంతకంతకూ తీవ్రతరమవుతుండటంతో మోడీ సర్కార్ వెనక్కి తగ్గింది. యురేనియం తవ్వకాలు, సంబంధిత ప్రయోగాలు అప్పటికి ఆగిపోయాయి.

కానీ ఇప్పుడు బీజేపీ ఎంపీ నోట మరోసారి యురేనియం తవ్వకాల మాట ప్రస్తావనకు రావటం గమనార్హం. అంటే రాష్ట్రానికి 'ఉరేసే' చర్యలను ఆ పార్టీ గానీ, కేంద్రంగానీ పక్కకు పెట్టలేదన్నమాట. వారి మనసుల్లో ఇంకా యురేనియం తవ్వాలి.. దాన్ని కార్పొరేట్ గద్దలకు కట్టబెట్టాలనే ఆలోచన దాగుండటం అత్యంత ఆందోళనకరం. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది రోజులుగా విశాఖ స్టీల్ ప్లాంటుకు గనుల కేటాయింపు, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం తదితరాంశాలను తెరపైకి తెచ్చింది. బీఆర్ఎస్ నేతలు ఏ అవసరాల కోసం ఆ అంశాన్ని చర్చనీయాంశం చేసినప్పటికీ వాటి వల్ల తెలుగు రాష్ట్రాలకు లాభమే గానీ నష్టం లేదు. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు, బయ్యారం స్టీల్ ప్లాంట్‌పై సమాధానం చెప్పని కేంద్రం, బీజేపీ... రాష్ట్రంలోని ఆ పార్టీ నేతలను ఉసిగొల్పి సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నది. అందులో భాగంగానే లక్ష్మణ్ నోటి నుంచి యురేనియం మాట బయటకొచ్చింది.

ఈ క్రమంలో గతంలో మాదిరిగానే మరోసారి 'ఉరేనియం' మాటలను, కేంద్రం చర్యలను ఎక్కడికక్కడ తుంచేయాలి. ఈ అంశంపై విస్తృత చర్చలు నిర్వహించాలి. నల్లమలపై బీజేపీ పడగ నీడ, దాని వల్ల జరిగే నష్టాలను ప్రజా బాహుళ్యంలోకి తీసుకెళ్లాలి. అలాంటి చర్యలకు వ్యతిరేకంగా విస్తృత ఉద్యమాలను నిర్వహించాలి. అప్పుడే అలాంటి ఆలోచనల నుంచి కేంద్రం వెనక్కి తగ్గుతుంది.

జలియన్ వాలాబాగ్ రోజులు మళ్లొచ్చాయి...

> కాలం మారింది. విధానాలు, పద్ధతుల్లో కూడా కనీసం రూపంలోనైనా చాలా మార్పులు వచ్చాయి. నేడు బీజేపీ పాలన గత ప్రభుత్వ పాలనలో ఉన్న అనేక నిరంకుశ పోకడలను, నియంతృత్వ పద్ధతులను పరాకాష్టకు తీసుకువచ్చింది. రౌలట్ చట్టాన్ని తలదన్నే హింసాత్మక చట్టాలు పదేపదే అమలులోకి వస్తున్నాయి. 1975 ఎమర్జెన్సీ కాలం నాటి నిర్బంధానికి వంద రెట్లు ఎక్కువ నిర్బంధం అమలు చేయబడుతున్నది. ప్రభుత్వాన్ని విమర్శించారన్న కక్షతో అనేకమంది సామాజిక కార్యకర్తలు, రచయితలు, కవులు, వ్యంగ వ్యాఖ్యాతలు చివరికి కార్టూనిస్టులను కూడా జైళ్లలో కుక్కుతున్నారు.



ఆర్. రఘు

జలియన్ వాలాబాగ్ మారణ కాండకు వందేళ్లు దాటాయి. బ్రిటిషు పాలన పోయి భారతీయుల పాలన వచ్చి 75సంవత్సరములు ముగిసింది. బీజేపీ "అమృతకాలం"లో ప్రవేశించాం. ఈ 75సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రని తులనాత్మకంగా వర్గదృష్టితో పరిశీలిస్తే బ్రిటిషు సామ్రాజ్యవాదుల పాలనకు, నేటి పెట్టుబడిదారీ భూస్వామ్య పాలనకు పదే పదే పోలికలు కనపడుతూ ఉంటాయి. మరీ ముఖ్యంగా ఆర్థిక సంక్షోభం తీవ్రమైనప్పుడు, అది రాజకీయాలలో ప్రతిఫలించేకొద్దీ నిర్బంధం, నిరంకుశత్వం పెచ్చరిల్లుతాయి. సాధారణ పార్లమెంటరీ ప్రజాస్వామ్య హక్కులను కూడా సహించలేని అసహన ఆలోచనలకు పాలకవర్గాలు నెట్టబడుతూ ఉంటాయి. ఇది ప్రస్తుత బీజేపీ కేంద్ర పాలనలో మరింత తేటతెల్లమవుతున్న సత్యం. నిజానికి గతంలో కాంగ్రెస్ తన ఏకఛత్ర పాలనకు ముప్పువచ్చినప్పుడు 1975లో ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితిని విధించారు. అనేక నల్లచట్టాలు అమలులోకి వచ్చాయి. మరి 2014లో ప్రారంభమైన బీజేపీ పాలన మరింత క్రూరంగా, అమానుషంగా తయారైంది. తమకి, తమ నాయకులకు ముప్పు వచ్చినప్పుడు మాత్రమే బూర్జువా ప్రతిపక్ష పార్టీలు నిర్బంధంపై మాట్లాడు తున్నాయి. అధికారంలో ఉన్న బూర్జువా పార్టీలు ఈ విషయంలో దాదాపుగా ఒకే రకంగా ప్రవర్తించడం అనేక రాష్ట్రాలలో ఈ రోజు మనం చూస్తున్నాం. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం అప్రజాస్వామికంగాను, అభివృద్ధి నిరోధకంగానూ చిత్రించడం సర్వసాధారణం అయిపోయింది. ఈ నేపథ్యంలో జలియన్ వాలాబాగ్ మారణ హోమాన్ని, అందుకు కారణాలను, తదనంతర పరిస్థితిని, వీటన్నింటిలో నాటి, నేటి భారత బూర్జువా, భూస్వామ్య వర్గాల ప్రతినిధుల పాలన గురించి చర్చించుకుందాం.

జలియన్ వాలాబాగ్ ఘోరకలి

అది 1919 ఏప్రిల్ 13వ తేదీ. నాటి పంజాబ్‌లోని ప్రముఖ నగరమైన అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్ మైదానంలో 20 వేల మందితో గాంధీజీ ఇచ్చిన పిలుపును అందుకొని శాంతియుతంగా సభ మొదలైంది. ఆ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్‌లూ లను ముందురోజే అరెస్టు చేసి దూర ప్రాంతాలకు తరలించేశారు. దీంతో సభలో ఉద్రిక్తత నెలకొంది. అందుకోసమే కాసుకు కూర్చున్న బ్రిటిష్ అధికారి జనరల్ డయ్యర్ 90మంది పోలీసులతో వచ్చి ఆ స్థలానికున్న ఏకైక ద్వారాన్ని మూసివేసి 1650 బుల్లెట్లు కురిపించాడు. 1200మంది చనిపోవడం, వేలమంది తీవ్రంగా గాయపడటం జరిగింది. ఎందుకు ఇంత భయానకమైన నిర్ణయానికి డయ్యర్ వెళ్లాడు? వాస్తవానికి డయ్యర్ ఒక్కడిదే ఈ నిర్ణయం కాదు. నాటి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు తీసుకువచ్చిన అనేక ఘటనలు బ్రిటిషు పాలకులను ఉక్కిరి బిక్కిరి చేశాయి. అందులో ముఖ్యమైనది ప్రపంచవ్యాపితంగా వలస వాదానికి వ్యతిరేకంగా పెల్లుబికిన విముక్తి పోరాటాలు. వాటి మధ్య సంఘీభావం, సారూప్యత. ఈ క్రమంలోనే మన దేశంలోనే కాక కెనడా, జర్మనీ, సింగపూర్, ఇంగ్లండ్ వంటి దేశాలలో భారతీయ విప్లవ గ్రూపులు పుట్టుకు వచ్చాయి. 1914 నుంచి మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. జర్మన్ రాజధాని బెర్లిన్‌లో ఎయిడ్ ఇండియా కమిటీ స్థాపించబడింది. ఆఫ్ఘనిస్తాన్‌లో తాత్కాలిక విప్లవ ప్రభుత్వం 1915లో పురుడు పోసుకుంది. శాన్‌ఫ్రాన్సిస్కోలో గదర్ (విప్లవ) పార్టీ 1913లో ఏర్పడింది. దేశంలో కూడా కార్మికవర్గ పోరాటాలు ప్రారంభ మయ్యాయి. కార్మికోద్యమం 'సంఘటిత దశ'లోకి ప్రవేశించింది. వీటన్నింటికీ తలమానికంగా యావత్తు పెట్టుబడిదారీ ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తూ 1917లో సాగిన రష్యన్ కార్మికవర్గ మహా విప్లవం. ఈ రష్యన్ విప్లవ ప్రభావం స్వాతంత్ర్యోద్యమం మీద, ముఖ్యంగా





కార్మికవర్గ నాయకుల మీద పడుతున్నది. ఇది అత్యంత ప్రమాదకరమని బ్రిటీషు ప్రభుత్వం భావించింది.

మొదటి ప్రపంచ యుద్ధంలో విజయం సాధించినప్పటికీ ఇంగ్లండు ఆర్థికంగా తీవ్రమైన సంక్షోభంలోకి కూరుకుపోయింది. యుద్ధం జరిగేటప్పుడు కాంగ్రెస్ నుండి విడివడి హోమ్‌రూల్ సంస్థ ప్రారంభించిన అనీబిసెంట్, బాలగంగాధర తిలక్‌లు యుద్ధానికి భారతీయులను సైనికులుగా పంపిస్తామని, తమకు కనీసం కెనడా, ఆస్ట్రేలియాలో మాదిరిగా ఏదో ఒకస్థాయిలో స్వపరిపాలనకు అవకాశం కలుగజేయమని విన్నవించారు. కాని యుద్ధానంతరం బ్రిటిషు ప్రభుత్వం ఒక పక్క కొన్ని పాలనా సంస్కరణలు (1919 ఇండియన్ యాక్ట్) ప్రకటిస్తూనే మరో ప్రక్క స్వాతంత్ర్యోద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రారంభించింది. అందుకు అనుగుణంగా 1919లో రౌలట్ చట్టం ప్రవేశపెట్టారు. భారత దేశంలో విప్లవోద్యమానికి సంబంధించిన "నేరపూరితమైన కుట్రల" యొక్క స్వభావాన్ని, విస్తృతిని పరిశోధించి నివేదించడం అనే కర్తవ్యం ఈ రౌలట్ చట్టంలోని సారాంశం. దీనిపై పంజాబ్‌లో ముఖ్యంగా అమృత్‌సర్, పక్కనే ఉన్న లాహోర్ నగరాలలో ప్రజలు వేల సంఖ్యలో నిరసన కార్యక్రమాలకు దిగారు. పరిస్థితిని అర్థం చేసుకున్న గాంధీజీ సత్యాగ్రహ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెలలో ఒకరోజు సమ్మెకు కూడా పిలుపు ఇవ్వడం జరిగింది. బ్రిటిషు ప్రభుత్వం అగ్గిమీద గుగ్గిలమైంది. గాంధీజీని పంజాబ్ వెళ్లరాదని, వెళితే అరెస్టు చేస్తామని ఆర్డర్లు విడుదల అయ్యాయి. పంజాబ్ ఉన్నతాధికారి జనరల్ డయ్యర్ గాంధీజీని బర్మాకి పంపాలని ప్రకటించాడు. ఈ నేపథ్యంలో సత్యపాల్, కిచ్‌లూ లను నిర్బంధించి అజ్ఞాత ప్రదేశానికి తరలించడం పెద్ద అలజడి లేపింది. రౌలట్ చట్టం పుణ్యమా అని పంజాబ్ ప్రాంతం అగ్నిగుండంగా మారింది. దీంతో రెచ్చిపోయిన డయ్యర్ ఉద్దేశపూర్వకంగానే "పంజాబ్‌కే గాదు యావత్ దేశానికే హెచ్చరిక చేయడానికే అన్నట్లు..." మారణకాండ సృష్టించాడు. అదే జలియన్ వాలాబాగ్!


స్వతంత్ర భారత పాలకులు ఇప్పటివరకు బ్రిటిషు ప్రభుత్వాన్ని మన దేశానికి క్షమాపణ చెప్పాలని నిలదీసిందీ లేదు. నిజానికి కొన్ని విషయాలు ప్రస్తుతం అప్రస్తుతం అయినా ఆశ్చర్యం కలిగిస్తాయి. గాంధీజీ 1919 ఏప్రిల్ 18వ తేదీన అంటే మారణకాండ జరిగిన 5వ రోజున తన సత్యాగ్రహాన్ని అర్థంతరంగా విరమిస్తూ "సత్యాగ్రహం గురించి అర్థం కాని వాళ్ల చేతుల్లో దీన్ని పెట్టి హిమాలయ పర్వతమంత తప్పు చేశానని" ప్రకటించాడు. జలియన్ వాలాబాగ్ మారణకాండకు నిరసనగా రవీంద్రుడు తనకి బ్రిటిషు ప్రభుత్వం ఇచ్చిన అత్యున్నత బిరుదు "నైట్‌హుడ్ ఆఫ్ ఇండియా"ను త్యజిస్తూ ప్రకటించాడు. గాంధీజీ కూడా బ్రిటీషు ప్రభుత్వం తనకిచ్చిన "కైజర్ ఎ హింద్" బిరుదును త్యజించాడు. కాని మరో ప్రక్క మారణకాండ జరిగిన మరుక్షణం నుండి నాటి పంజాబ్ ప్రాంతం అయిన అమృత్‌సర్, గుర్జన్‌వాలా, లాహోర్ (ప్రస్తుతం పాకిస్తాన్‌లోని నగరం) లలో గొప్ప తిరుగుబాట్లు ప్రారంభం అయ్యాయి. అందులో ప్రధానంగా రైతాంగం వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చారు. విద్యార్థులు సమ్మెలు ప్రారంభించారు. బ్రిటిషు ప్రభుత్వం గడగడలాడింది. నాటి ఉన్నతాధికారుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలని బట్టి చూస్తే 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం లాంటి పరిస్థితులు వస్తున్నాయని, సాయుధ తిరుగుబాట్లకు ప్రజలు సిద్ధపడుతున్నారని, మరీ ముఖ్యంగా హిందూ ముస్లింల ఐక్యత బలంగా ముందుకు వస్తున్నదని, వీటిపై వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారని అర్థం అవుతుంది. ఈ ప్రాంతంలోనే మార్షల్ లా పేరిట 18మందిని ఉరితీయడం, 23మంది నాయకులని ప్రవాసానికి పంపటం, 1229మందికి యావజ్జీవ కారాగార శిక్షలు విధించడం జరిగింది. జలియన్ వాలాబాగ్ మారణకాండ ముందు, ఆ తరువాత ఘటనలు పరిశీలిస్తే స్వాతంత్ర్యోద్యమం, అందులో ప్రజల సమరశీలత దాన్ని భరించలేని నాటి పాలకుల నిరంకుశ వైఖరి కళ్లకు కట్టినట్లు కనపడుతున్నది. అందువలన నేడు అసామాన్యంగా పెరుగుతున్న నిర్బంధం ప్రజా ఉద్యమాలను సహించలేని నేటి పాలకుల నియంతృత్వ పోకడలను అర్థం చేసుకోవడానికి జలియన్ వాలాబాగ్ ఉజ్వల చరిత్ర మనకెంతో దోహదపడుతుంది. పాలకుల రంగు, జాతి కన్నా వారి వర్గ ప్రయోజనాలు ఎంత తీక్షణంగా ఉంటాయో, వాటిని తిప్పికొట్టడానికి జన బాహుళ్యాన్ని ప్రజా పోరాటాలలోకి తీసుకురావలసిన ఆవశ్యకత ఏమిటో మనం అర్థం చేసుకోవాలి.

ఆ రోజులే గుర్తొస్తున్నాయి...

కాలం మారింది. విధానాలు, పద్ధతుల్లో కూడా కనీసం రూపంలోనైనా చాలా మార్పులు వచ్చాయి. నేడు బీజేపీ పాలన గత ప్రభుత్వ పాలనలో ఉన్న అనేక నిరంకుశ పోకడలను, నియంతృత్వ పద్ధతులను పరాకాష్టకు తీసుకువచ్చింది. రౌలట్ చట్టాన్ని తలదన్నే హింసాత్మక చట్టాలు పదేపదే అమలులోకి వస్తున్నాయి. 1975 ఎమర్జెన్సీ కాలం నాటి నిర్బంధానికి వంద రెట్లు ఎక్కువ నిర్బంధం అమలు చేయబడుతున్నది. ప్రభుత్వాన్ని విమర్శించారన్న కక్షతో అనేకమంది సామాజిక కార్యకర్తలు, రచయితలు, కవులు, వ్యంగ వ్యాఖ్యాతలు చివరికి కార్టూనిస్టులను కూడా జైళ్లలో కుక్కుతున్నారు. అనేకమంది మేధావుల పుస్తక పరిచయాలను, పుస్తకావిష్కరణలను సైతం కేంద్ర ప్రభుత్వం అర్థంతరంగా నిలిపివేస్తున్నది. ఆర్ఎస్ఎస్ (హిందుత్వ శక్తులు) కార్యకర్తలు నిస్సిగ్గుగా నిలబడి అల్లర్లు సృష్టిస్తున్నారు. 'ఉపా చట్టం' ఎన్ఐఎ అరెస్టులు అడ్డూ అదుపు లేకుండా సాగుతున్నాయి. ప్రభుత్వ ఉన్నతాధికారులకే కాకుండా ఈ జాడ్యం ఉన్నత న్యాయస్థానాలకు కూడా ఎగబాకింది.

అందువలన ఈ నేపథ్యంలో జలియన్ వాలాబాగ్ మారణకాండనే కాకుండా అందుకు కారణమైన రౌలట్ చట్టం, దాని వెనకాల ఉన్న నాటి వలస పాలకుల ఆక్రోశం, దానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమం ఒక ప్రజా ఉద్యమంగా మారిన తీరు అన్నింటిని కలగలిపి మనం అర్థం చేసుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని, వాక్‌స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడేశక్తి అందుకు పీడిత వర్గాలను కలుపుకురాగల శక్తి కార్మికవర్గానికే ఉంది. దానికి ప్రాతినిధ్యం వహించే కమ్యూనిస్టుపార్టీకి మాత్రమే ఉంటుంది. ఇది చరిత్ర నేర్పేపాఠం.

సెల్: 9490098422



నిలదీత

అడుగు ముందుకేయడం
విజయం, కానీ
అన్ని అడుగులై ఆకాశానికి ఎదగడం
ఎవరితరం!

నీ చూపుడు వేలు
ఇంకా మావైపుకే చూపిస్తోంది
నడకలో, నడతలో
ఏదో అపసవ్యం
పసికడుతోంది.

వంకర టింకర రీతులు
ఉచ్ఛనీచా చూపులు
వివక్షలూ విద్వేషాలూ
కల్మషాల కాలువలూ
కంపును తెగ
నింపుతూనేవున్నాయి.

ఎంత మురికిని ఎత్తిపోసినా
మనసుమురికి శుభ్రమవుతలే
అందుకేనేమో నువ్వు మా
నగరం నడిబొడ్డులోకొచ్చి మరీ
నిలబడి నిలదీస్తున్నావ్

తలలెత్తలేని మా అశక్తకు
శక్తిని నింపే నీ ప్రయత్నం
ప్రతిమలా ప్రత్యక్షమైంది.

ఇప్పుడు నిన్ను చూస్తే చాలు
మా గుండెతో పాటు
తలల్నీ ఎత్తి నడుస్తాము.

- ఆనంద

ప్రజాస్వామ్య విలువలపై అంబేద్కర్ ఆలోచనలు



భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ కూలితే మొట్ట మొదటి బాధితులు దళితులు, మైనారిటీ, అణగారిన వర్గాలు. వీళ్ళ నిశ్శబ్దం సామాజిక వ్యవస్థలపై రాజ్య ప్రభావాన్ని చాల నగ్నంగా మన కళ్ళ ముందుకు ఆవిష్కరిస్తుంది. ఇది వారి నిశ్శబ్దం లాగా చూడకుండా రాజ్యం వారిని ఎలా సైలెన్సింగ్ చేస్తుందో చూడాలి.

ఈ విషయం పైన ఇంకొంచెం లోతుగా మరి ముఖ్యంగా డాక్టర్ అంబేద్కర్ గారి ఆలోచనలతో విశ్లేషించాలి. రాజకీయ ప్రజాస్వామ్య, సామాజిక ఉద్యమాల విజయానికి అవసరమైన పరిస్థితుల దృష్టికోణంలో నుంచి ఆలోచించాలి. డాక్టర్ అంబేద్కర్ దృష్టిలో, ప్రజాస్వామ్యం అంటే ఒక రూపం, ఒక పద్ధతి, నెత్తురు చుక్క పడకుండా ప్రజల జీవితాలలోని సామాజిక, ఆర్థిక అంశాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చే వ్యవస్థ. అలాగే, ప్రజాస్వామ్య విలువలను సామాజిక సంబంధాలలో మాత్రమే వెతకాలనీ, అదొక జీవనవిధానం అంటారు, అది ప్రజలను, సమాజాన్ని కలిపి ఉంచే వ్యవస్థ అని కూడా అంటారు.

ప్రజాస్వామ్యాన్ని నిర్వచించడమే కాకుండా అది అనేక చిక్కులు నుండి అధిగమించడానికి గల ఉపకరణాలను అందిస్తుందని అంబేద్కర్ ఆలోచించారు. ప్రజాస్వామ్య దృక్కోణం ఎల్లప్పుడు సామాజిక ధోరణిలో ఉండాలని, రాజకీయ కోణంలో చూడకూడదని వారు అభిప్రాయపడ్డారు. సోదరభావం, సమూహ భావం వంటివి మాత్రమే సామాజిక సంబంధాలను గట్టిపరుస్తాయి. అంబేద్కర్ గారి అభిప్రాయంలో రక్తపు చుక్క రాలకుండా విప్లవాత్మకమైన మార్పులు రావాలంటే అవి సామాజిక సంబంధాలలో మాత్రమే రావాలి.

అయితే ఇప్పటివరకు భారత ప్రజాస్వామ్య ప్రయాణం అంత సాఫీగా, సులభంగా ఏమిజరగలేదు. ఎమర్జెన్సీ, సిక్కుల ఊచకోత, గోద్రా అల్లర్లు, అసంఖ్యాకమైన కుల దౌర్జన్యాలు వంటి అనేక సవాళ్లను అది ఎదుర్కొంది. భారత దేశ స్వతంత్ర, ప్రజాస్వామ్య ఫలాలను భారతీయ జనాభాలో ఎక్కువ శాతం అనుభవించ లేదు. నీరు, విద్య, ఆరోగ్యం వంటి కనీస సౌకర్యాలు ఇప్పటికీ వారికి అందుబాటులోలేని పరిస్థితి. ఇటీవల కోవిడ్ ఆ సంక్షోభ వైఫల్యాన్ని చూపింది.



డాక్టర్ సతీష్ చెన్నూరు

ప్రజాస్వామ్యంలో సవాళ్ల, పరిమితులు, వైఫల్యాల గురించి, సెప్టెంబర్ 1943లో ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ వర్కర్స్ స్టడీ క్యాంపులో ప్రసంగిస్తూ డాక్టర్ అంబేద్కర్ "పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనేది వంశపారంపర్య పాలిత వర్గం, వంశపారంపర్య పాలక వర్గం" మధ్య ఉన్న సైద్ధాంతిక విభజన, ఆ విభజన క్రమంగా జఠిలంచేసి పాలిత వర్గాలు అనుసరించేలా చేశారు. ఇప్పుడున్న రూపంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పేదలకు గాని, కార్మిక వర్గం లేదా అణగారిన వర్గాలకు గాని పనికిరాదని కూడా ఆయన అన్నారు. ఒకవేళ అది విజయవంతం అవ్వాలంటే ఈ కులాలు, కార్మిక వర్గాలు ప్రభుత్వంలో క్రియాశీలమైన బాధ్యత పోషించాలి. రెండవది పెట్టుబడిదారీ, మత తత్వ పార్టీలతో దూరంగా ఉండాలని కూడా ఆయన సూచించారు. అలా జరగక, ఒకవేళ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమైతే, అది తిరుగుబాటు, అరాచకం, మతతత్వానికి దారి తీస్తుంది అని అన్నారు. అయితే ఒక విజయవంతమైన ప్రజాస్వామ్యానికి ఎటువంటి పరిస్థితులు అవసరం? ఆ పరిస్థితులను డాక్టర్ అంబేద్కర్ ఆర్థిక, సామాజిక నిర్మాణంలో చూశారు. ప్రతి ఒక్కరికి రాజకీయ భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులు ఉండటం. మరో మాటలో చెప్పాలంటే, రాజకీయ ప్రజాస్వామ్యం విజయం సాధించాలంటే సామాజిక, ఆర్థిక స్వేచ్ఛలలో స్వతంత్రం సంపాదించడం.

సామాజిక న్యాయం అనే మౌలిక సూత్రాల పైన సామాజిక ప్రజాస్వామ్యం ముడిపడి ఉంటుంది. న్యాయం ఎల్లప్పుడూ 1.సమానత్వంతో కూడిన ఆలోచనలు, 2. నియమాలు, నిబంధనలు, 3.హక్కులకు సంబంధించిన విలువలతో ముడిపడి ఉంటుంది. డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయ భావనలో సమానత్వానికి ప్రధాన స్థానం ఉంది. స్వేచ్ఛ, స్వతంత్ర, సౌభ్రాతృత్వం అనేవి సమానత్వపు ఉన్నత భావనలు. అయితే భారతీయ కుల వ్యవస్థ వీటిని దళితులకు నిరాకరించింది. క్లుప్తంగా సామాజిక ప్రజాస్వామ్యం అంటే సమానత్వం, సౌభ్రాతృత్వం ఆధారంగా ఏర్పడిన సామాజిక సంబంధాలు తప్ప మరేమీ కాదు.

సామాజిక సంబంధాలను విధానాల రూపంలో చూడాలనుకుంటే ముందుగా మనకు తట్టేవి రిజర్వేషన్లు, గ్రామీణ హామీ చట్టం, వెనుకబడిన వర్గాలకు పథకాలు వంటివే అయితే 1990ల నుంచి నయా-ఉదారీకరణ వలన, కనీస అవసరాలు (కూడు, గూడు, బట్ట) తీర్చడంలో రాజ్యం వెనకడుగు వేయడం మూలాన ఈ విధానం పక్కదారి పట్టింది. అవి చివరకు ప్రణాళికా సంఘాన్ని చంపే వరకు వచ్చింది. 1990ల తర్వాత మార్కెట్టుపైన ప్రయివేటు రంగం ఎక్కువ నియంత్రణను కలిగి ఉందని, అందువలన ప్రణాళికలకు ఇక కమిషన్ అనవసరమని, దాన్ని ఉపసంహరించి దానిబదులుగా నీతి అయోగ్ తెచ్చారు. అయితే ప్రయివేటీకరణ లేదా ప్రయివేటు ప్రాముఖ్యత పెరుగుతున్న తరుణంలోనే ప్రణాళికా సంఘం అవసరం ఎంతైనా ఉంది.

> డాక్టర్ అంబేద్కర్ ఆర్థిక విధానం మార్క్సిస్టు ఆలోచనా ధోరణి అయిన శాసన-రాజ్య సోషలిజంకు ప్రత్యామ్నాయ ఆర్థిక విధానం. ఆయన విధానంలో రాజ్యాంగం ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలా అయితే శాసనసభ గాని, కార్యనిర్వాహక వ్యవస్థగానీ రాజ్యాంగాన్ని మార్చలేవు. ఈ విధంగా ప్రజాస్వామ్యంలో సోషలిజానికి స్థిరత్వం సాధించవచ్చు, నియంతృత్వాన్ని నివారించవచ్చు. నిశితంగా పరిశీలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరులో కొన్ని వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయి, అలాగే అవి ంప్రజాస్వామ్య విలువలను అస్థిరపరచనూ గలుగుతాయి. అవి కుల వ్యవస్థ, భాష, మతం.

మరి ఆర్థిక ప్రజాస్వామ్యం గురించి ప్రశ్న వచ్చినప్పుడు డాక్టర్ అంబేద్కర్ ఒక నిర్దిష్ట రకమైన సోషలిజం రూపంలో ప్రత్యామ్నాయ ఆర్థిక చట్రాన్ని ప్రతిపాదించాడు. అందులో కీలకమైన వ్యవసాయం, విద్య, వైద్యం, బీమా, రాజ్యం చేతిలో ఉండాలని మిగతా ప్రయివేటు వారి చేతులో పెట్టాలని సూచించారు. ఇప్పుడు మనం చూస్తున్నది అంబేద్కర్ ప్రతిపాదించిన సిద్ధాంతానికి పూర్తిగా విరుద్ధం. డాక్టర్ అంబేద్కర్ ఆర్థిక విధానం మార్క్సిస్టు ఆలోచనా ధోరణి అయిన శాసన-రాజ్య సోషలిజంకు ప్రత్యామ్నాయ ఆర్థిక విధానం. ఆయన విధానంలో రాజ్యాంగం ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలా అయితే శాసనసభ గాని, కార్యనిర్వాహక వ్యవస్థగానీ రాజ్యాంగాన్ని మార్చలేవు. ఈ విధంగా ప్రజాస్వామ్యంలో సోషలిజానికి స్థిరత్వం సాధించవచ్చు, నియంతృత్వాన్ని నివారించవచ్చు. నిశితంగా పరిశీలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరులో కొన్ని వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయి, అలాగే అవి ప్రజాస్వామ్య విలువలను అస్థిరపరచనూ గలుగుతాయి. అవి కుల వ్యవస్థ, భాష, మతం.

నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ స్వేచ్ఛ మరియు సౌభ్రాతృత్వంను నిరాకరిస్తుంది. హిందూ మత వ్యవస్థ యొక్క ముఖ్యమైన లక్షణం వేరు చేయడం, బహిష్కరించడం, అంటరాని వారిని చేయడం, ఇవి సామాజిక వ్యతిరేక స్ఫూర్తి చిహ్నాలు. ఈ వేరుచేయబడిన దళితులు ఇప్పటికి నీళ్ల కోసం, నీడ కోసం పోరాడుతూనే ఉన్నారు. మరోవైపు, రాజ్యం మాత్రం దాని రోజువారీ కార్యకలాపాలను రాజకీయాల చుట్టూ మాత్రమే తిప్పుతుంది, ఆ ప్రక్రియలో ఆర్థిక, సామాజిక పరమైన అంశాలు నిర్లక్ష్యం చేయబడతాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చంపే సామర్థ్యం కులానికి ఉందంటారు అంబేద్కర్. అలాగే దానికి ప్రజా ధార్మిక భావాన్ని నాశనం చేయగల సామర్థ్యం కూడా ఉందంటారు. ఉదాహరణకు ప్రతి వ్యక్తి తన కుల చట్రం లోపల మాత్రమే పని చేస్తాడు, అతను, ఆమె వారి కులానికి అత్యంత విధేయత చూపుతారు. వాక్కు నుండి రాతకు మారక ముందు, సాహిత్య విద్య మీద ఉన్న పట్టుతో, కొన్ని సామాజిక వర్గాలు (బ్రాహ్మణులు), వాటిని నియంత్రణ సాధనాలుగా ఉపయోగించాయి. 1. అధికారంలో ఉన్న వారికి (పరిపాలన, చట్టపరమైన, ఆర్థిక పరమైన ఖాతాలు, రికార్డ్ కీపింగ్) 2. వైదిక ఆచారాలపైన వారి పట్టు. ఈ రెండు, ఒకటి మెటీరియల్ మరొకటి సింబాలిక్ (ఆచారం). ఈ రెండింటితో వారు సమాజం పైన సామాజిక ఆధిపత్యాన్ని సాధించారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఆలోచనతో అంబేద్కర్ ఈ ఆధిపత్యాన్ని పంక్చర్ చేయడానికి ప్రయత్నం చేశారు. సాంస్కృతిక బహుళత్వం, రాజకీయ ప్రజాస్వామ్యం అలాగే సామాజిక భిన్నత్వం, రాజకీయాధికారం మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నించాడు. ఈ సందర్భంలోనే రాజ్యాంగం దృష్టి సారించాల్సిన రెండు అంశాలను అంబేద్కర్ తన 'రాష్ట్రాలు - మైనారిటీలు'లో వెలిబుచ్చారు. భాషా పరమైన రాష్ట్రాలు (ఒక భాష ఒక రాష్ట్రం) ఏర్పర్చడం వలన సామాజిక ఆధిపత్యం, రాజకీయ ప్రజాస్వామ్య చిక్కులను విడిపించవచ్చు, అలాగే దళితులు కూడా అభివృద్ధి ప్రక్రియలో పాల్గొనడం జరుగుతుంది, సమానత్వం, సమన్యాయం పొందగలుగుతారు.

కానీ అంబేద్కర్ ఆలోచనలు సరిగ్గా అర్థం చేసుకోకపోవడం వలన భాషాపరమైన బహుళత్వం, బహుభాషా తత్వాలకు అంతరాయం ఏర్పడి "చతుర్వర్ణ భాషలను" సృష్టించింది. (భీమా కోరెగావ్ కేసులో అరెస్ట్ అయిన హనీ బాబు ఉపయోగించిన పదం). చతుర్వర్ణ భాషలంటే-సంస్కృతం, హిందీ, షెడ్యూల్డ్ మరియు నాన్-షెడ్యూల్డ్ భాషలు. ఈ వర్గీకరణ వలన కొత్త చీలికలు, వైరుధ్యాలు బయటపడ్డాయి. దీని వలన మెజారిటీ, మైనార్టీ, ఆధిపత్య, సబార్డినేట్, ప్రివిలేజ్డ్, అండర్ ప్రివిలేజ్డ్ వంటి బైనరీ సృష్టించ బడ్డాయి. ఇంగ్లీష్ ఈ బైనరీ బయట ఉండి అంటరానిదిగా మారి అట్టడుగు వర్గాలకు అందుబాటులోకి వచ్చి భాషను ప్రజాస్వామీకరణ చేసింది.

75ఏండ్ల క్రితం భారతదేశ స్వాతంత్ర్యం మత ప్రాతిపదికన కాకపోయినా మతం ప్రధాన పాత్ర పోషించింది. 1976లో మాత్రమే సోషలిస్టు, సెక్యులర్ అనే పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చాం. మతపరమైన అసహనం దేశాన్ని సంక్షోభంలోకి నెట్టుతుంది, ఆ సంక్షోభం రాజ్యాంగపరమైన, ప్రజాస్వామ్య పరమైనదని అంబేద్కర్ అన్నారు. ఈ పరిమితులుకు జవాబులు అంబేద్కర్ బౌద్ధమతంలో వెతికారు. ఆయన బౌద్ధమతాన్ని ఫ్రెంచ్ విప్లవంతో పోల్చి చూశారు. బౌద్ధమతం దళితులకు ప్రజాస్వామ్యం, సామ్యవాదానికి గల మార్గాలను చూపగలదు అని అన్నారు.

భారతదేశంలో సామాజిక ప్రజాస్వామ్యాన్ని మాత్రమే గౌరవించాలని డాక్టర్ అంబేద్కర్ కోరారు. రాజకీయ ప్రజాస్వామ్యం విజయం సాధించాలంటే దాని పునాది సామాజిక ప్రజాస్వామ్య భావాలతో ఉందన్నారు. 26 జనవరి 1950న ప్రసంగిస్తూ అంబేద్కర్, "మనం వైరుధ్యాల జీవితంలోకి ప్రవేశించబోతున్నాం. రాజకీయాల్లో ఒక మనిషి, ఒక ఓటు, ఒక విలువ అనే సూత్రాన్ని పాటించాం, అయితే సామాజిక, ఆర్థిక నిర్మాణంలో ఒక మనిషి, ఒక విలువ అనే సూత్రాన్ని మాత్రమే పాటిస్తున్నాం" అని అన్నారు. ఈ వైరుధ్యాలను అధిగమించాలంటే దేశాన్ని మతాన్ని కన్నా గొప్పగా చూడాలని కోరారు. లేకపోతే మన స్వాతంత్రం ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. ఆయన ఆలోచనలు, విలువలు గౌరవించి పాటిస్తే సామాజిక ప్రజాస్వామ్య విలువలను పాటించినట్లవుతుంది.

(ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి)



వాస్తవ జీవితాలే ఆమె రచనలు

మహిళలు నేటికీ కొన్ని రంగాలలో రాణించడానికి పోరాడుతూనే ఉన్నారు. ఆ కాలం నుండి ఈ ఆధునిక కాలం వరకు సాధికారత కొరకు వారి పోరాటం సాగుతూనే ఉంది. గతంలో 'ఆడపిల్లలకు పెద్ద చదువులెందుకు, అక్షరం ముక్క తెలిస్తే చాలు' అనే వారు. అటువంటి రోజులలో ఓ రచయిత్రిగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్య్రం తర్వాత తెలుగు కథకుల్లో, నవలా కారుల్లో వాసిరెడ్డి సీతాదేవి ప్రముఖ పాత్ర వహించారు. తన రచనల ద్వారా స్త్రీలలో చైతన్యం తీసుకువచ్చారు. నేడు ఆమె వర్థంతి సందర్భంగా ఆమె పరిచయం నేటి మానవిలో...

గుంటూరు జిల్లా చేబ్రోలులో వాసిరెడ్డి రాఘవయ్య, రంగ నాయకమ్మలకు 1933 డిసెంబర్ 15న జన్మించారు వాసిరెడ్డి సీతాదేవి. చిన్నతనంలో తన చుట్టూ జరుగుతున్న సంఘటనలు ఈమెను ప్రభావితం చేశాయి. ఫ్యూడల్ కుటుంబంలో పుట్టి సాంప్రదాయాల మధ్య పెరిగారు. ఆనాటి స్త్రీలకు అసలు తాము వివక్షను ఎదుర్కొంటున్నామనే కనీస స్పృహ కూడా లేదు. స్త్రీ లంటే ఇలాగే వుండాలనే భావాలతో కుచించుకుపోయిన జీవి తాన్ని గడిపేవారు. వీటన్నింటినీ చూస్తూ పెరిగిన సీతాదేవి వివక్షను భరించలేకపోయేవారు. గ్రామంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు, గృహహింస, వివక్షను సూటిగా ప్రశ్నించే వారు. ఈ పురుషాధిక్య సమాజం స్త్రీని వంటింటి కుందేలుగా, కోర్కెలు తీర్చుకునే యంత్రంగా మార్చడాన్ని తట్టుకోలేక పోయారు. సొంత వ్యక్తిత్వంలేని స్త్రీ జీవితమంటే ఆమెకు అసహ్యం. నిత్యం హింసతో కూడుకున్న కుటుంబ జీవితమన్నా ఆమెకు గిట్టేది కాదు. అందుకే వివాహం జోలికి పోకుండా ఆ కాలంలోనే తన జీవితాన్ని తానే తీర్చిదిద్దుకున్న సాహసి సీతాదేవి.





ఆలోచింప జేస్తాయి

"సామాజిక సమస్యలనూ, జీవితాలనూ, వ్యథలనూ, గాథలనూ, ఆశలనూ, నిరాశలనూ, నిజాయితీతో, సృజనాత్మకంగానూ, కళాత్మకంగానూ చిత్రించినప్పుడు ఆ రచన పాఠకుల్ని ఆలోచింప చేస్తుంది. మనుషులు మారడం అంటే వారి ఆలోచనలు మారడమే" అనే వాసిరెడ్డి సీతాదేవి రచనలు నిత్య జీవితాలను, ఆ నాటి కాల పరిస్థితులను మహిళల మనోభావాలను చక్కగా చిత్రీకరిస్తాయి. జీవనదిలా ప్రవహించే భావనదిలో పాత్రలను పడవలుగా చేసుకొని సాహితీయాత్ర సాగించారు సీతాదేవి.



ప్రశ్నతోనే మొదలు

సీతాదేవి సాహితీ యాత్రను, జీవిత యాత్రను వేరు వేరుగా చూడలేము. "ప్రశ్న నుంచే నా జీవితం ప్రారంభమయింది. ప్రశ్న నుంచే నా సాహితీ జీవితం కూడా ప్రారంభమైంది" అంటారు ఆమె. ప్రశ్నల మీద ప్రశ్నలు వేసి తల్లిని విసిగించేవారు. ఆడ పిల్లలంటే అమ్మలాటలు, బొమ్మలాటలకు పరిమితమైన ఆ రోజు ల్లోనే మగపిల్లలతో గోళీలు ఆడేవారు. మగరాయుడులా ఆ గంతులేంటి అంటూ తనను శాసించినప్పుడల్లా అంతరాంత రాల్లో ఏదో తిరగబడుతున్నట్లె ఏడుస్తూ రాసుకునేవారు. కోనేట్లో ఆడవాళ్ళ శవాలే ఎందుకు తేల్తాయి, మగవాళ్ళ శవాలు ఎందుకు తేలవు అనే ప్రశ్నలు వేధించినప్పుడు రాసుకున్నారు. ఎప్పుడూ మగవాడే ఆడదాని జట్టుపట్టుకొని రోడ్డు మీదకు ఎందుకు ఈడుస్తాడు. అన్న ప్రశ్నకు జవాబు దొరికినప్పుడు మధనపడి రాశారు. తన చుట్టూ వున్న జీవితం గురించిన ప్రశ్నలు, తెలిసీ తెలియని సమాధానాలు తన మస్తిష్కమే కాగితంగా, తన ఆలోచనలే కలంగా రాసుకున్నారు.





ఎలాంటి ఆటంకం లేకుండా

ఈమె రచించిన మొదటి నవల 'జీవితం అంటే' (1950), మొదటి కథ 'సాంబయ్య పెళ్ళి' (1952). అప్పటి నుండి 1955 వరకు తన రచనలకు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగించారు. ఆరేండ్ల విరామం తర్వాత 1963లో ఓ ముక్కోణపు ప్రేమకథను తీసుకొని 1963లో 'అడవి మల్లె' నవలగా మలిచారు. ఆనాటి యువత మధ్య సాగే ప్రేమలు, ద్వేషాలు, ఆప్యాయతలను ఈ నవలలో చక్కగా చిత్రీకరించారు ఆమె. సుమారు 40 నవలల వరకు రచించారు. ఈమె రచించిన మరీచిక నవల ఓ చర్చకు దారితీసింది. విప్లవ భావాలు కలిగిన ఓ మహిళా పాత్రను ఇందులో చూపించదనే ఆరోపణతో అప్పటి ప్రభుత్వం ఈ నవలను నిషేధించింది.

కథా రచయితగా...

నవలా రచయితగా అద్భుతమైన రచనలు చేసిన సీతాదేవి కథలను కూడా అంతే చక్కగా రచించారు. కుటుంబ సంబంధాలు, మానవ సంబంధాలు, అభ్యుదయ భావాలు, సామాజిక విశ్లేషణలే కథా వస్తువులుగా సుమారు 100కు పైగా కథలను రాశారు. మహిళలను జీవితాలను అద్వితీయంగా చూపించారు. స్త్రీల పట్ల సమాజంలో రావాల్సిన మార్పు ఆమె కథల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే 'అతని కథ', 'మిస్టర్ ముకుందం', 'అమ్మమ్మ చెప్పని కథ', 'విభ్రమ' కథలు పాఠకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కండ్ల ముందు కనిపించే వ్యక్తులు, సమస్యలు అర్థం చేసుకుంటే వాటిని చక్కగా కథలుగా మార్చవచ్చని 'నా కథ రాయవూ'లో వివరంగా చెప్పారు.

అనుభవాలే అక్షరాలుగా

సీతాదేవి దృష్టిలో రచనలంటే ఏదో ఊహించి ఓ అందమైన ప్రపంచానికి అక్షరాల అద్దడం కాదు. మన చుట్టూ జరిగే జీవన పోరాటాలను, మన అనుభవాలను అక్షరాలుగా మలచడం. అది ఆమె రచనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఈమె చదివింది ఐదవ తరగతి వరకే అయినా ప్రైవేట్‌గా హిందీ ప్రచారక్, ప్రవీణ, సాహిత్య రత్నలో ఉత్తీర్ణులయ్యారు. నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి బి.ఎ., ఎమ్.ఎ. పూర్తిచేశారు.

అనువాదాలు

సమకాలీన సమాజాన్ని తీర్చిదిద్దే సామాజిక ఆర్థికాంశాలను తమ రచనలకు వస్తువుగా తీసుకుంటారామె. గ్రామీణ, పట్టణ జీవితాలను నిశితంగా పరిశీలిస్తూ, నేటి యువత, ఆయా పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ తమ రచనల ద్వారా వాటికి పరిష్కార మార్గాలను సూచించారు. వీరి నవలల్లో చాలా భాగం కన్నడం, హిందీ భాషల్లోకి అనువాదం పొందాయి. వీరు రాసిన 'మట్టిమనిషి', 'వైతరణి' నవలలను నేషనల్ బుక్ ట్రస్ట్ వారు 14 భాషల్లోకి అనువాదం చేయించి ప్రచురించారు. 'మృత్యుంజయుడు (1988) శివసాగర్ మిశ్ర రచించిన "అక్షత్" హిందీ నవలకు తెలుగు అనువాదం, 'మట్టిమనిషి' నవలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫైనల్ ఎం.ఎ విద్యార్థులకూ, "రాబందులు రామచిలుకలు' నవలను కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ విద్యార్థులకూ పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించాయి. అలాగే సీతాదేవి రచనల మీద అనేక విశ్వవిద్యాలయాల్లో పలువురు విద్యార్థులు పీహెచ్‌డీ, యం.ఫిల్ కోసం పరిశోధనలు చేశారు. చేస్తు న్నారు. ఆమె తన రచనలకు గాను ఎన్నో అవార్డులు కూడా పొందారు.

సినిమాలుగా...

సీతాదేవివి సుమారు 40 నవలలు, 10 కథా సంకలనాలు, 8 అనువాద పుస్తకాలు, 5 పిల్లల పుస్తకాలు వెలువడ్డాయి. ఈమె నవలల్లో కొన్ని తెలుగు సినిమాలుగా మరికొన్ని దూరదర్శన్ సీరియల్లుగా నిర్మించబడ్డాయి. సమత నవల ఆధారంగా 'ప్రజా నాయకుడు', 'ప్రతీకారం' నవలను 'మనస్సాక్షి' సినిమాగా, మానినీ మనసును ఆమె కథ సినిమాలుగా వచ్చాయి. 'మృగతృష్ణ' నవలను అదే పేరుతో సినిమాగా నిర్మించారు. ఈమె 1985, 1991 మధ్యకాలంలో ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యురాలిగా సేవలందించారు. సవిమర్శక వాస్తవికత నుండి సోషలిస్టు వాస్తవికత దిశలో రచనలు సాగించిన తెలుగు రచయిత్రులలో అగ్రశ్రేణి రచయిత్రిగా పేరు గాంచిన డా॥వాసిరెడ్డి సీతాదేవి 76 ఏండ్ల వయసులో ఆస్తమా వ్యాధికి చికిత్స పొందుతూ ఏప్రిల్, 13 2007లో హైదరాబాద్లో తుదిశ్వాస విడిచారు.

సాహిత్యం, రాజకీయం వేరు కాదు

"నేను మార్క్సిస్టును, రచయితకు మార్క్సిస్టు దృక్పథం లేకపోతే ఆ రచన అసంపూర్ణం, అపరిమితం అవుతుంది. సాహిత్యం, రాజకీయం నా దృష్టిలో వేరు వేరు కాదు. అందుచేతనే ఈ దేశంలో రచయితలు విధిగా రాజకీయాల్లో పాల్గొని తీరాలి" అంటారు సీతాదేవి. బాలభవన్ సంచాలకురాలిగా, యువతజన సర్వీసుల శాఖ ఉప సంచాలకురాలిగా పని చేసిన ఈమె నంది ఫిలిం అవార్డు, తెలుగు అడ్వైజరీ రిపోర్ట్, దూరదర్శన్ అడ్వైజరీ కమిటీ, ఆంధ్రప్రదేశ్ సాహితీ అకాడమీలో సభ్యులుగా సేవలసిందించారు. జవహర్ బాలభవన్ డైరెక్టరుగా పదవీ విరమణ చేశారు. 'ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో, ఒక లక్ష్యంతో ముందుకు సాగిపోయే స్త్రీని ఈ సమాజం గానీ, ఈ పురుషాధిక్యం కానీ ఏమీ చేయలేదు" అంటారు ఆమె.



- పాలపర్తి సంధ్యారాణి



కొన్ని సెట్టింగ్‌లు మార్చుకుంటే...

ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్ వాడకం రోజురోజుకూ పెరిగిపోతుంది. గతంలో ఫోన్ అంటే కేవలం మాట్లాడుకోవడానికి, మెసేజ్‌లు పంపుకోడానికి మాత్రమే అనుకునే జనం ఇప్పుడు ప్రతి అవసరానికి ఫోన్ తప్పనిసరైంది. ముఖ్యంగా కరోనా మహమ్మారి నేపథ్యంలో పెట్టిన లాక్‌డౌన్ కారణంగా స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగింది. పిల్లలకు కూడా ఆన్‌లైన్ క్లాసుల ట్రెండ్ అప్పుడే మొదలైంది. దీంతో పెద్దల నుంచి పిల్లల వరకూ స్మార్ట్ ఫోన్ వాడకం తప్పనిసరైంది. స్మార్ట్ ఫోన్ వాడకం వల్ల లాభాలు ఎన్ని ఉన్నాయో? నష్టాలు కూడా అలాగే ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. స్మార్ట్‌ఫోన్ ఎక్కువగా వినియోగిస్తే మెదడు ఆలోచించే స్థాయి తగ్గిపోతుందని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే ఎక్కువసేపు స్మార్ట్ ఫోన్ వినియోగిస్తే ముఖ్యంగా వయసుతో సంబంధంలేకుండా నిద్రలేమి సమస్య వేధిస్తుందని పేర్కొంటున్నారు. స్మార్ట్ ఫోన్ నుంచి వెలువడే కిరణాల వల్ల నిద్రలేమి సమస్య వస్తుందని చెబుతున్నారు. అందువల్ల మీరు వాడే ఫోన్లో కొన్ని సెట్టింగ్స్ మారిస్తే ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చని టెక్ నిపుణులు చెబుతున్నారు. స్మార్ట్ ఫోన్లో మార్చాల్సిన సెట్టింగ్స్ ఏంటో ఓ సారి తెలుసుకుందాం.

- ఫోన్ కాంతి ద్వారా వచ్చే నీలి కాంతి ఉద్గారాలు మీకు నిద్రపోయే సమయాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా శరీరంలో ఉత్పత్తయ్యే మెలటోనిన్ అనే హార్మోన్‌ను అడ్డుకోవడం వల్ల నిద్ర సామర్థ్యం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి ఆండ్రాయిడ్ 7.1 వెర్షన్ నుంచి నైట్ లైట్ అనే ఫీచర్‌ను పరిచయం చేశారు. ఇది మనం ఫోన్ వినియోగించే లొకేషన్ ఆధారంగా సహజ కాంతికి అనుగుణంగా డిస్‌ప్లే ద్వారా విడుదలయ్యే బ్లూ లైట్‌ను తగ్గిస్తుంది. ఈ అప్‌డేట్ మీరు త్వరగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. ముందుగా ఫోన్‌లోని సెట్టింగ్స్ ఓపెన్ చేసి డిస్‌ప్లే అండ్ బ్రైట్‌నెస్‌ను సెలెక్ట్ చేసి అందులోని నైట్ లైట్/రీడింగ్ మోడ్‌కను ఆన్ చేస్తే కళ్ల ఇబ్బంది లేకుండా ఉంటుంది.
- ప్రస్తుత రోజుల్లో యువత ఎక్కువగా యూట్యూబ్ వీడియోలకు ఎడిక్ట్ అయ్యారు. ముఖ్యంగా నిద్రపోయే సమయంలో నిద్ర పోకుండా యూట్యూబ్ చూసే వాళ్లు ఉంటారు. నిద్రవేళ రిమైండర్ ఆన్ చేసి మీరు వీడియోలను చూడటం ఆపివేసేందుకు, నిద్రించడానికి నోటిఫికేషన్‌ను పొందే అవకాశం ఉంది. ముందుగా యాప్‌ని తెరిచి పైన కుడి వైపున ఉన్న ప్రొఫైల్ చిహ్నంపై క్లిక్ చేసి, ఆపై సెట్టింగ్స్ ఓపెన్ చేసి జనరల్ సెలెక్ట్ చేసి నిద్ర సమయాన్ని రిమైండ్ చేయ్ అనే ఆప్షన్‌ను సెలెక్ట్ చేయాలి. గూగుల్‌ని ఆన్ చేసి అవసరమైన విధంగా నిద్రపోయే సమయాన్ని సెట్ చేసుకుంటే సరిపోతుంది.

కారేపల్లి ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన ఘోర ప్రమాదం పట్ల బీఆర్ఎస్ అధినేత సీఎం కె.చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఊహించని రీతిలో సిలిండర్లు పేలి ఇద్దరు కార్యకర్తలు మరణించడం, పలువురికి తీవ్ర గాయాల పాలయ్యారని తెలిసిన వెంటనే ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కి, ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉన్న ఎంపీ నామా నాగేశ్వర్ రావులకు ఫోన్లు చేసి వివరాలు తెలుసుకున్నారు. మరణించిన కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు. తాము అండగా వుంటామని స్పష్టం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించాలని ఆదేశించారు.

కేటీఆర్ ఆవేదన

వైరా నియోజకవర్గం కారేపల్లి, చీమలపాడు అగ్నిప్రమాదంపైన మంత్రి కె.తారకరామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు, క్షతగాత్రులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా అధికారులు, నాయకులను మంత్రి ఆదేశించారు.

బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు

బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల జోరు కొనసాగుతున్నది. వేర్వేరు రాష్ట్రాల్లోని పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న తీరు సమకాలీన రాజకీయాలను ప్రభావితం చేస్తున్నది. మహారాష్ట్రలోని పల్లె పల్లెకు విస్తరిస్తామన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనకు అనుగుణంగానే మహారాష్ట్ర నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు శరవేగంగా సాగుతున్నాయి. బుధవారం హైదరాబాద్‌లో పలువురు రాజకీయ నాయకులతో పాటు పలు రంగాలకు చెందిన వృత్తి నిపుణులు, ప్రముఖులు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో గులాబి కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. నాసిక్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మణ్ సబలే, ఆర్థోపెడిక్ డాక్టర్ బిలాల్ షేక్, అడ్వకేట్ ఎన్.కె.మహాజన్, క్రిస్టియన్ ట్రైబల్ కమ్యూనిటి స్టేట్ ప్రెసిడెంట్ సందీప్ దేవ్రే, లాథూర్‌లోని దేవ్నీ కార్పోరేటర్ సూర్యవంశి అమిత్ విజయ్ ప్రకాష్, భుసావల్‌కు చెందిన నితిన్ తయాడే, స్వాభిమాని షేట్కారి సంఘటన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమ్ నాథ్ బోరడే, గంగాఖేడ్ మున్సిపాలిటి కార్పోరేటర్లు తుకారం తాండడే, బాలాసాహెబ్ రేక్, పాలం మున్సిపాలిటి కార్పోరేటర్లు బబ్లూ సైయద్, చాంద్ పఠాన్, బీడ్ కో ఆపరేటివ్ బ్యాంక్ మెంబర్ శివాజీ రావ్ ఘోడకే, స్వాభిమాని పక్ష్ జిల్లా అధ్యక్షుడు కుల్దీప్ కర్పే, బీడ్ సేవా సెహ కారి సంస్థ చైర్మన్ కమలాకర్ లాండే, స్వాభిమాన్ పక్ష్ తాలూకా ప్రెసిడెంట్ లాహు గైక్వాడ్, జలగావ్‌కు చెందిన భికు సోనావానే, సోను పాటిల్, సునీల్ రౌత్, విలాస్ మలేస్, నాసిక్ కు చెందిన సచిన్ కడ్, ముకుంద్ అహిర్, రామ్ నికమ్, బాపు దూబె, ప్రొఫెసర్ చంద్రకాంత్ భచౌ, కార్పోరేటర్, ఎన్సీపి షేలు తహసీల్ ప్రెసిడెంట్ రహీమ్ ఖాన్ పఠాన్ తదితరులు చేరిన వారిలో ఉన్నారు.

ప్రతిపక్షాల ఐక్యతే లక్ష్యం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆర్జేడి నేత తేజస్వి యాదవ్, జేడీయూ నేత రాజీవ్ రంజన్ సింగ్, ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్ ఢిల్లీలో బుధవారం సమావేశమయ్యారు. బీజేపీపై ఐకమత్యంగా పోరాడే అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మీడియాతో మాట్లాడుతూ ఇది చారిత్రక సమావేశమని అన్నారు. అన్ని ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపైకి తేవడమే తమ లక్ష్యమని తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఇది చరిత్రాత్మక ముందడుగు అని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలను సమైక్యపర్చడం కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఇది ఓ ప్రక్రియ అని, దేశం కోసం ప్రతిపక్షాల దార్శనికతను ఇది తీర్చిదిద్దుతుందన్నారు. తాము రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామనీ, దేశాన్ని కాపాడతామని తెలిపారు. ప్రజా గళాన్ని వినిపించాలనీ, దేశానికి నూతన దిశను ఇవ్వాలని ప్రతిపక్ష నేతలు శపథం చేశారన్నారు. నితీశ్ కుమార్ మాట్లాడుతూ సాధ్యమైనన్ని పార్టీలను సమైక్యపర్చి, కలిసికట్టుగా పని చేయడం కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. అంతకు ముందు ఆర్జేడి అగ్ర నేత లాలూ ప్రసాద్ యాదవ్ ను ఆయన కుమార్తె మీసా భారతి నివాసంలో నితీశ్ కుమార్ కలిశారు. లాలూ తన కుమార్తె మీసా భారతి నివాసంలో ఉన్నారు.

కర్నాటక బీజేపీలో అసమ్మతి సెగలు

బెంగళూరు : రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం 189 మంది అభ్యర్థులతో జాబితాను ప్రకటించిన వెంటనే బీజేపీలో అసమ్మతి సెగలు రేగాయి. వరుసగా రెండోసారి అధికారం దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతున్న బీజేపీ తొమ్మిది మంది సిటింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ నిరాకరించింది. వీరిలో ఒక మంత్రి, మరో మాజీ మంత్రి కూడా ఉన్నారు. సీనియర్లను పక్కనపెట్టి 52 కొత్త ముఖాలను అభ్యర్థులుగా ప్రకటించింది. దీనిపై కొందరు పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. జాబితాలో పేరు లేకపోవడంతో మాజీ ఉప ముఖ్యమంత్రి లక్ష్మణ్ సావడి ఏకంగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. గురువారం సాయంత్రం ఒక బలమైన నిర్ణయానికి వస్తానని, శుక్రవారం నుంచి రంగంలోకి దిగుతానని ఆయన చెప్పారు. సావడి కాంగ్రెస్ పార్టీలో చేరవచ్చునన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మంత్రి అంగారా అయితే రాజకీయాలకు గుడ్‌బై చెప్పేశారు. దక్షిణ కన్నడ జిల్లాలోని సులియా నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు. ఈ నెల 20వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ కావడంతో బీజేపీలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. తిరుగుబాటుదారుల సంఖ్యపై అప్పటికి పూర్తి సమాచారం అందే అవకాశం ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యేలలో అనిల్ బెనాకే (బెళగావి ఉత్తర), హలదీ శ్రీనివాస్ శెట్టి (కుందపురా), ఎస్. అంగార (సులియా), మహదేవప్ప శివలింగప్ప యాదవాడ్ (రామదుర్గ్), రమణ లమానీ (షిరాహట్టి), డీఎం బసవంత్ (కిత్తూరు) సహా పలువురికి పార్టీ అధిష్టానం టికెట్ నిరాకరించింది. దీనిపై యాదవాడ్, బెనాకే మద్దతుదారులు తమ తమ నియోజకవర్గాల్లో ఇప్పటికే నిరసన గళం విన్పిస్తున్నారు.

ఉడిపిలో ప్రస్తుత ఎమ్మెల్యే రఘుపతి భట్‌కు టికెట్ నిరాకరించిన బీజేపీ నాయకత్వం యశ్‌పాల్ సువర్ణకు అభ్యర్థిత్వం కట్టబెట్టింది. ఎన్నికల్లో పోటీ చేయడం సువర్ణకు ఇదే మొదటిసారి. అయితే గతంలో హిజాబ్ నిషేధంపై సువర్ణ చేసిన వ్యాఖ్యలు పార్టీకి ఇప్పుడు ఇబ్బందికరంగా మారాయి. హిజాబ్‌పై నిషేధాన్ని సమర్థిస్తూ సువర్ణ గత సంవత్సరం పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. హిజాబ్ ధరించే హక్కు కోసం కొందరు ముస్లిం యువతులు కర్నాటక హైకోర్టును ఆశ్రయించగా వారిని జాతి వ్యతిరేకులుగా సువర్ణ అభివర్ణించారు. మరోవైపు తనకు టికెట్ నిరాకరించడాన్ని భట్ బాహాటంగానే నిరసిస్తున్నారు. టికెట్ ఇస్తామంటూ చివరి నిమిషం వరకూ తనను ఊరించారని, చివరికి మొండిచేయి చూపారని ఆక్రోశం వెళ్లగక్కారు. టికెట్ ఇవ్వడం లేదని ముందుగానే చెప్పి ఉంటే సీనియర్ నేత ఈశ్వరప్ప మాదిరిగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉండే వాడినని చెప్పారు. వాస్తవానికి ఈశ్వరప్పకు ఈసారి టికెట్ ఇవ్వకపోవచ్చునని వార్తలు వచ్చాయి. తనకు బదులుగా శివమొగ్గ సీటును కుమారుడికి ఇవ్వాలని ఆయన ప్రతిపాదించారు.

పుత్తూర్ ఎమ్మెల్యే, దక్షిణ కన్నడ బీజేపీ అధ్యక్షుడు సంజీవ మతందార్‌కు కూడా నిరాశే ఎదురైంది. ఆయన స్థానంలో ఆశా తిమ్మప్పకు టికెట్ లభించింది. పార్టీ ఎమ్మెల్యేలు గూలిహట్టి శేఖర్ (హోసదుర్గ), లాలాజీ ఆర్ మెండన్‌లకు కూడా మొండిచేయే చూపారు. విజయనగరకు చెందిన తిరుగుబాటు ఎమ్మెల్యే ఆనంద్ సింగ్‌ది కూడా ఇదే పరిస్థితి. మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడ్యూరప్ప ప్రాతినిధ్యం వహిస్తున్న షికారిపురాలో ఆయన కుమారుడు బివై విజయేంద్రకు టికెట్ ఇచ్చారు. ఎన్నికలలో పోటీ చేయబోనని 80 సంవత్సరాల యడ్యూరప్ప ఇప్పటికే ప్రకటించారు. ఇక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ షెట్టర్ అయితే తాను ఎన్నికలలో పోటీ చేసి తీరతానని తెగేసి చెప్పారు. పోటీకి దూరంగా ఉండాలని పార్టీ అధిష్టానం తనకు సూచించిందని, అయినప్పటికీ పోటీలో నిలవడం ఖాయమని అన్నారు.

మనసు'గతి' ఇంతే

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం 59.5 శాతం కుటుంబాలు ఆకస్మికంగా వచ్చిపడే ఆరోగ్య సమస్యలపై ఎక్కువ ఖర్చు పెడుతున్నాయి. భారత్ తీవ్రమైన ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఆరోగ్య సమస్యలలో ఆరో వంతు మానసిక ఆరోగ్యానికి సంబంధించినవేనని సర్వే ప్రస్తావించింది. ఒత్తిడి, వ్యాకులత, మానసిక అనారోగ్యాలు, మనోవైకల్యం వంటివి వీటిలో ఉన్నాయి.

'మొత్తంమీద 20.7 శాతం కుటుంబాలు పేదరికంలోకి వెళ్లిపోతున్నాయి. ఆరోగ్య సంబంధమైన ఖర్చులను తగ్గించుకోవాలంటే మానసిక ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు సత్వరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది' అని అధ్యయన సహ రచయిత, కొచ్చిలోని అమృత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రిసెర్చ్ సెంటర్ అధ్యాపకుడు డాక్టర్ డెన్నీ జాన్ తెలిపారు. మానసిన అనారోగ్యాలపై అవుతున్న ఖర్చును తగ్గించేందుకు ఆయా కుటుంబాలకు ఆర్థికంగా సాయపడాల్సి ఉంటుందని ఈ అధ్యయనం సూచించింది.

కమ్యూనిస్టు సైద్ధాంతిక యోధుడు మాకినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కమ్యూనిస్టు ఉద్యమానికి సైద్ధాంతిక యోధుడు మాకినేని బసవపున్నయ్య (ఎంబీ) అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. సీపీఐ(ఎం) మాజీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంబీ 31వ వర్ధంతి కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన పాల్గొన్నారని చెప్పారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి నిర్మించడంలో విశేష కృషి చేశారని అన్నారు. గుంటూరు జిల్లా కార్యదర్శిగా ఉండి వ్యవసాయ కార్మిక సంఘం, విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేశారని వివరించారు. ఆయన ఆస్తులను కమ్యూనిస్టు పార్టీకి ఇచ్చారని చెప్పారు. కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక ఆటుపోట్లు వచ్చినపుడు మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతాన్ని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకనుగుణంగా ముందుకు తీసుకెళ్లడంలో సైద్ధాంతిక కృషి చేశారని చెప్పారు. సీపీఐ, సీపీఐ(ఎం) విడిపోయినప్పుడు, నక్సలైట్ల ఉద్యమం ఆవిర్భవించినప్పుడు, చైనాలో అతివాద పోకడలకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ బసవపున్నయ్య, పుచ్చలపల్లి సుందరయ్య అంటే బాటలో నడిస్తేనే కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, బూర్జువా పార్టీలు అధికారంలో ఉన్న చోట సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేస్తున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం మతాన్ని రాజకీయాలకు వాడుకుంటున్నదని చెప్పారు. రాష్ట్రంలో 50 కేంద్రాల్లో ఇండ్లు, ఇండ్ల స్థలాల పోరాటం సాగుతున్నదని వివరించారు. ఇంకోవైపు కనీస వేతనాల కోసం కార్మికుల్లో కదలిక వచ్చిందన్నారు. సంస్కరణవాద ధోరణులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని చెప్పారు. పార్లమెంటరీతత్వంపై రాజీలేకుండా పోరాడకుండా, స్వీయ మానసిక ధోరణులకు వదిలించుకోకుండా కమ్యూనిస్టు ఉద్యమం ముందుకుపోదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ శ్రీరాం నాయక్, ఎం శ్రీనివాస్, ఆర్ వెంకట్రాములు, జె బాబురావు, బుర్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అంటే...

(మొదటిపేజీ తరువాయి)

ఆధునిక సదుపాయాలు, సాంకేతిక పద్ధతులతో కూడిన వ్యవసాయ కళాశాల దేశంలోనే అత్యుత్తమ కళాశాలగా నిలుస్తుందని చెప్పారు. ఈ రోజు రాష్ట్రంలో పండిన ధాన్యమే కరువు ప్రాంతాల్లో ప్రజలకు ఆహారంగా పంపిణీ అవుతుండటం మనందరికీ గర్వకారణం అన్నారు. రాష్ట్రం ఏర్పాటైన కొత్తలో కోటీ 8లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా, కేసీఆర్ ప్రత్యేక చొరవతో అది రెండు కోట్లా 30లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు.

మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని చెప్పారు. భూగర్భ జలమట్టం పెరగడంలో రాజన్న సిరిసిల్ల జిల్లా దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ముస్సోరీలోని శిక్షణ ఐఏఎస్‌లకు పాఠంగా మారడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మెన్ బోయినపల్లి వినోద్ కుమార్, సిరిసిల్ల జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎమ్మెల్యేలు చెన్నమనేని రమేష్‌బాబు, రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ రఘునందన్‌రావు పాల్గొన్నారు.

దేశం మనది..దేశం కోసం పోరాడుదాం

(మొదటిపేజీ తరువాయి)

టీఆర్ఎస్ ప్రభుత్వమొచ్చాక రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, తదితరుల విజ్ఞప్తి మేరకు అనీస్ ఉల్ గుర్బాను అత్యద్భుతంగా నిర్మించుకున్నామన్నారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఇప్పుడు లేవన్నారు. వలసెళ్లినవారు కూడా తిరిగి ఊర్లకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగ సమస్యను కూడా మెల్లమెల్లగా తగ్గిస్తున్నామని చెప్పారు. మనం ముందుకు సాగుతున్నాంగానీ దేశం వెనుకబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా కేంద్రం కూడా శ్రమిస్తే దేశ జీడీపీ మరో 3, 4 శాతం పెరిగేదని చెప్పారు. దేశం అగమ్యగోచర స్థితిలో పయనిస్తున్నదనీ, ఇలాంటి పరిస్థితుల్లో దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నొక్కి చెప్పారు. దేశ రాజకీయ పరిస్థితులను మార్చేందుకే టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చామనీ, మహారాష్ట్ర ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని అన్నారు. ఈ ఇఫ్తార్ విందులో మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మండలి వైస్ ఛైర్మెన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, బి.సుభాష్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీ కుమార్, మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఏకే.ఖాన్, మైనార్టీ వెల్ఫేర్ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ షఫీఉల్లాఖాన్, టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా, బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్, పలు కార్పొరేషన్ల చైర్మెన్లు, ముస్లిం మతపెద్దలతో పాటు 13 వేల మంది ముస్లింలు పాల్గొన్నారు.

మన సీఎంలు సంపన్నులే..

(మొదటిపేజీ తరువాయి)

నివేదిక సమాచారం ప్రకారం.. భారత్‌లో మొత్తం 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల (ఢిల్లీ, పుదుచ్చేరి)కు మొత్తం 30 మంది ముఖ్యమంత్రులున్నారు. ఈ 30 మంది సీఎంలలో 29 మంది (97 శాతం మంది) సగటు ఆస్తి విలువ రూ. 33.96 కోట్లుగా ఉన్నది. టాప్ 3 స్థానాల్లో ఏపీ సీఎం వైఎస్ జగన్ (రూ. 510 కోట్లు), బీజేపీకి చెందిన అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ (రూ. 163 కోట్లు), ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ (రూ. 63 కోట్లకు పైగా) ఉన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ వద్ద 23.55 కోట్లు ఆస్తి ఉన్నది.

ఆ ముగ్గురి ఆస్తులు తక్కువ

తక్కువ ఆస్తులను కలిగి ఉన్న ముఖ్యమంత్రుల్లో మమతా బెనర్జీ (రూ. 15 లక్షలకు పైగా) మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో కేరళ సీఎం పినరయి విజయన్ (రూ. 1 కోటికి పైగా), హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ (రూ. 1 కోటికి పైగా) లు ఉన్నారు. ఇక బీహార్ సీఎం నితీశ్ కుమార్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ల ఆస్తుల విలువ ఒక్కొక్కరికి రూ. 3 కోట్లకు పైగా ఉన్నాయి. ముఖ్యమంత్రుల్లో పలువురిపై నేరపూరిత కేసులు కూడా ఉన్నాయి.



పార్లమెంట్ సభ్యులను కలిసిన కిషాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి

నవతెలంగాణ- కుల్కచర్ల

బీజేపీ బెంగాల్ పార్లమెంట్ సభ్యులు లాకెట్ చటర్జీ , గుజరాత్ పార్లమెంట్ సభ్యులు నితీష్ పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ బుధవారం హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏపి మిథున్ రెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గడిల శ్రీకాంత్‌గౌడ్, కార్యదర్శి అనిల్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ అభిషేక్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ ఎన్నిక



నవతెలంగాణ-తాండూరు

ఇంటర్నేషనల్ వైస్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీగా కొంపల్లి సంతోష్ కుమార్‌గా ఎన్నుకున్నారు. బుధవారం నాగోల్‌లో ఉప్పల శ్రీనివాస్ నివాసంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీగా తాండూర్‌కు చెందిన రొంపల్లి సంతోష్ కుమార్‌కు నియామక పత్రాన్ని నేషనల్ సెక్రెటరీ రాష్ట్ర ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా అందుకోన్నారు. కార్యక్రమంలో ఐవిఎఫ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పబ్బ చంద్ర శేకర్, యూత్ ప్రసిడెంట్ కట్ట రవికుమార్ గుప్త,వైస్ ప్రెసిడెంట్ నరేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జూలకంటి అశోక్ మరియు వికారాబాద్ జిల్లా ఖోశాధికారి అగీరు మహేష్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యం కోసమే ఫార్మేషన్ రోడ్డు



- సర్పంచ్ వెంకటేష్ యాదవ్

నవతెలంగాణ-కోట్‌పల్లి

ప్రజల సౌకర్యం కోసమే ఫార్మేషన్ రోడ్డును వేయడం జరుగుతుందని సర్పంచ్ వెంకటేష్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో బక్కప్ప మందిర్ సమీపం నుండి మధుగుల వరకు ఫార్మేషన్ రోడ్డు కోసం బుధవారం పని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం ఫార్మేషన్ రోడ్డు వేస్తున్నామని ఈ రోడ్డు ద్వారా అక్కడున్న రైతులకు పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. రోడ్డు కోసం అక్కడున్న రైతులు ఇబ్బందులకు గురి చేయకుండా సహకరించాలని తెలిపారు. పక్కనున్న రైతులకు ఎవరికీ ఇబ్బందులు కలగకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా రోడ్డు వేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వార్డు మెంబర్ నాగిరెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జయనందం, ముకుందా రెడ్డి, నర్సింహారెడ్డి, మైనో దీన్, నరేందర్ రెడ్డి, అనంతయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

'మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి'



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండని కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహిపాల్ అన్నారు. ధారూరు కేవీపీస్ నాయకుల మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాలు కేవీపీఎస్ సీఐటీయూ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహిపాల్ మాట్లాడుతూ మహాత్ములు కన్నా కలలు నేటి యువతరం అమలు చేయవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. పాలకులు తమ స్వార్థ రాజకీయాల కోసం నీరుగారిస్తూ రైతాంగాన్ని కార్మిక వర్గాన్ని ఉద్యోగులను నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వెంకటయ్య గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్, శ్రీనివాస్, సంగమ్మేష్ నర్సింహులు రాజు వెంకట్ ఆనంతి అంజి బీమయ్య తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దోమ మండల పరిధిలోని బడేంపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామం నుండి దళిత మేధావులు యువకులు మహిళా సంఘం సభ్యులు అందరూ సుమారుగా 150 మంది పరిగి పట్టణంలో మండల దోమ జడ్పీటీసీ నాగిరెడ్డినీ వారి ఇంటిదగ్గర మర్యాదపూర్వకంగా కలిసి బడెంపల్లిలో జరిగే అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి అతిథిగా రావాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని రావాలని కోరారు. పరిగి తాలూకా అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు బడెంపల్లి భాస్కర్, బడేంపల్లి ప్రైమరీ స్కూల్ చైర్మన్ మల్లేశం, మాజీ చైర్మన్ నర్సింహులునీ ఆహ్వానించారు. కార్యక్రమంలో బడెంపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గుండు కాడి అంజి, ఉపాధ్యక్షులు పెద్దింటి మోగులయ్య, పి. బగ్గప్ప, ఎస్.నరేష్, అన్నపూర్ణ, లక్ష్మి, నర్సింహ, మహిళా సంఘం లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే 'కంటి వెలుగు' కార్యక్రమం



- సర్పంచ్ నీరజాత రెడ్డి, ఎంపీటీసీ బ్రహ్మానంద రెడ్డి

నవతెలంగాణ-చౌదాపూర్

అంధత్వ నివారణకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు పథకాన్ని గ్రామస్తులు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నీరజ రెడ్డి, ఎంపీటీసీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. బుధవారం మండలం కొత్తపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ... 18 ఏండ్లు పైబడిన వారందరు తమ ఆధార్ కార్డు తీసుకువచ్చి కళ్ళను పరీక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో వీరారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి,వైద్య సిబ్బంది బీచ్పల్లి గౌడ్, కళమ్మ, శరభ లింగం, పుష్పలత శకుంతల, కల్పన, పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్‌వాడి టీచర్స్ సత్యమ్మ, పుష్ప, ఆశా కార్యకర్తలు అంజమ్మ, నూర్జా బేగం, నర్సింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



గాయపడ్డ కార్మికునికి నష్టపరిహారం చెల్లించాలి

- కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ రుద్రకుమార్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాల్లోని ప్రకాష్ ప్లాస్టిక్ కంపెనీలో పని చేస్తున్న లక్ష్మయ్య అనే కార్మికుడు ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి అతనికి పూర్తిగా చికిత్స అందించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ రుద్ర కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం లక్ష్మయ్యను రుద్రకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా రుద్రకుమార్ మాట్లా డుతూ లక్ష్మయ్య కంపెనీలో ప్లాస్టిక్‌ని తరలిస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయి అతని ఎముకలు విరిగి పోయాయని ఈ విషయం కంపెనీ యాజమాన్యం దృష్టికి అతను తెలిపినా స్పందించలేదని ఆయన తెలిపారు. విషయం కాటేదాన్ క్లస్టర్ కమిటీ దృష్టికి తీసుకురావడంతో బుధవారం కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి అతనికి పూర్తిగానయమయ్యే వరకు చికిత్సను, నష్టపరిహారం ఇవ్వడానికి కంపెనీ యాజమాన్యం ఒప్పుకున్నదని ఆయన స్పష్టం చేశారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాటేదాన్ పారి శ్రామిక ప్రాంతాల్లో బీహార్, కర్ణాట క, మహారాష్ట్రకు చెందిన వలస కార్మికులు ఎక్కువగా వచ్చి ఇక్కడ పని చేస్తున్నారు. ఇక్కడి కంపెనీ యాజమాన్యాలు వారికి కనీస వేతనాలూ ఇవ్వకపోగా వారిచేత పెట్టి చాకిరి చేయించుకుంటున్నా రని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాస్కర్, శ్రీ నివాస్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, యాదన్న తదితరులున్నారు.

మియాపూర్‌లో రంజాన్ తోఫా పంపిణీ



- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

నవతెలంగాణ- మియాపూర్

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పెట్, స్టాలిన్ నగర్, ఎంఎనగర్‌ల్లోని మసీదులో జరిగిన బట్టల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ముస్లిం బట్టలను ప్రభుత్వ విప్, ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైనదని, నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కువ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరి సోదర మణులకు పండుగను ధనిక, పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఓఏల జీతం పెంచి ఆరోగ్య బీమా ప్రకటించాలి

- వీఓఏల డిమాండ్



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న వీఓఏల కనీస వేతనం రూ.15 వేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఐకేపీ ఏపీఎం పోచయ్య, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలుకు మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..15ఏండ్లుగా గ్రామాల్లో వెట్టిచాకిరి చేస్తున్నామని సీంఎ కేసీఆర్ 'మాపై దయతలచి రూ.3900 గౌరవ వేతనం ఇచ్చారు' అని వారన్నారు. ప్రస్తుతం నేటి ధరలకు అనుకూలంగా కనీసం రూ.15 వేలకు జీతం పెంచి రూ. 10 లక్షల ఆరోగ్య బీమా చేయాన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం వెంటనే 'మాపై కనికరించి నేటి ధరలకు అనుకూలంగా జీతాలను పెంచాలి' అని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

దోమల బెడద నుంచి ప్రజలను రక్షించాలి



- అఖిలభారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య నాయకుల వినతి

నవతెలంగాణ-మియాపూర్

అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ కన్వినింగ్ కమిటీ తరుపున చందానగర్ సర్కిల్-21 అసిస్టెంట్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఏఐఎఫ్‌డీవై నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్, దాసరి కీర్తి, ఎండి సుల్తానా బేగం మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని అనేక మురికివాడాల్లో, కాలనీల్లో ఒక రకమైన దోమలు ప్రజలను అనారోగ్యాలకు గురిచేస్తున్నాయి. సాధారణంగా సీజన్ కాలంలో వచ్చే వ్యాధులకన్న ప్రస్తుత ఎండాకాలంలో ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే దీనికి తోడుగా ప్రజల పైన దోమల విజృంభన ఎక్కువైయింది. నాలా, యూజీడీ ప్రాంతాల్లో టీఎస్‌నగర్, ఎఫ్‌సీఐకాలనీ, న్యూకాలనీ, ఓంకార్‌నగర్, స్టాలిన్‌నగర్, ముజఫర్ అహ్మద్‌నగర్, నడిగడ్డ తాండ, సుభాష్ చంద్రబోస్ నగర్, డైనమిక్ కాలనీలలో నివసిస్తున్న ప్రజల పైన దోమల దాడి పెరుగుతుంది. ముఖ్యంగా మియాపూర్ డివిజన్‌లోని మురికివాడల్లో వర్షాకాలం కన్నా ప్రస్తుతం దోమల బారి నుండి ప్రజలను రక్షించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మురికివాడలలో కాలనీలో దోమల నివారణ కోసం తక్షణం యుద్ధ ప్రాతిపదిక మీద సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా,ప్రజలను దోమల నుండి తదితర వ్యాధుల నుండి రక్షించవలసిన స్థానిక కార్పొరేటర్ తనకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో మియాపూర్ డివిజన్ పరిస్థితి 'రెంటికి చేరిన రేవడి'లా తయారైంది. అభివృద్ధి అయితే మాయమైపోయిందని కనీసం ప్రజలు రోగాల బారిన పడకుం డా దోమల నివారణ కోసం స్ప్రే చేపించవలసిందిగా అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ కన్వినింగ్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

గచ్చిబౌలి స్టేషన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-మియాపూర్

గచ్చిబౌలి డివిజన్లోని టీఎన్జీవో కాలనీ పలు అభివృద్ధి పనులకు బుధవారం ప్రభుత్వం విప్ ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీ, జర్నలిస్టు కాలనీలలో నూతనంగా చేపట్ట టబోయే భూగర్భ డ్రయినేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తీరిందని, ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేసి నేడు పనులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా జలమండలి అధికారులు జీఎం రాజశేఖర్ డీజీఎం నారాయణ, మేనేజర్ నరేందర్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రాజునాయక్ బీఆర్ఎస్ నాయకులు చెన్నం రాజు, జంగయ్య యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, వినోద్, మల్లేష్, రమేష్, సురేష్ నాయక్, జగదీష్, నగేష్, అక్బర్, గోవింద్, కాదర్ ఖాన్, సుధీర్, భిక్షపతి రామేశ్వరమ్మ, అంజమ్మ ఇందిరా, బాలమని, సుగుణ, మాధవి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, ఏరియా, కమిటి మెంబర్లు, బూత్ కమిటి మెంబర్లు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

'జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నడవాలి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నడవాలని పలువురు అభిప్రాయ పడ్డారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం రైల్వే గేట్ వద్ద ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపులే జయంతి పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం మహనీయుల ఆశయాలకు అనుగుణంగా అడుగు లు వేసి వారిని స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో కావలి శ్రీరాములు, దశరథ్, శ్రీధర్, ఎడ్ల రమేష్, కృష్ణమూర్తి చారి, ఐలేష్, రవీందర్ రెడ్డి, బీకే యాదయ, డీవీఎంసీ మెంబర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

- టీపీఎస్ ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్
- డీఎల్‌పీఓ ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-శంషాబాద్

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సి.హెచ్. శ్రీకాంత్ గౌడ్ అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ చేయాలని కోరుతూ బుధవారం రాజేంద్రనగర్ డీఎల్‌పిఓ ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను 4 ఏండ్లు పూర్తయితే రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. 4 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. విషయంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో డీఎల్‌పిఓలకు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ఒకవేళ రెగ్యులర్ చేయని పక్షంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తీసుకునే కార్యక్రమాలకు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేసే వరకు పూర్తి బాధ్యత తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా నాయకులు శశిధర్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, సుజాత, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, శ్రీకాంత్, సురేందర్ తదితరులన్నారు.

మే1వ తేదీ నుంచి స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్

- జిల్లా యువజన, క్రీడల అధికారి హనుమంతరావు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ద్వారా స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ మే 1వతేదీ నుండి మే 31 వరకు జిల్లాలో 10 కేంద్రాల్లో వివిధ క్రీడాంశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని జిల్లా యువజన,క్రీడల అధికారి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగాను, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేకమైన రుసుముతో శిక్షణ నిర్వహింపబడును. శిక్షణా కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 9 వరకు, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించవలసి ఉంటుంది. 14 ఏండ్లలోపు బాల బాలికలు ఈ శిక్షణలో పాల్గొనుటకు అర్హులు. ప్రభుత్వ విధి విధానాలకి అనుగునంగా వేసవి శిక్షణ శిబిరం నిర్వహించిన శిక్షకులకు రూ.4 వేలు గౌరవ వేతనం ఇవ్వబడుతుంది. శిక్షణాకేంద్రాలను నిర్వహింపదలచిన ఆసక్తి, అనుభవమున్న శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాలకు చెందిన వారు ఈ నెల 20 లోగా జిల్లా యువజన, క్రీడల అధికారికి వారి పూర్తి వివరాలు, ధ్రువపత్రాలు, శిక్షణ ఇచ్చే క్రీడాంశము, స్థలం, శిక్షణ ఇవ్వబోయే పిల్లల సంఖ్య, వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంప్రదించాల్సిన చిరునామా-జిల్లా యువజన, క్రీడల అధికారి, రూమ్‌నంబర్.15, సెకండ్ ఫ్లోర్, కలెక్టరేట్ వికారాబాద్.

మహిళల కోసం మౌలిక సంక్షేమ పథకాలు





- 3 నెలల లోపు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేస్తాం
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కొనియాడారు. బుధవారం పెద్దేముల్ మండల పరిధిలోని 'పల్లె పల్లెకు పైలెట్' కార్యక్రమంలో భాగంగా రెండువ రోజు కందనెల్లి తండా, గాజీపూర్, బండపల్లి, బుద్ధారం, పెద్దేముల్ తండా,పెద్దేముల్, తింసాన్‌పల్లి, గోపాల్‌పూర్, నాగులపల్లి, రుద్రారం, నర్సాపూర్, మారేపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి, సీసీరోడ్లు, సైడ్రిన్, వంటి తదితర అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల విద్య, అభివృద్ధి కోసం ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో పెండింగ్లో ఉన్న పనులను 3 నెలల్లో పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం 80 శాతం అభివృద్ధి పనులను గ్రామాల్లో పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనురాధ రమేష్, వైసిపి మధులాత శ్రీనివాస్‌చారి, రాష్ట్ర ఎంపీటీసీల పోరం ఉపాధ్యక్షులు వెంకటేష్‌చారి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం సంఘం అధ్యక్షులు ధన్ సింగ్, సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు శాంతి భాయి, వీరన్న, రమేష్, రేగోండి లక్ష్మి రాములు, భాగ్యలక్ష్మి దివ్య జ్యోతి, బల్వంత్ రెడ్డి, ఎంపీటీసీలు అంబరయ్య, సురేఖ, స్వప్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మయ్య, ఆర్ఐ రాజిరెడ్డి, ఎంపీఓ షేక్ సుష్మ ,నేతలు రమేష్, నరేష్ రెడ్డి, జితేందర్ రెడ్డి,శుభ్లీ, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డివై ప్రసాద్, జయరాం, రాంరెడ్డి, లక్ష్మణ్, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చైల్డ్ పోర్న్ చూసినా..సెర్చ్ చేసినా జైలుకే

- జిల్లా ఎస్పీ కోటి రెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ఎవరైనా ఇంటర్నెట్‌లోగాని సోషల్ మీడియాలోగాని పిల్లల అశ్లీల (చైల్డ్ పోర్న్) వీడియోలు, ఫొటోలు, ఇతర అభ్యంతరకర కంటెంట్ చూసే అలవాటు ఉన్నా, ఎవరూ చూడటం లేదులే అని దొంగచాటుగా చైల్డ్ పోర్న్ వీడియోలు చూసిన, చిన్న పిల్లల అసభ్యకరమైన ఫోటోలో సెల్ ఫోన్ల్లో ఉన్నా, చిన్న పిల్లలను అసభ్యకరంగా ఫోటోలు తీసిన, పదే పదే చైల్డ్ అబ్యూజ్ కంటెంట్ సెర్చ్ చేసిన, వారు జైలు కెళ్లడం ఖాయమని జిల్లా ఎస్పీ తెలిపారు. బాలల లైంగిక వేధింపు అంశాలను వీడియోలను, ఫొటోలను సర్క్యులేట్ చేసేన, ఇంటర్నెట్‌లో సర్చ్ చేసిన వారిపై నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) నిఘా పెట్టడం జరుగుతుందని, ఇది వరకే ఎన్‌సీఆర్‌బి వారి నుండి వచ్చిన ఫిర్యాదు పైన పిల్లల అశ్లీల (చైల్డ్ పోర్న్) వీడియోలు, ఫొటోలు, ఇతర అభ్యంతరకర కంటెంట్ చూసిన వారిపైన కేసు నమోదు చేసి వారిని కోర్టుకు పంపామని జిల్లా ఎస్పి తెలిపారు. చిన్న పిల్లల అసభ్య ఫోటోలు తీస్తున్నారని అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ అధికారులకుగాని డైల్ 100కు గాని తెలపాలని తెలిపినవారి చిరునామాను గోప్యంగా పెడుతామని ఎస్పి తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, పోషణ మాసం వేడుకలు





నవతెలంగాణ-కుల్కచర్ల

మండలం ఇప్పాయిపల్లిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాశ్, ఆధ్వర్యంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గర్భిణులు, బాలింతలు, పిల్లలు తీసుకునే ఆహార పదార్థాలు పండ్లు, గుడ్లు, కూరగాయలు, ఆకుకూరలలో ఉండే పదార్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, గర్భిణులు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు. కుల్కచర్లలో...అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ టీచర్ వి.పద్మమ్మ ఆధ్వర్యంలో అన్నప్రాసన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పద్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ఆలయ మార్గంలో సీసీరోడ్డు




నవతెలంగాణ-వికారాబాద్‌డెస్క్

దోమ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయానికి వెళ్లే దారిలో సర్పంచ్ కె. రాజిరెడ్డి సీసీరోడ్డు వేయించారు. పంచాయతీ నిధులతో బుధవారం సీసీరోడ్డు చేపట్టడం వల్ల దేవాలయానికి వెళ్లే భక్తులకు సౌకర్యం కలిగింది. వర్ష కాలంలో తీవ్ర ఇబ్బందులు ఉండేది సీసీ నిర్మాణంతో ప్రజలకు మేలు జరిగిందని పరిసరాల ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 7

రంగారెడ్డి - వికారాబాద్

గురువారం 13 ఏప్రిల్ 2023





బంగారం ధరలు	హైదరాబాద్
24 క్యారెట్ గోల్డ్ :	Rs.61,310/-
22 క్యారెట్ గోల్డ్ :	Rs.56,200/-
వెండి ధరలు	హైదరాబాద్
10 గ్రాములు :	Rs.814/-
1కేజీ :	Rs.81,400/-

ఆత్మీయ సమ్మేళనంలో విషాదం పట్ల ఎంపీ రంజిత్ రెడ్డి దిగ్భ్రాంతి

నవతెలంగాణ-మొయినాబాద్



ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన ప్రమాదం పట్ల చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు ఎంపీ రంజిత్ రెడ్డి బుధవారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఒక గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు కార్యకర్తలు మృతి చెందడంతో పాటు పలువురికి తీవ్ర గాయాలవడం బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం తక్షణమే మెరుగైన వైద్య సదుపాయాలు చర్యలు చేపడుతూ వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉండేందుకు కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు ఎదురవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ, కట్టుదిట్టమైన ప్రణాళిక బద్ధమైన కార్యక్రమాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొన్నారు.

రేపు బుద్ధ పూర్ణిమ పార్కులు, రెస్టారెంట్లు బంద్

- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ
- హెచ్ఎమ్‌డీఏ అధికారుల ప్రకటన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

బుద్ధ పూర్ణిమ ప్రాజెక్ట్ (బిపిపి) పరిధిలోని అన్ని పార్కులు, రెస్టారెంట్లు ఈనెల 14వ తేదీన మూసివేయనున్నట్టు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు పరిధిలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు ఆవిష్కరించనున్న సందర్భంగా ప్రజల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది.ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్క్, ఎన్టీఆర్ ఘాట్, పిట్ స్టాప్, జలవిహార్, సంజీవయ్య పార్క్, అమోఘం రెస్టారెంట్ తదితర సందర్శన స్థలాలను ఈనెల 14వ తేదీ (శుక్రవారం) మూసివేస్తున్నట్టు హెచ్ఎండిఏ పేర్కొంది.

బీఎస్పీ కొందుర్గ్ సెక్టార్ అధ్యక్షులుగా ఆనగళ్ల నర్సింలు



నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

బీఎస్పీ కొందుర్గు సెక్టార్ అధ్యక్షులుగా ఆనగళ్ల నర్సింలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు బీఎస్పీ మండల అధ్యక్షులు దుర్గని శ్రీను తెలిపారు.బుధవారం ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై, బీఎస్పీ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్, మండల అధ్యక్షులు దుర్గని శ్రీను పాల్గొని మాట్లాడారు.బీఎస్పీని అధికారులందరూ ప్రతీ గడప కు ప్రతి ఇంటికి పరిచేయం చేయాలన్నారు. బీఎస్పీ గుర్తును మన భావ జాలాన్ని తీసుకెళ్లి గ్రామ గ్రామాన నీలిమయం చేసి బహుజన్ సమాజ్ పార్టీని అధికారం దిశగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీఎఫ్ అసెంబ్లీ కన్వీనర్ దర్శన్, బీఎస్పీ కొందుర్గ్ ఉపాధ్యక్షులు రాజేష్ చౌహాన్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, మండల కోశాధికారి నరసయ్య కార్యదర్శి గొర్ల కాడి శ్రీను, రేగడి చిలుక మర్రి సెక్టార్ అధ్యక్షులు ఉదయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- కురువగూడ గ్రామ సర్పంచ్ సంధ్య మల్లికార్జున్ గౌడ్



నవతెలంగాణ-షాబాద్

వైద్య శిబిరాలను సద్వినియోగించుకుని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కురువగూడా గ్రామ సర్పంచ్ సంధ్య మల్లికార్జున గౌడ్ అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని కురువగూడ గ్రామంలో పట్నం మహేందర్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 358 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు రఫీ, పృథ్విరెడ్డి, తేజరెడ్డి, రంజిత్ కుమార్, రమపతిరావు, పవిత్ర రెడ్డి, శిరీష, మమతారెడ్డి, సుమన్ కుమార్‌లు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వార్డు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జంగయ్య మృతి పార్టీకి తీరనిలోటు

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్
- అంత్యక్రియలకు 15 వేలు ఆర్థిక సాయం



నవతెలంగాణ-రంగారెడ్డిడెస్క్

సోలిపూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు జంగయ్య మృతి తీరనిలోటని,ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సోలిపూర్ మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగపాగ జంగయ్య మృతదేహంపై కాంగ్రెస్ కండువా కప్పి నివాళి అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం జంగయ్య కుమారునికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంత్యక్రియల్లో పాల్గొన్న వారిలో అందే మోహన్, పులిమామిడి రాజేష్ గౌడ్, సింగపాగ అనిల్, అంతయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మైసిగండిలో స్పెషల్ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయాన్ని బుధవారం తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పూజారులు ప్రభాకర్ రావును పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కందుకూరు సీఐ కృష్ణంరాజు, కడ్తాల్ ఎస్ఐ హరిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తాం

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి



నవతెలంగాణ-షాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు తరహాలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని నరేడ్లగూడ గ్రామానికి రూ.కోటితో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ నాయకత్వంలోని పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశామలం చేస్తామన్నారు. చందన్‌వెల్లి, సీతారాంపూర్, మాచనపల్లి, హైతాబాద్ గ్రామాల్లో కంపెనీలు వచ్చినందున చదువుకున్న యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణా ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. యువత స్కిల్ డవలప్‌మెంట్ ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు సాగాలన్నారు. ఇందులో భాగంగా చందన్‌వెల్లి ప్రారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతోందనీ, భవిష్యత్‌లో మరిన్ని కంపెనీలు రాబోతున్నాయని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సహకరించకున్నా సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేలా ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, ఎంపీడీవో అనురాధ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వెంకటయ్య, ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



నవతెలంగాణ- రంగారెడ్డిడెస్క్

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని,గ్రామాల్లో రాజకీయాలను పక్కన పెట్టి అందరూ ఏకతాటిపై కలిసి అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లేమామిడి సర్పంచ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. లేమామిడి గ్రామానికి చెందిన సర్పంచ్ శ్రీశైలం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, భారత రాష్ట్ర సమితిలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ కండువాలు కప్పి, పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేశంపేట మండలంలో ఎంపీపీగా పనిచేసిన హయాంలో ఎంతోమంది తనతో ఇందులో కలిసి పని చేసిన వారు ఉన్నారని ఆనందం వ్యక్తం చేశారు. మళ్లీ పాత మిత్రులు కొత్త మిత్రులు నేటి యువత తన ఆధ్వర్యంలో పనిచేయడానికి పార్టీలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను పటేల్ పట్వారిగా పనిచేసిన అనుభవం ఉందని తన హయాంలో పోలీస్ స్టేషన్లకు వివాదాలకు వెళ్లకుండా గ్రామంలోనే సమస్యలను గ్రామస్తుల సమక్షంలో పరిష్కరించుకునే వాళ్లమని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబాన్ని మంచిగా పెట్టుకోవాలని అదేవిధంగా సమాజాన్ని కూడా బాగా చూసుకోవాలన్నారు.

పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

- పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఎంపీపీ ఎం. విజయలక్ష్మి రమణారెడ్డికి వినతి



నవతెలంగాణ-చేవెళ్ల

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం నాలుగేండ్లు పూర్తైనందున తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని పంచాయతీ కార్యదర్శులు అన్నారు. టీజేపీఎస్‌ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం చేవెళ్ల ఎంపీపీ ఎం. విజయలక్ష్మి రమణారెడ్డికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరి నొకరు స్వీట్లు పంచుకున్నారు. ప్రభుత్వం 2019 ఏప్రిల్ 12న ప్రతీ గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శి ఉండాలనే సత్సంకల్పంతో 9355 పంచాయతీ కార్యదర్శులను నియమించిన విషయం తెలిసిందే. నోటిఫికేషన్ ప్రకారం మూడేండ్ల తరువాత క్రమబద్ధీకరించాల్సి ఉండగా, జీవో నెం.26 జారీతో మరో ఏడాది ప్రొబేషన్ పొడిగించినట్టు తెలిపారు. కాగా ఏప్రిల్ 12తో నాలుగేండ్లు పూర్తైన కార్య దర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్య దర్శులు కోరారు.అంతేకాకుండా ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల పని కాలాన్ని సర్వీసు కాలంగా పరిగణిస్తూ వారి ని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చొరవ చూపాలని ఎంపీపీని కోరారు.

వీర్లపల్లి శంకర్ నిర్లక్ష్యంతోనే పార్టీకి రాజీనామా

- కాంగ్రెస్ మండలాధ్యక్షుల ఆశన్న గౌడ్



నవతెలంగాణ-షాద్‌నగర్

వీర్లపల్లి శంకర్ నిర్లక్ష్య ప్రవర్తన నచ్చకనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు ఆశన్న గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వీర్లపల్లి శంకర్ ప్రవర్తన విధానం బాగా లేదనే కారణంతోనే తనతో పాటు, మరో ఇద్దరు సర్పంచులు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. బుధ వారం హెూటల్ 44 లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ వీర్లపల్లి శంకర్ నిర్ణయాల వలన కాంగ్రెస్ పార్టీ అధోగతి పాలవుతుందన్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు తెలిపిన ఇప్పటివరకు కనీసం ఫోన్ కూడా చేయలేదన్నారు. పార్టీలో సీనియర్లు ఉండడం ఆయనకు ఇష్టం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరించాక ఆయన వెంట నడిచామని, బహుజన సమాజ్ పార్టీ నుండి వచ్చిన వీర్లపల్లి శంకర్ అదే పార్టీ నాయకులతో టచ్‌లో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మంచి చెడ్డలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఆయా గ్రామాలతో తనకు సంబంధాలు నేరుగా ఉన్నాయని, ఏ కార్యకర్తను కదిలించినా ఇదే పరిస్థితి నెలకొంటుందన్నారు . త్వరలోనే ఓ భారీ కార్యక్రమం ద్వారా 500 మందికి తగ్గకుండా ఆయా గ్రామాల నేతలను కలుపుకుని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరబో తున్నట్టు తెలిపారు. తమ రాజీనామాలను రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డికి పంపిస్తామన్నారు. మండలంలో 90శాతం కార్యకర్తలు పార్టీని వీడుతున్నారని తెలిపారు. రాజీనామాలు చేసిన వారిలో ఎల్లంపల్లి సర్పంచ్ కిష్టయ్య, దేవునిపల్లి సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, దేవునిపల్లి ఉపసర్పంచ్ తోపాటు పలు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- ఎంపీపీ కొప్పు సుకన్యభాషా



నవతెలంగాణ-యాచారం

ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో తాగునీటి సమస్యను తలెత్తకుండా సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాషా కోరారు. బుధవారం యాచారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీపీ మాట్లాడుతూ గ్రామాల్లో డ్రయినేజీ సాఫీగా సాగేందుకు చూడాలన్నారు. అదేవిధంగా వీధిలైట్ల నిర్వహణ, తాగునీరు సరఫరా, పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.నర్సరీలో పెంచుతున్న మొక్కలను గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో నాటి హరితహారాన్ని పెంపొందించాలని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు నాలుగేండ్ల సర్వీసును పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీపీతో కలిసి కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీఓ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- వైఎస్ఆర్ టీపీ మండలాధ్యక్షులు కిష్టయ్య ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-కందుకూరు

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం వైఎస్ఆర్ టీపీ మండలాధ్యక్షులు జాపాల కిష్టయ్య, జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించి, న్యాయం చేయాలని కోరారు. లేదంటే వైఎస్ఆర్ టీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్





- మూడు నాటు తుపాకులు స్వాధీనం
- రూ. 70 వేల నగదు సీజ్
- ఒక టాటా ఇండికా కార్ స్వాధీనం
- సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీందర్

నవతెలంగాణ-మియాపూర్

హైదరాబాద్ నగరంలో భారీ దొంగతనాలకు పాల్పడే పూణేకు చెందిన సంబంధించిన అంతర్రాష్ట్ర ముఠా సభ్యులు ఐదుగురిని అరెస్టు చేసినట్టు సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీందర్ తెలిపారు. బుధవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుణెకు చెందిన ఐదుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా నగరానికి వచ్చి, బంగారు దుకాణాలను టార్గెట్‌గా చేసుకుని చోరీకి పాల్పడేందుకు పథకం వేసినట్టు తెలిపారు. పుణె నుంచి రైల్ మార్గాన నగరంలోని జీడిమెట్ల ప్రాంతానికి వచ్చారని అన్నారు. లాడ్జిల్లో షెల్టర్ తీసుకుంటే పోలీసులకు అనుమానం వస్తుందని జీడిమెట్లలోని ఒక నిర్మాణంలో ఉన్న భవనంలో షెల్టర్ తీసుకున్నారని తెలిపారు. సంగారెడ్డి లోని గుమ్మడిదల గ్రామంలో ఒక టాటా ఏసి వాహనం చోరీ చేసినట్టు చెప్పారు.ఆ తరువాత చోరీ చేసిన టాటా ఏసీ వాహనం లో పారిపోయేందుకు ప్లాన్ చేసుకున్నారనీ, ఈ క్రమంలోనే మహారాష్ట్రలో చోరీకి పాల్పడిన బంగారాన్ని సైబరాబాద్ లో విక్రయించి లక్ష రూపాయలు తీసుకున్నట్టు గుర్తించినట్టు చెప్పారు.ఆ ముఠా సభ్యులు ఆఫెన్స్ చేయ డానికి ఐరన్ రాడ్‌లు, కాప్స్, తల్వార్లు, హైదరాబాద్‌లోనే కొనుగోలు చేసినట్టు గుర్తించామని తెలిపారు.క్కడే కొనుగోలు చేసినట్లు గుర్తించామన్నారు. ప్రధానంగా బంగారు దుకాణాలలో చోరీ చేసేందుకు రెక్కీ కూడా నిర్వహించినట్లు తెలిపారు. పోలీసులకు ఒక సమాచారం రావడంతో నిందితులు ఉన్న ప్రదేశంలో పోలీసులు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఈ ముఠాలో ఐదుగురు నిందితులు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో మొత్తం 175 కేసులు నమోదైనట్టు తెలిపారు. వీరు నుంచి మూడు నట తుపాకులు, ఆరు రౌండ్ల బుల్లెట్లు, టాటా ఇండికా కార్, ఇతర ఐరన్ రాడ్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

ఓటరు జాబితా పరిశీలించాలి

- నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సమీక్ష



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి సరిచూసి, పరిశీలించి ధృవీకరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటర్ జాబితా, పీ.ఎస్.ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కారణాల వల్ల ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్లను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించి, పోలింగ్ స్టేషన్ వారీగా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాజేందర్ నగర్ ఆర్డీఓ చంద్రకళ, షాద్‌నగర్ ఆర్డీఓ రాజేశ్వరి, చేవేళ్ల ఆర్డీఓ వేణుగోపాల్, కందుకూర్ ఆర్డీఓ సూరజ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ దేశానికిచ్చిన గొప్ప బహుమతి 'రాజ్యాంగం'

- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితాహరినాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య



నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ అంబేద్కర్ భారత దేశానికి ఇచ్చిన అతి గొప్ప బహుమతి 'రాజ్యాంగం' అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితాహరినాథ్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తెలిపారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ స్టేజి వద్ద ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనం తరం న్యాలట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా మాజరై, మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమాన హక్కులు కల్పించారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. రాజ్యాంగమే మనకు పవిత్ర గ్రంథమని, రాజ్యాంగంలో పౌరుల హక్కులు, బాధ్యతలు ఉంటాయన్నారు. రాజ్యాం గంలో పొందు పరిచిన బాధ్యతలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి కృష్ణారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలి

- కౌన్సిలర్ కాకుమాను సునీల్



నవతెలంగాణ-తుర్కయాంజల్

సీసీరోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలని కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునిల్ కాంట్రాక్టర్లకు సూచిం చారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు లోని పాత ఊరి నుంచి చర్చికి వెళ్లే దారిలో సీసీరోడ్డు నిర్మాణ పనులకు కాకుమాన్ సునీల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ సహకారంతో వార్డులో సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు బి.స్టేని, కె.ఆరోగ్యం,ఎ.రాజు, కె. డొమినిక్, కె.మార్తయ్య, పి. జోజి , బి.అల్ఫోన్సమ్మ వరాలు, రాణి పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగించుకోవాలి

- జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్
- ముద్విన్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో మండల వైద్యాధికారులు ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం స్థానిక నాయకులతో కలిసి జడ్పీటీసీ దశరథ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల కంటి జబ్బులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని సూచించారు. అనంతరం దగ్గరి చూపు మందగించిన లబ్దిదారులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు జోగు వీరయ్య, సర్పంచ్ నక్కపోతు యాదయ్య, ఉపసర్పంచ్ వినోద్, డైరెక్టర్లు వెంకటేష్, వెంకట్ రెడ్డి, రైతు సమితి అధ్యక్షులు జంగయ్య, వార్డు సభ్యులు మహేష్, రాజు గౌడ్, మహేందర్, నాయకులు నరసింహ, రాజు, సతీష్, అంజయ్య, సత్యనారాయణ, శ్రీశైలం, వెంకటయ్య, జంగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసిన కాలనీవాసులు



నవతెలంగాణ-గండిపేట్

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలంటూ మణికొండ మున్సిపాలిటీలోని మై హెూం, ఆల్ మార్క్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను ప్రకాష్ గౌడ్‌ను బుధవారం మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మనికొండ అధ్యక్షులు శ్రీరాములు, నియోజవర్గ ఇన్‌చార్జి శ్రావణ్ కుమార్, మై హోం అవతార్ అసోసియేషన్ సభ్యులు రవీంద్రచారి, గౌతమ్, కృష్ణ ఉన్నారు.



దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఎంపీటీసీ రాములు ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపవాస దీక్షలు ముస్లింలకు పండ్లు ఏర్పాటు చేసి ఉపవాస దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బోయిని చంద్రశేఖర్, ముస్లింలు షఫీ,బాబర్, తాహెర్, మోహిన్,యూసుఫ్,షేరాన్,గ్రామస్తులు నర్సింలు, శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్



మండలాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

రాజకీయ పార్టీల కతీతంగా చేవెళ్ల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలో విద్య వైద్యం ప్రజలకు అందించడంలో మొదటి ప్రాధాన్యతనిస్తున్నట్టు తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులందరూ సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీడీవో రాజ్‌కుమార్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

'మణికొండలో అక్రమ నిర్మాణాలపై కొరడా'



నవతెలంగాణ-గండిపేట్

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీలోని నెక్నాపూర్ గ్రామంలో అక్రమ నిర్మాణాలపై, మణికొండ మున్సిపాల్ నేక్నాపూర్ లేక్ యు విల్లాస్‌లో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించి, ఆ నిర్మాణాలను జేసీపీతో కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై మహిళలు అవగాహన పెంచుకోవాలి

- సర్పంచ్ కంబాళ్లపల్లి సంతోష
- తక్కళ్లపల్లిలో ఆజాదీ కా అమృత్ మహెూత్సవం



నవతెలంగాణ-యాచారం

డిజిటల్ లావాదేవీలపై మహిళలంతా అవగాహన పెంచుకోవాలని సర్పంచ్ కంబాళ్లపల్లి సంతోష సూచించారు. బుధవారం యాచారం మండల పరిధిలోని తక్కళ్లపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహెూత్సవం కార్యక్రమం ద్వారా మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బ్యాంకింగ్ డిజిటల్ సేవల ప్రయోజనాల గురించి పొదుపు సంఘాల మహిళలు తెలుసుకోవాలన్నారు. బ్యాంకులో నగదు జమ, డబ్బులు విత్ డ్రా, బదిలీ, ఇతర బీమా సదుపాయాల గురించి మహిళలు మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. 385 రోజులు బ్యాంకులో తమ వ్యక్తిగత సమాచారం సురక్షితంగా ఉందా లేదా అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారున. ప్రస్తుత కాలంలో డిజిటల్ చెల్లింపులకే ఎక్కువ ప్రాధాన్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సతీష్, మేడిపల్లి ఇండియన్ బ్యాంక్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రవాణా వసతి మెరుగు పరుస్తాం

- మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి
- ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం



నవతెలంగాణ-గండిపేట్

నగర శివారులో ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మణికొండ మున్సిపాలిటీలో ఆర్టీసీ అధికారులతో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆర్టీసీ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా 47/ వై ఎం నెంబర్ బస్ మంచిరేవుల, నార్సింగి, పుప్పలగుడా, మనికొండ, హుడా కాలనీ, బంజారా హిల్స్ నుండి సికింద్రాబాద్ వరకూ ప్రతీ బస్సు నాలుగు ట్రిప్పులుగా ప్రొద్దున 8 బస్సులు, మధ్యాహ్నం 8 బస్సులు మొత్తంగా 32 ట్రిప్పులు ప్రజల సౌకర్యార్థం నడిపిస్తున్నారని ఆర్టీసీ అధికారి ధర్మేంద్ర తెలిపారు. ఈ విషయంపై ప్రజల వద్దకే ఆర్టీసీ అనే నినాదంతో వారు ప్రజాసేవకై ముందుకూ వచ్చి బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కే రామకృష్ణ రెడ్డిని కలువడం జరిగినది, అందుకు ప్రస్తుత కాలంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించిన తరువాత తప్పకుండా ప్రజల సౌకర్యార్థం మనికొండ వాసులు, బీఆర్ఎస్ గులాబీ దళ సైనికులు ఆర్టీసీ అధికారులకు అన్ని విధాల తోడ్పడగలమని హామీనిచ్చారు. ఆ సమయంలో పార్టీ కౌన్సిలర్ వసంత్‌రావు చౌహాన్, సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్‌రావు, సంగెం శ్రీకాంత్, పుల్లారావు, శ్రీనివాస్, ఆరిఫ్, మోహన్ రావు తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పరిపాలనలో దేశానికే రాష్ట్రం ఆదర్శం





- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

సీఎం కేసీఆర్ పరిపాలనలోనే తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన్, బస్సు షెటర్లను, జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ విగ్రహాలను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జడ్పీ చైర్‌పర్సన్ అనితాహరినాథ్ రెడ్డిలతో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానస పుత్రిక పల్లె ప్రగతితో గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా దేశ స్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని అన్నారు. మిషన్ భగీరథతో రక్షిత నీటిని అందిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాటా ్లడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో అభివద్ధి చేస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శాంత చెన్నయ్య, ఎంపీటీసీ శోభ సుధాకర్ రెడ్డి, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్‌గౌడ్, మహారాజుపేట సర్పంచ్ నర్సింహారెడ్డి, పొద్దుటూరు ఎంపీటీసీ ప్రవళిక వెంకట్ రెడ్డి, పొద్దుటూరు గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కావలి గోపాల్, ప్రవీణ్ కుమార్, వాసుదేవ్, గోవర్ధన్‌యాదవ్, మాజీ ఎంపీపీ నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పాపారావు, కుర్మ వెంకటేష్, సొసైటీ చైర్మెన్ శశిధర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

పల్లెలు పట్టుగొమ్మలు

- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి



నవతెలంగాణ చేవెళ్ల

పల్లెలే పట్టుగొమ్మలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సీసీరోడ్డు రూ. 30 లక్షలతో జడ్పీ చైర్ పర్సన్ అనితాహరినాథ్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, జడ్పిటిసి మాలతి కష్టారెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ ల సహకారంతో



గ్రామంలో అభివద్ధి చేసిన కార్యక్రమాలు పరిశీలించారు. ఈ గ్రామంలో సీసీరోడ్లు, నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం, మరెన్నో అభివద్ధి కార్యక్రమాలు చేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ స్వర్ణలత దర్శన్‌పై ప్రశంసల జల్లులు కురిపించారు. అనంతరం డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి గృహ ప్రవేశం గత నెల 26న హాజరుకావాల్సి ఉండగా, అనివార్య కారణలతో హాజరు కాలేకపోవడంతో బుధవారం ఆయనను కలిశారు. ఆమెతో పాటు జడ్పీ చైర్‌సర్పన్ అనితారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య డీసీ ఎమ్మెలస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మెన్ రంగారెడ్డి, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడుద్దాం

- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి
- సీతారాంపూర్‌లో మహనీయుల విగ్రహా విష్కరణ



నవతెలంగాణ-షాబాద్

దేశానికి దిశ, దశ చూపిన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. ఆయన చూపించిన దారిలో పయనిస్తూ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దామన్నారు. మహనీయుల ఆశయ సాధనలో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. అతి ఎత్తైన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నగర నడి బొడ్డున నెలకొల్పటం జరిగిందన్నారు. వారి కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం వేస్తున్న అడుగులలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి, షాబాద్ ఎంపీపీ కోట్ల ప్రశాంతి మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, నాయకులు, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణానికి జడ్పీ నిధులు రూ. 10 లక్షలు

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

సీసీరోడ్ల అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షలు నిధులు కేటాయించినట్టు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు నుంచి మసీదు వరకు జడ్పీ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ నుంచి అత్యధిక నిధులు తీసుకొచ్చి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నట్టు తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మెన్ సురసాని సురేందర్ రెడ్డి, సర్పంచ్ సురసాని శమంతకమణి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు తాళ్ల కార్తీక్, కాసోజు పూజిత ప్రశాంత్ చారి, గుంద్ర సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, బర్కం వెంకటేష్, జైపాల్ రెడ్డి, మహమ్మద్ ముఖీమ్, ఏఈ సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

- వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలం గట్టిపల్లపల్లి గ్రామంలో బుధవారం జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కామినేషన్ హాస్పిటల్ సౌజన్యం, తలకొండపల్లి మండలం వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ జయమ్మ వెంకటయ్యతో మెగా వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా తలకొండపల్లి మండలం వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గంలో 45 రోజులపాటు ఆరు మండలాల్లో ఎంపిక చేసిన 45 గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అక్కడికక్కడే మందులు అందజేశారు. ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 420 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలం వైస్ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, ఉప సర్పంచ్ స్వామి, మండల కృష్ణయ్య, పవన్, రేణురెడ్డి, భాస్కర్ రెడ్డి, పాపిరెడ్డి, హరికిషన్‌రెడ్డి, చంద్రమౌళి, కృష్ణ, అశోక్, శేఖర్, మాజీ సర్పంచ్ మైసయ్య, ఆంజనేయులు గౌడ్, సూపర్ శీను, పాల్గొన్నారు.



మంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

నేడు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పర్యటన సందర్భంగా ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతగిరిగుట్టలోని టీబీ ఆస్పత్రిలో తాత్కాలికంగా చేపట్టిన వైద్య కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా పరిపాలన విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ విభాగం, లెక్చర్ హాల్స్, కామన్ బ్లాక్ నిర్మాణపు పనులను కలెక్టర్ పరిశీలించి, ఆ వివరాలను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో అడిగి తెలుసు కున్నారు. శంకుస్థాపనలు చేయ నున్న 50 పడకల ఆయుష్ ఆస్పత్రి, సెంట్రల్ మెడికల్ స్టోర్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రెండంతస్తులలో చేపట్టిన నిర్మాణ పనులను కూడా వైద్య శాఖ అధి కారులతో కలిసి పరిశీలించి, అధికా రులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. మంత్రి పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ నాగమని, టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస రావు, డీఈ లక్ష్మీనారాయణ, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డా. రామచంద్రయ్య, జిల్లా వైద్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్, డీసీహెచ్ఎస్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో ఊరు వెళ్తున్నారా జాగ్రత్త

- షాబాద్ సీఐ గురువయ్యగౌడ్



నవతెలంగాణ-షాబాద్

వేసవి సెలవుల్లో ఊరు వెళ్లితే, ఇల్లు జర భద్రంగా ఉండేందుకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని షాబాద్ సీఐ గురవయ్యగౌడ్ అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఇల్లు వదిలి ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభ రణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపరచు కోవాలన్నారు. లేకుంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని సూచించారు. సెలవులలో బయటకు వెలుతున్నప్పుడు ఇంటికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళం అమర్చుకోవ డంతో పాటు, తాళం వేసి ఊరికి వెళ్లవల్సి వస్తే మీ స్థానిక పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు. కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు కానీ, లేదా 100 కు డయల్ చేసి తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని సూచించారు. మీ వాహనాలను మీ ఇంటి ఆవరణలోనే పార్కు చేసి, వాహనానికి తాళం వేయాలని తెలిపారు. ఇంటికి నమ్మకమైన వాచ్‌మెన్‌లను నియమించుకోవాలని తెలి పారు. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమె రాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసుకునే విధంగా చేసుకోవాలని చెప్పారు. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని, వాటిని గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్ప డతారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలి పారు. మెయిన్ డోర్‌కు తాళం వేసినప్పటికీ అవి కనిపించకుండా కర్టెన్‌తో కవర్ చేయడం మంచిదన్నారు. బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, బయట కూడా కనీసం ఒక లైట్ వేసి ఉండేలా చూసుకోవాలన్నారు. నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిదన్నారు. మీ ఇంటికి వచ్చే, వెళ్లే దారులు, ఇంటిలోపల సీసీ కెమె రాలు అమర్చుకుని, డీవీర్ కనపడకుండా రహస్య ప్రదే శంలో పెట్టుకోవాలన్నారు. అల్మరా, కప్ బోర్డుకు సంబం ధించిన తాళాలు కామన్ ఏరియాలో భద్రపరచకుండా మరింత రహస్యంగా ఉండే ప్రదేశాలను ఎంచుకుని భద్రపరచాలని తెలిపారు. బంగారు ఆభరణాలు వేసుకుని ఫంక్షన్లకు, గుడికి వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్లిన విషయాన్ని ఇతరులకు షేర్ చేయకూడదని సూచించారు. తదితర జాగ్రత్తలు తీసుకుంటే వేసవి సెలవులకు వెళ్లి వచ్చిన మన ఇల్లు భద్రంగా ఉంటుందన్నారు. అందుకు అందరూ జాగ్ర త్తలు పాటించి సంతోషంగా వేసవి సెలవులను జరుపుకోవాలని సీఐ తెలిపారు.

ఘనంగా ఏఎంసీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఆమనగల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ నేనావత్ పత్య నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నాలాపురం శ్రీనివాస్ రెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి



సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మార్కెట్ యార్డు ఆవరణలో మొక్కలు నాటి వాటికి కంచెలు ఏర్పాటు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, పోలేపల్లి ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సీనియర్ నాయకులు తల్లోజు రామకృష్ణ, ప్రశాంత్‌నాయక్, శంకర్‌నాయక్, యాదయ్య, రమేష్ నాయక్, మల్లేష్ నాయక్, సంతోష్ పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం

- ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్



నవతెలంగాణ-కొడంగల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయమని దౌల్తాబాద్ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగేండ్ల ప్రొబేషనరి పీరియడ్ పూర్తైన సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ బుధవారం దౌల్తాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో జేపిఎస్‌లు ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, ఎంపీడీవో తిరుమల స్వామి, ఎంపీ ఓ రవీందర్‌లను కోరారు. అనంతరం వారితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు చాలా చురుగ్గా పనిచేస్తున్నారని అభినందించారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయాలని కొడంగల్ శాసన సభ్యులు పట్నం నరేందర్ రెడ్డికి , విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నార్సింగ్ మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



- రూ.4 కోట్లతో షెడ్ల నిర్మాణానికి శ్రీకారం
- మార్కెట్ కమిటీ చైర్మెన్ దొడ్ల వెంకటేష్

నవతెలంగాణ-గండిపేట్

నార్సింగ్ వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చైర్మెన్ దూడల వెంకటేష్‌గౌడ్, వైస్ చైర్మెన్ మేకల ప్రవీణ్ యాదవ్ అన్నారు. బుధవారం నార్సింగి వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో రూ.4 కోట్ల నిధులతో కట్టిల్ షెడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో మార్కెట్‌ను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. రైతులకు ఫస్ట వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా షెడ్లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. వెజ్ నాన్ వెజ్ మార్కెట్లను వేర్వేరుగా ఏర్పాటు చేస్తామన్నారు. పూల మార్కెట్‌తో పాటు పసుల వ్యాపారం జరిగే విధంగా అన్ని వసతులను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ చైర్ పర్సన్ రేఖాయాదగిరి, వైస్ చైర్మెన్ వెంకటేశ్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డిఉషారాణి, మార్కెట్ డైరెక్టర్లు లక్ష్మీబాయి, సాయిబాబా, కో-ఆప్షన్ సభ్యుల, నాయకులు పాల్గొన్నారు.



బీఎస్పీ కోసం నిరంతరం కృషి



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

బీఎస్పీ కోసం నిరంతరం కృషి చేస్తానని బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నుకోబడ్డ గండు రాజేశ్వర్ అన్నారు. దోమ మండలంలో పరిగి నియోజకవర్గం ఇన్‌చార్జీ చందుముదిరాజ్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. పరిగి మహిళ కన్వీనర్ యాదమ్మ ముదిరాజ్ దోమ మండల అధ్యక్షుడు గార్లపల్లి మల్లన్న అందరి సమక్షంలో బీఎస్పీ కోసం శ్రమిస్తూ పార్టీ గెలుపుకోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షుడు ధనరాజ్, దోమ మండల సెక్టార్ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, పూడూర్ మండల సెక్టార్ కమిటీ అధ్యక్షుడు విజయ్, అయినాపూర్ కృష్ణ, తదితరుల్గొన్నారు.

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే జయంతోత్సవం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని బీహెచ్ఈఎల్ ఎంఐజీఐఎస్ అనాథ శరణాలయంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంస్థ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు అయిన జ్యోతిరావు పూలే అన్నారు. పూలేను ఆదర్శంగా తీసికొని నేటి యువత సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వికాస్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, రఘునాథ రావు, శివరామకృష్ణ, బాలన్న, సంధ్య, జిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తలకు అండగా కాంగ్రెస్'



నవతెలంగాణ-చౌదాపూర్

పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని మండలాధ్యక్షుడు అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మండలం కొత్తపల్లి తండాకి చెందిన కాంగ్రెస్ నాయకుడు లోక్యానాయక్ జాతీయ ఉపాధి హామీపని చేస్తూ ఆకస్మాత్తుగా గుండె నొప్పితో మృతి చెందాడు. విషయం డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డికి తెలియడంతో స్థానిక నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జరుపల వెంకట్, అంజునాయక్, సూర్యానాయక్, సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం



- ప్రధానోపాధ్యాయులు రాములు
- 186 మంది విద్యార్థులకు పరీక్షాప్యాడ్స్, పలకల పంపిణీ

నవతెలంగాణ- కుల్కచర్ల

యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు నానిసద్దాం విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు అన్నారు. బుధవారం మండలం బండవెల్కిచర్ల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 186 మంది విద్యార్థులకు యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు నాని సద్దాం పరీక్షా ప్యాడ్స్, పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత పట్టుదల పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు సద్దాం, ఉపాధ్యాయులు బస్వరాజ్, శేఖర్, శ్రీనివాసులు,తిరుపతి రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ గజస్తంభానికి విరాళం అందజేత



- పిట్టల నర్సింలు

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన పిట్టల నర్సింలు గ్రామంలో నిర్మిస్తున్న గజస్తంభానికి రూ. లక్షా 116 గ్రామంలోని పెద్దల సమక్షంలో అందజేశారు. చిన్న రైతు కుటుంబంలో పుట్టి తనకున్న పొలంలో వ్యవసాయం చేసుకుంటూ వ్యవసాయంపై వచ్చే చిన్నపాటి ఆదాయంతో ముగ్గురు పిల్లలను కష్టపడి చదివించి వారిని సమాజంలో గౌరవంగా బతికేటట్లు వారికి నిరంతరం ప్రోత్సాహాన్నిస్తూ తన ప్రత్యేకతను చాటుకున్నాడు నరసింహులు...కన్న తండ్రి పడ్డ కష్టాన్ని గుర్తుంచుకొని ఇద్దరు ఆడ కూతుళు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించారు... గ్రామానికి ప్రత్యేకత నుంచే గజస్తంభానికి విరాళం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని పదిమందికి సహాయపడే వారు ఎప్పటికీ గుర్తు ఉంటారని గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం తోపాటు గ్రామస్తులు కూడా సహాయం అందిస్తే ఆ గ్రామం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పి.సుభాన్‌రెడ్డి, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు బి రవీందర్, సత్యనారాయణ రెడ్డి, కె.అంజయ్య, గోవర్ధన్, ఆర్.అశోక్, వార్డు సభ్యులు నందు, రాజేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

భద్రేశ్వర జాతర ఉత్సవాలు ప్రారంభం





నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో ప్రసిద్ధమైన భద్రేశ్వర జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం రాత్రి రథోత్సవ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. భద్రేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా భద్రేశ్వర ఆలయం పాలకం మండలి జాతర ఉత్సవాలను భారీగా ఏర్పాటు చేశారు. భద్రేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా తాండూరు పట్టణం పోలీ సులు ప్రత్యేక బందోబస్తు కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి కొనసాగిన రథోత్సవ కార్యక్రమం కనుల పండుగగా సాగింది. భద్రేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు ఊరేగి కార్యక్ర మాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ బంటారం సుధాకర్, ఈవో శేఖర్ గౌడ్, పాలక మండలి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

పట్నం రినీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కొడంగల్

మాజీ రవాణాశాఖ మంత్రి మహేందర్ రెడ్డి కుమారుడు రినిష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ కొడంగల్ మండలాధ్యక్షులు దామోదర్ రెడ్డి హాజరై శాలువా, పూలమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మద్దూర్ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నకిలీ చాక్లెట్స్ తయారు చేస్తున్న పరిశ్రమపై ఎస్ఓటీ పోలీసులు దాడులు

- పోలీసుల అదుపులో నిందితుడు



నవతెలంగాణ-రాజేంద్రనగర్

ప్రమాదకరమైన రసాయనాలతో గుట్టు చప్పుడు కాకుండా నకిలీ చాక్లెట్లను తయారు చేస్తున్న పరిశ్రమ పై ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసి పరిశ్రమ యజమాని అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సులేమాన్‌నగర్ లో మహమ్మద్ అనే వ్యక్తి చాక్లెట్ల పరిశ్రమ నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులూ లేకుండా గుట్టు చప్పుడు కాకుండా అతను ఈ పరిశ్రమను నిర్వహిస్తున్నా డు. పిల్లలు తినే వివిధ రకాల చాక్లెట్లను ప్రమాదకర రసాయనాతో కలిపి తయారు చేస్తున్నాడని అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం బుధవారం మధ్యాహ్నం అతని పరిశ్రమపై దాడు లు చేశారు. దాదాపుగా 3 లక్షల విలువైన వస్తువులను సీజ్ చేశారు. కంపెనీ యజమాని మహమ్మద్ అదుపు లోకి తీసుకొని రాజేంద్రనగర్ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ పంచాయతీల తీర్మానం తీసుకొస్తేనే మండలానికి కృషి

- ప్రజా ప్రతినిధులకు తేల్చి చెప్పిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

తట్టేపల్లి మండల ఏర్పాటుపై చుట్టూ పక్కల గ్రామ పంచాయతీల తీర్మానం తీసుకొస్తేనే మండలం ప్రకటించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలో పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గ్రామాన్ని సందర్శించారు. విషయం తెలుసుకున్న తట్టేపల్లి మండల సాధన కమిటీ సభ్యులు మండల సాధన కమిటీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజయ్య, ఎంపీటీసీ ధన్ సింగ్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్, జయరాం, వెంకటయ్య, రాజ్ కుమార్, సంజు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. చుట్టుపక్కల గ్రామాలు ఇందూర్, ఆత్కూర్, నాగులపల్లి, రుద్రారం, గోపాల్ పూర్ గ్రామ పంచాయతీల నుండి ఏకగ్రీవంగా మండల ఏర్పాటుపై తీర్మానం తీసుకువస్తే మండలాన్ని ప్రకటిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీల నుండి తీర్మానం తీసుకురాకపోతే మండలం ప్రకటించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే తేల్చి చెప్పారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి







- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మిట్టకోడూర్, లక్నాపూర్, చిగురాల్‌పల్లి, రంగంపల్లి, హిరియానాయక్ తండ, గడిసింగాపూర్ గ్రామాల్లో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను కలుస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చిగురాల్‌పల్లిలో సర్పంచ్ వెంకటేష్, రంగంపల్లిలో సర్పంచ్ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ కావలి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో పూర్తయిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం దండుగా కాదు పండుగ చేయాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ వంటి పథకాలు తీసుకొచ్చి రైతులకు అండగా నిలిచాడన్నారు. పండించిన పంటకు మద్దతు ధర కల్పించడమే కాకుండా ప్రతి ధాన్యం గింజలూ కొనుగోలు చేస్తున్నామని త్వరలోనే రుణమాఫీ చేపడతామన్నారు. గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ కూడా చేపడతామన్నారు. విడతల వారీగా ప్రతి ఒక్కరికీ దళిత బంధు అందేలా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే చిగురాల్‌పల్లిలో గేట్ నుండి గ్రామం వరకు రూ.80 లక్షలతో సీసీరోడ్డు వేసామన్నారు. గ్రామంలో మరో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు వేసేందుకు ప్రొస్టింగ్ ఇస్తామన్నారు. చిగురాల్‌పల్లిలో బిడ్జి నిర్మాణానికి రూ.20 లక్షల ఇస్తానని హామీ ఇచ్చారు. ఖాళీ స్థలం ఉన్న 25 మందికి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షలు మంజూరు చేయిస్తానని తెలిపారు. గ్రామంలో 10 దళితబంధు ఇస్తామని తెలిపారు. హిరియా నాయక్ తండలో గుడి నిర్మాణానికి రూ.10 లక్షల ఇస్తానని తెలిపారు. రంగంపల్లిలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మిట్ట కోడూరుకు రోడ్డు రెన్యూవల్ అయిందని తెలిపారు. గ్రామంలో వెటర్నరీ ఆస్పత్రికి కృషి చేస్తామన్నారు. హెల్త్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో చిగురాళ్లపల్లిన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలుగుతుంది కనుక చిగురాళ్లపల్లిలో బ్రిడ్జి నిర్మాణానికి తన వంతు సాయంగా రూ.లక్ష ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, ఎంపీపీ అరవింద్ రావు, రైతుబంధు అధ్యక్షుడు రాజేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మిట్ట కోడూరు సర్పంచ్ పటేల్ జయలక్ష్మి జగదీశ్వర్, హిరియ నాయక్‌తండ సర్పంచ్‌తుల్జా నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగదీశ్వర్, మాణిక్యం, లక్ష్మీకాంత్ రెడ్డి, మంగు సంతు, జ్యోతిర్లింగం, బల్లాల, సంతు, వెంకటేష్, రవి పాల్గొన్నారు.





చెదురు బావిలో పడి వ్యక్తి మృతి

- అనంతరెడ్డిపల్లి గ్రామంలో ఘటన





నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

చెదురు బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ విశ్వజన్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దిర్సంపల్లి అనుబంధ గ్రామమైన అనంతరెడ్డి పల్లికి చెందిన బుడుగ జంగం చిన్న (26) తన భార్య మంజుల, కూతురు రేణుక(1)తో కలసి మండల కేంద్రంలోని ఆధార్ సెంటర్లకు వచ్చాడు. ఆధార్ ప్రక్రియ పూర్తి కావడంతో భార్య, కూతురును చేవెళ్లలోని అత్తాగారి ఇంటికి వెళ్లాలని చెప్పాడు. తరువాత అతను దిర్సంపల్లిలోని వైన్‌లో మద్యాన్ని సేవించాడు. అతని పరిస్థితి అదుపు తప్పడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు అతన్ని ఇంటికి తీసుకెళ్లి పడుకోబెట్టినప్పటికి, తాగిన మైకంలో సమీపంలో ఉన్న చెదురు బావిలోకి దూకాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతని కోసం బావిలోకి దూకి వెతికినా అతని అచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు గంట పాటు బావిలో చిన్నాను కాపాడేందుకు ప్రయాత్నించారు. కాగా అప్పటికే అతను మృతి చెందినట్లు ఎస్సై విశ్వజన్ తెలిపారు.

'పల్లె ప్రగతిలో తొలగించని పురాతన బావులు'

గ్రామాల్లో ఇప్పటికీ పురాతన బావులు కన్పిస్తునే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పల్లె ప్రగతిలో పురాతన బావులను తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. కానీ ఆ ఆదేశాలను సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పురాతన బావులు గ్రామాల్లో వెలుగులోకి వస్తునే ఉన్నాయి. పురాతన బావులు గ్రామాల సమీపంలో ఉండడంతోనే చిన్న గొడవలు, మద్యం మత్తులు బావులలో దూకి సామాన్య ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు గ్రామాలలో ఉన్న పురాతన బావులను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారహక్కు చట్టం బోర్డులు ఏర్పాటు



- సీసీఆర్ సభ్యులు

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

జిల్లా ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డు లు, ఏసీబీ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని దోమ మండలం బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికీ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పౌర మానవ హక్కుల సంస్థ అధ్వర్యంలో కలెక్టర్ సీసీఆర్ సభ్యులు వినతి పత్రం అందించారు. కార్యక్రమం లో సీసీఆర్ సంస్థ జిల్లా ప్రతినిధులు సంజీవ్ కుమార్, శేఖర్, కిష్టయ్య, రాఘవేం దర్‌రెడ్డి, సద్దాం, పాండు, నరేష్ కుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



- పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

నవతెలంగాణ-నవాబుపేట్

మండల పరిధిలోని కడిచర్ల గ్రామంలో బుధవారం అంబేద్కర్ విగ్రహాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లాలోని అంబేద్కర్ సంఘం నాయకులు మండల నాయకులు గ్రామస్తులతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పేదల బతుకులు మారాలంటే విద్య ఒకటే ఆయుధమని అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి అంబేద్కర్‌ను ఆద ర్శంగా తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలా ధ్యక్షులు కందాడ నాగిరెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, సర్పంచులు పద్మ రామచంద్రయ్య, రత్నం, మాణిక్ రెడ్డి, అంజయ్య, గ్రామపెద్దలు చెన్‌గారీ విట్టల్‌రెడ్డి, మల్లారెడ్డి, రామ చంద్రయ్య, గోపాల్, భాస్కర వివిధ గ్రామాల నాయకులు జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులు కట్టెల మల్లేశం పాల్గొన్నారు.



ఐఎన్‌టీఎస్ ఓ ఫైనల్ ఫలితాల్లో శంషాబాద్ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




నవతెలంగాణ-శంషాబాద్

శ్రీ చైతన్య పాఠశాల నుంచి 2022-23 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ఈ ఎస్‌టీఎస్ఓ ఒలంపియాడ్‌లో శంషాబాద్ శ్రీ చైతన్య విద్యార్థులు వివిధ భాగాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కవ్వగూడ ఎంపీటీసీ వై. సంగీత సిద్దేశ్వర్ పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి పిల్లలను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యాన్ని ఆమె అభినందించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు రూపంలో లెనోవో టాబ్, స్మార్ట్ వాచ్, స్కై బ్యాగ్‌లను విభాగాల వారిగా అందజేశారు. శంషాబాద్ శ్రీ చైతన్య ఐఎన్‌టి ఎస్ఓలో పాఠశాల విద్యార్థులు పాల్గొని మంచి ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణి అభినందించారు. కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ ఆర్ఐ అనిత, డీన్ దానయ్య, సి బ్యాచ్ ఇన్‌చార్జి రాంచందర్, ప్రైమరీ స్కూల్ ఇన్ చార్జి ప్రమీల డోగ్రా తదితరులన్నారు.



ఏకపక్షంగా నివేదిక!

భారత అగ్రశ్రేణి మల్లయోధులు జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన ధర్నాతో క్రీడా రంగంలో కలవరం రేగింది. వినేశ్ ఫోగల్, సాక్షి మాలిక్, అన్షు మాలిక్ సహా బజరంగ్ పూనియా, రవి దహియులు రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ ఆగడాలపై గళమెత్తారు. రెజ్లర్ల ఆరోపణలపై కమిటీని నియమించిన క్రీడా మంత్రిత్వ శాఖ.. విచారణ ప్రక్రియ ఏకపక్షంగా, ఓ వ్యక్తికి అనుకూలంగా సాగుతున్నప్పటికీ జోక్యం చేసుకోలేదు. ఆరుగురు సభ్యుల విచారణ కమిటీ ఏకపక్షంగానే నివేదికను తయారు చేసిందని కమిటీలోని ఓ సభ్యుడు విమర్శలు గుప్పించటంతో నివేదిక ప్రామాణికతపై అనుమానం కలుగుతుంది!.



- అభ్యంతరాలు నమోదు చేయలేదు
- ఓ వ్యక్తికి అనుకూలంగా సాక్ష్యాలు
- రెజ్లింగ్ సమాఖ్య విచారణ కమిటీ సభ్యుడు



నవతెలంగాణ-న్యూఢిల్లీ

భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై మహిళా రెజ్లర్ల లైంగిక ఆరోపణలు, ఫెడరేషన్ నిధుల దుర్వినియోగం పట్ల విచారణకు ఏర్పాటైన కమిటీ.. ఏప్రిల్ 5న కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖకు పూర్తి నివేదికను అందజేసింది. జనవరి 23న ఏర్పాటైన విచారణ, పర్యవేక్షణ కమిటీ రెండు నెలలకు పైగా సమయం తీసుకుని నివేదిక తయారు చేసింది. దిగ్గజ బాక్సర్ ఎంసీ మేరీకోమ్ సారథ్యంలోని పర్యవేక్షణ కమిటీ రూపొందించిన నివేదికపై ఇప్పుడు అనుమానాలు రేకెత్తుతున్నాయి. అందుకు కారణం, పర్యవేక్షణ కమిటీలోని ఓ సభ్యుడే విచారణ ప్రక్రియ, ఏకపక్షంగా వాంగ్మూలం నమోదు సహా తదితర అంశాలపై విమర్శలు చేయటం. అధికారికంగా నివేదికలోని అంశాలను క్రీడాశాఖ బయటకు వెల్లడించకముందే, నివేదిక ఏకపక్షంగా తయారు చేశారనే ఆరోపణలు రావటం గమనార్హం.

అభ్యంతరాలతో సంతకం : ఆరుగురు సభ్యుల పర్యవేక్షణ కమిటీ ఏప్రిల్ 5న నివేదికను అందజేసింది. నివేదికపై సభ్యులు అందరూ సంతకం చేయాల్సి ఉంటుంది. సంతకం చేయడానికి ముందు నివేదికలోని పూర్తి అంశాలను చదివేందుకు సభ్యులకు అవకాశం ఇవ్వలేదని ఓ సభ్యుడు ఆరోపించారు. దీంతో అతడు తుది నివేదికపై సంతకం చేస్తూ, తన అభ్యంతరాలను అక్కడ రాసినట్టు వెల్లడించాడు. 'విచారణ నివేదికను క్రీడామంత్రిత్వ శాఖకు సమర్పించడానికి ముందు సభ్యులు సంతకాలు చేయాల్సి ఉంటుంది. అభ్యంతరాలు పేర్కొంటూ నివేదికపై సంతకం చేశాను. నివేదికను పూర్తిగా చదివేందుకు అవకాశం ఇవ్వలేదు. నేను ఆ అంశంపై అభ్యంతరం తెలిపాను. ఏప్రిల్ 5న క్రీడాశాఖకు సమర్పించిన నివేదికలో నేను లేవనెత్తిన అభ్యంతరాలు తొలగించారనే అంశం అర్థమైంది. అభ్యంతరాలు నమోదు చేయాలని కోరినా.. అది జరుగలేదు. దీంతో నా నిరసన వ్యక్తం చేస్తూనే నివేదికపై సంతకం చేశాను' అని ఓ సభ్యుడు తెలిపాడు. ఆరుగురు సభ్యుల పర్యవేక్షణ కమిటీకి ఎంసి మేరీకోమ్ చైర్మెన్‌గా వ్యవహరించారు. టాప్స్ (టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్) మాజీ సీఈవో రాజగోపాలన్, శాయ్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాధిక, మాజీ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి తృప్తి, రెజ్లర్లు యోగేశ్వర్ దత్, బబిత ఫోగట్‌లు సభ్యులుగా ఉన్నారు.

ఓ వ్యక్తికి అనుకూలంగా సాక్షులు : ఇక విచారణ ప్రక్రియపైనా సదరు సభ్యుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఓ వ్యక్తికి అనుకూలంగా వాంగ్మూలం ఇచ్చిన వ్యక్తులు ఎటువంటి రుజువులు చూపించలేదు. కమిటీ సైతం వారి నుంచి ఎటువంటి ఆధారాలు సేకరించేందుకు ఆసక్తి చూపలేదు. 'విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం వీడియో రికార్డు చేయలేదు. సాక్షుల వాంగ్మూలం కాపీలను సభ్యులతో పంచుకోలేదు. సాక్షుల వాంగ్మూలంపై అటు సాక్షులు, ఇటు సభ్యులు ఎవరూ సంతకం చేయలేదు. సాక్షుల వాంగ్మూలం నిజమా? కాదా? తెలుసుకునే ప్రయత్నం జరుగలేదు. సాక్షులు ఏం చెబితే అదే రాసుకున్నారు. కొందరు సాక్షులు ఓ వ్యక్తికి అనుకూలంగా వాంగ్మూలం ఇచ్చారు. అందుకు సాక్షులకు నజరానాలు ముట్టినట్టు అనిపిస్తుంది!' అని అన్నారు.

విచారణ ప్రక్రియలో అత్యంత కీలకం.. బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ వాంగూల్మం. లైంగిక ఆరోపణల విచారణ సమయంలో బాధితులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను వాంగ్మూలాలను న్యాయవాదుల సమక్షంలో నమోదు చేయాలి. లైంగిక ఆరోపణలపై ఫిర్యాదు చేసిన అథ్లెట్ల వాంగ్మూలం న్యాయవాదుల సమక్షంలో తీసుకున్నారు. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ వాంగ్మూలం నమోదు న్యాయవాది లేకుండానే చేశారని వెల్లడించారు.

అంతా ఏకపక్షం : 'కమిటీ సమావేశాల్లో లేవనెత్తిన అభ్యంతరాలను నమోదు చేయలేదు. అభ్యంతరాలను ఎందుకు మీటింగ్ మినిట్స్‌లో రికార్డు చేయలేదని ప్రశ్నిస్తే.. ఆ అంశంపై మరోసారి చర్చిద్దామని దాటవేశారు. ఈ విధంగా నా అభ్యంతరాలను తొక్కిపెట్టారు. నిర్ణయాలు అత్యంత ఏకపక్షంగా తీసుకున్నారు' అని ఆ సభ్యుడు అన్నాడు.

సిఫారసులు ఏవీ? : రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక ఆరోపణలు, నిధుల దుర్వినియోగంపై విచారణ చేయటంతో పాటు పరిపాలన, ఇతర అంశాల పట్ల రెజ్లర్లు లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం చూపేలా సిఫారసులు సైతం చేయటం పర్యవేక్షణ కమిటీ బాధ్యత. కానీ మేరీకోమ్ కమిటీ ఆ విషయాన్ని విస్మరించిందని కమిటీ సభ్యుడు విమర్శించాడు. 'రెజ్లర్లు ఆందోళన సందర్భంగా లేవనెత్తిన ఆరోపణలపై ఎటువంటి సిఫారసులు చేయలేదు. రెజ్లర్ల ఆరోపణలకు మద్దతు లేదా విభేదించేలా ఎటువంటి సూచనలు రాయలేదని' ఆయన అన్నాడు. లైంగిక ఆరోపణలు, నిధుల దుర్వినియోగం సహా రెజ్లర్లకు ప్రయివేట్ స్పాన్సర్‌షిప్‌ల అంశంలో ఫెడరేషన్ పెత్తనం, శిక్షణ వ్యవస్థ ప్రక్షాళన, ఫెడరేషన్‌లో అధ్వాన పరిపాలన, షెడ్యూల్ రెజ్లర్లను ఇబ్బందులు సృష్టించేలా తయారు చేయటం వంటి అంశాలను మల్లయోధులు క్రీడామంత్రి అనురాగ్ ఠాకూర్‌తో సమావేశంలో ప్రస్తావించారు. అయితే, వీటిపై పర్యవేక్షణ కమిటీ నివేదికలో ఎటువంటి ప్రస్తావన లేదని తెలుస్తోంది. పర్యవేక్షణ కమిటీ నివేదికను క్రీడామంత్రిత్వ శాఖ అధికారికంగా వెల్లడించలేదు. నివేదిక బహిర్గతమైతే, విచారణ ప్రక్రియ తీరుపై ఓ అభిప్రాయం రానుంది.

జడేజా మాయ

- జోశ్ బట్లర్ అర్థ సెంచరీ
- రాజస్థాన్ రాయల్స్ 175/8



నవతెలంగాణ-చెన్నై

రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లు చెపాక్‌లో చెలరేగిన వేళ రవీంద్ర జడేజా (2/21) మాయజాలం ప్రదర్శించాడు. రాయల్స్ జోరుకు ముకుతాడు వేయటంతో పాటు చెన్నై ఛేదించాల్సిన లక్ష్యం 176 పరుగులకు పరిమితం చేశాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌తో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 175 పరుగులు చేసింది. ఓపెనర్ జోశ్ బట్లర్ (52, 36 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సలు), యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (38, 26 బంతుల్లో 5 ఫోర్లు) రాణించారు. 10 ఓవర్లలో 95/3తో భారీ స్కోరు దిశగా సాగిన రాజస్థాన్ రాయల్స్.. ద్వితీయార్థంలో స్పిన్నర్ల మెరుపులతో 10 ఓవర్లలో 80 పరుగులే చేసింది.

టాస్ నెగ్గిన చెన్నై సూపర్‌కింగ్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (10) ఆరంభంలోనే విఫలమైనా..దేవదత్ పడిక్కల్ (38)తో కలిసి జోశ్ బట్లర్ (52) కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. కెప్టెన్ సంజు శాంసన్ (0) నిరాశపరిచినా.. రవిచంద్రన్ అశ్విన్ (30), షిమ్రోన్ హెట్‌మయర్ (30 నాటౌట్) మెరవటంతో రాయల్స్ మంచి స్కోరు సాధించింది. అర్థ సెంచరీ అనంతరం బట్లర్ నిష్క్రమణతో రాయల్స్ జోరు మందగించింది. ధ్రువ్ (4), జేసన్ హెూల్డర్ (0), ఆడం జంపా (1) చివర్లో వరుసగా వికెట్లు కోల్పోయారు. సూపర్‌కింగ్స్ బౌలర్లలో ఆకాశ్ సింగ్ (2/40), తుషార్ దేశ్‌పాండే (2/37), మహీశ్ తీక్షణ (0/42), మోయిన్ అలీ (1/21) భారీగా పరుగులు ఇచ్చుకున్నారు. రవీంద్ర జడేజా (2/21) దేవదత్ పడిక్కల్, సంజు శాంసన్ వికెట్లతో రాజస్థాన్ రాయల్స్‌ను గట్టి దెబ్బ కొట్టాడు. పరుగుల నియంత్రణతో బ్యాటర్లపై ఒత్తిడి పెంచాడు. ఇక, సిఎస్‌కెకు 200వ మ్యాచ్‌లో సారథ్యం వహిస్తున్న ఎం.ఎస్ ధోనికి సూపర్‌కింగ్స్ యజమాని ఎన్.శ్రీనివాస్ మ్యాచ్‌కు ముందు జ్ఞాపిక బహుకరించి సత్కరించారు.

పసిడి పోరుకు పంగాల్

- కాంస్య పోరుకు మరో ముగ్గురు
- ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్

అస్తానా : యువ రెజ్లర్ అంటిమ్ పంగాల్ కౌంటర్ ఎటాకింగ్ ఆటతీరుతో అదరగొట్టింది. ప్రత్యర్థిని ఓ పట్టు పట్టిన పంగాల్ ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్ మహిళల 53 కేజీల విభాగంలో ఫైనల్లోకి ప్రవేశించింది. 18 ఏండ్ల పంగాల్ నిరుడు అండర్-20 ప్రపంచ చాంపియన్‌గా నిలిచి ఆ ఘనత సాధించిన తొలి భారత మహిళా రెజ్లర్‌గా చరిత్ర సృష్టించింది. తాజాగా ఆసియా చాంపియన్‌షిప్స్‌లో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ పసిడి పోరుకు చేరుకుంది. ఉజ్బెకిస్థాన్ రెజ్లర్‌పై 8-1తో గెలుపొందిన పంగాల్.. హెచ్చరిక రూపంలో మాత్రమే ఓ పాయింట్‌ను ప్రత్యర్థికి కోల్పోవాల్సి వచ్చింది. జపాన్ రెజ్లర్, 2021 వరల్డ్ చాంపియన్ అకారి ఫుజినమితో పంగాల్ పసిడి పోరులో పోటీపడనుంది. మనీశ (65 కేజీల విభాగం), రితిక (72 కేజీల విభాగం), సోనమ్ మాలిక్ (62 కేజీల విభాగం)లు నేడు కాంస్య పతక పోరులో తలపడనున్నారు. జపాన్ రెజ్లర్‌తో బౌట్‌లో గాయపడిన అన్షు మాలిక్ 1-5తో తడబడి.. కాంస్య పోరుకు పరిమితమైంది. ఫిట్‌నెస్ సహకరిస్తే కాంస్య పతక మ్యాచ్‌కు అన్షు మ్యాట్‌పై అడుగుపెట్టనుంది. నిశ దహియ (68 కేజీల విభాగం), ప్రియ (76 కేజీల విభాగం) రజత, కాంస్య పతకాలు సాధించిన సంగతి తెలిసిందే.



లెఫ్ట్ లెగ్ ఎటాక్‌తో టేక్‌డౌన్‌తో దాడి చేసిన పంగాల్..మ్యాట్‌పై పూర్తి ఆధిపత్యం

అగ్రస్థానంలోనే సూర్య

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్



దుబాయ్ : అత్యంత పేలవ ఫామ్, గోల్డెన్ డక్ ఇన్నింగ్స్‌లతో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న ఆటగాడు సూర్యకుమార్ యాదవ్. ఆస్ట్రేలియాతో వన్డేల్లో మూడు మ్యాచుల్లో తొలి బంతికే అవుటైన సూర్యకుమార్.. తాజాగా ఐపీఎల్‌లో తొలి మూడు మ్యాచుల్లోనూ తేలిపోయాడు. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ సూర్య నిరాశపరిస్తున్నాడు. ఫామ్ కోల్పోయినా ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం మాత్రం సూర్య అట్టిపెట్టుకున్నాడు. 906 రేటింగ్ పాయింట్లతో సూర్య వరల్డ్ నం.1గా కొనసాగుతుండగా.. మహ్మద్ రిజ్వాన్ (811), బాబర్ ఆజామ్ (755), ఎడెన్ మార్కరం (748), డెవాన్ కాన్వే (745) టాప్-5లో నిలిచారు. విరాట్ కోహ్లి 15వ స్థానం నిలుపుకున్నాడు. బౌలర్ల జాబితాలో రషీద్ ఖాన్ అగ్రస్థానంలో నిలిచాడు.

కొందరికి శాశ్వత నివాసంగా ఎన్‌సీఏ!



ముంబయి : భారత క్రికెటర్ల గాయాల నిర్వహణ పట్ల మాజీ చీఫ్ కోచ్ రవిశాస్త్రి విమర్శలు గుప్పించారు. కొందరు ఆటగాళ్లకు జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) శాశ్వత నివాసంగా మారిందని అన్నాడు. 'గత 3-4 ఏండ్ల నుంచి కొందరు క్రికెటర్లు ఎన్‌సీఏను శాశ్వత నివాసంగా చేసుకున్నారు. ఇది ఏమాత్రం మంచి పరిణామం కాదు. గాయాల బారిన ఆటగాళ్లెవరూ వరుసగా నాలుగు మ్యాచ్‌లు ఆడింది లేదు. ఎందుకు పదేపదే గాయాలు, ఎందుకు మళ్లీ ఎన్‌సీఏ బాట పట్టడం? రీ ఎంట్రీలో మూడు మ్యాచులు ఆడటం వెంటనే ఎన్‌సీఏకు వెళ్లటం సాధారణమైంది' అని రవిశాస్త్రి వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. చీటికిమాటికి ఆటగాళ్లకు గాయాలు కావటం బోర్డు, ఐపీఎల్ జట్లకు, కెప్టెన్లకు ఎంతో చికాకు కలిగిస్తోందని శాస్త్రి అన్నాడు.

నవచిత్రం



కావ్యా కళ్యాణ్ రామ్, శ్రీ సింహ కోడూరి

ఉస్తాద్ టీజర్ అదుర్స్

శ్రీసింహ కోడూరి, కావ్యా కళ్యాణ్ రామ్ హీరో, హీరోయిన్లుగా వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై ఫణిదీప్ దర్శకత్వంలో రజినీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్న చిత్రం 'ఉస్తాద్'. ఈ సినిమా టీజర్‌ను బుధవారం రానా దగ్గుబాటి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. అందరూ మంచి సినిమా చేసుంటారని అనుకుంటున్నాను. పవన్ కళ్యాణ్ టైటిల్ లాంటిదే ఓ మోటర్ బైక్‌కి పెట్టాశాడంటే డైరెక్టర్ ఫణిదీప్ గట్స్ వేరే లెవల్ అని అర్థమవుతుంది' అని తెలిపారు. 'ఈ సినిమాలో హీరోకి బైక్ ఎలాగైతే ఉస్తాద్ అయ్యిందో నాకు కూడా అలాగే అయ్యింది. ఎందుకంటే నాకు బైక్ సరిగా రాదు. షూటింగ్ సమయంలోనే బాగా నేర్చుకున్నాను. చాలా మంచి జ్ఞాపకాలున్నాయి. టీజర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను' అని హీరో శ్రీసింహ అన్నారు.

నిర్మాత రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, 'టీజర్‌లో మీరు చూసింది చాలా చిన్నది. సినిమా చాలా పెద్ద రేంజ్‌లో ఉంటుంది. సాయికొర్రపాటికి థ్యాంక్స్. ఆయనిచ్చిన భరోసాతోనే ఈరోజు ఇలా నిలబడ్డాం' అని చెప్పారు.

సమ్మర్ స్పెషల్‌గా రామబాణం

గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రం 'రామబాణం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. యాక్షన్ అంశాలతో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న 'రామబాణం' గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ 'ఐఫోన్ సాంగ్'కి ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి సెకండ్ సింగిల్ 'దరువెయ్యరా..' పాటని ఈనెల 14న కర్నూల్ అవుట్ డోర్ స్టేడియంలో జరిగే గ్రాండ్ ఈవెంట్‌లో లాంచ్ చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. గోపీచంద్, డింపుల్ హయాతీ పండగ వాతావరణంలో సంప్రదాయ దుస్తులలో గ్రేస్‌ఫుల్‌గా డ్యాన్స్ చేస్తున్న పోస్టర్ అందర్నీ ఆకట్టుకుంటోంది. సమ్మర్ కానుకగా మే 5న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. జగపతిబాబు, ఖుష్బు ముఖ్య తారాగణంగా నటిస్తున్న ఈ చిత్రంలో సచిన్ ఖేడేకర్, నాజర్, అలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిషోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జె మేయర్, డీవోపీ: వెట్రి పళనిసామి, ఎడిటర్: ప్రవీణ్ పూడి, కథ: భూపతి రాజా.



గోపీచంద్, డింపుల్ హయాతి

ఈ తరానికీ కనెక్ట్ అయ్యే ప్రేమకథ



గుణశేఖర్

అప్పటి ప్రేమగాథే అయినప్పటికీ ఇప్పటి తరానికి కూడా 'శాకుంతలం' బాగా కనెక్ట్ అవుతుంది' అని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. సమంత ప్రధాన పాత్రధారిణిగా ఆయన తెరకెక్కించిన చిత్రం 'శాకుంతలం'. శ్రీ వెంకటేశ్వరక క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించారు. త్రీడీ టెక్నాలజీతో తెలుగు, హిందీ, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో శాకుంతలం సినిమా ప్రేక్షకులను అలరించనుంది. ఈ సినిమా ఈనెల 14న విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో దర్శకుడు గుణశేఖర్ ఈసినిమా విశేషాలను మీడియాతో షేర్ చేసుకున్నారు. 'హిరణ్యకశ్యప' కోసం ఐదేండ్లు పనిచేశా. కరోనా కారణంగా ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. అప్పుడు ఓ మంచి ప్రేమకథని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని డిసైడ్ అయ్యా. మహాభారతంలోని అద్భుతమైన ప్రేమ కథగా మనం చెప్పుకునే దుష్యంత, శకుంతల ప్రేమగాథను మహా కవి కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలం కావ్యంగా రాశారు. దాన్ని ఆధారంగా చేసుకుని విజువల్ వండర్‌గా ప్రజెంట్ చేశాను. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలున్నాయి. శాకుంతలంగా సమంత అందం, అమాయకత్వం కలగలిపిన నటన, దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ లుక్.. వారి మధ్య ప్రేమ సన్నివేశాలు, భావోద్వేగ ప్రయాణం ఎంత హృద్యంగా ఉంటుంది. అలాగే యాక్షన్ సన్నివేశాలు కూడా వావ్ అనిపించేలా ఉంటాయి. దుర్వాస మహామునిగా మోహన్ బాబు.. చిన్ననాటి భరతుడి పాత్రలో అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ ఇలా ప్రతీ అంశం ప్రేక్షకులను కట్టి పడేస్తుంది' అని తెలిపారు.

చెల్లి వినవే.. నా తల్లీ వినవే..



'బిచ్చగాడు'తో కెరీర్ బెస్ట్ హిట్ అందుకున్నారు హీరో విజయ్ ఆంటోనీ. తెలుగులోనూ ఈ చిత్రం చాలా పెద్ద విజయం సాధించింది. ఆ చిత్రానికి సీక్వెల్‌గా స్వీయ దర్శకత్వంలో 'బిచ్చగాడు-2'తో ఆయన త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్ లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. లేటెస్ట్‌గా ఈ మూవీ నుంచి సెకండ్ సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. 'చెల్లి వినవే.. నా తల్లీ వినవే.. నీ అన్నను కానూ అమ్మను నేను.. చిట్టీ వినవే.. నా బుజ్జీ కనవే.. నీ పుట్టా మచ్చై ఉంటా తోడూ' అంటూ సాగే ఈ గీతాన్ని భాష్య శ్రీ రాయగా, అనురాగ్ కులకర్ణి ఆలపించారు.

నచ్చితే 10 మందికి చెప్పండి..

అవుట్ స్టాండింగ్ సినిమా ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ చౌటపల్లి, పవిత్ర నారాయణ్ హీరో, హీరోయిన్‌గా నటించిన చిత్రం '10 రూపీస్'. వంశీకృష్ణ కన్నెగంటి సహ నిర్మాతగా ఆఫ్జల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఈనెల 21న విడుదలకు సిద్ధంగా ఉంది.

ఈ సందర్భంగా చిత్ర బృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో దర్శకుడు ఆఫ్జల్ మాట్లాడుతూ, 'సినిమా చాలా బాగా వచ్చింది. ఈనెల 21న విడుదల అవుతుంది. సినిమా నచ్చితే 10 మందికి బాగుంది అని చెప్పండి. మా హీరో శ్రీకాంత్ చాలా అంకిత భావంతో పని చేసాడు. హీరోయిన్ పవిత్ర నారాయణ అద్భుతంగా నటించింది. మా చిత్రంలో పాటలు లేవు. 2 గంటల చిత్రానికి అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు మ్యూజిక్ డైరెక్టర్ వంశీకాంత్ రేఖానా. టీజర్, ట్రైలర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. డిస్ట్రిబ్యూటర్ గణేష్ మా సినిమాని చూసి నైజాం అంతటా రిలీజ్ చేస్తున్నారు. నాకు తల్లాడ సాయికృష్ణ తన వంతుగా సహాయం అందిస్తున్నారు' అని తెలిపారు. 'ఈ సినిమాకి అందరం ప్రాణం పెట్టి పని చేశాం. సినిమా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాం. ఈ సినిమా తర్వాత నాకు మరిన్ని అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నాను' అని హీరో శ్రీకాంత్ చౌటపల్లి అన్నారు. కో ప్రొడ్యూసర్ వంశి కృష్ణ కన్నెగంటి మాట్లాడుతూ, 'దర్శకుడు ఆఫ్జల్ అద్భుతంగా తెరకెక్కించాడు. ఈ చిత్రంలో చివరి 45 నిమిషాలు వేరే లెవెల్‌లో ఉంటుంది' అని అన్నారు.



శ్రీకాంత్ చౌటపల్లి

నిజ జీవితాలకు దగ్గరగా..

గౌరీశ్ యేలేటి, రోషిణి, ప్రాచీ ఠక్కర్ హీరో, హీరోయిన్లుగా ఎటిర్నిటి ఎంటర్‌టైన్‌మెంట్, అహం అస్మి ఫిల్మ్స్ బ్యానర్లపై నటించిన చిత్రం 'ఓ కల'. దీపక్ కొలిపాక దర్శకత్వంలో లక్ష్మీ నవ్య మోటూరు, రంజిత్ కుమార్ కొడాలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నేటి (గురువారం) నుంచి ఈ చిత్రం డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.

ఈ సందర్భంగా దర్శకుడు దీపక్ కొలిపాక మాట్లాడుతూ,'ఇదొక సోషియో లవ్ డ్రామా. ఈ చిత్రంలోని సన్నివేశాలు చాలా మంది నిజ జీవితాలకు దగ్గరగా ఉంటాయి. ప్రతిఒక్కరికీ ఈ చిత్రం గుర్తుండి పోతుంది.



ఇలాంటి కథతో ఈ మధ్యకాలంలో ఏ సినిమా రాలేదు. ఇది తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు. 'నిర్మాతగా ఇది నా మొదటి చిత్రం. రెండవ చిత్రం కూడా షూటింగ్ పూర్తయి, విడుదలకి సిద్ధంగా ఉంది. ఓ మంచి కథతో ఈ సినిమా చేశాం. సినిమా అవుట్‌ఫుట్ బాగా వచ్చింది' అని నిర్మాత మహేష్ అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815